


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక
RNI-APTEL/2023/88162
GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 213 | శనివారం 08- 08 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028


## డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలి..



## నేత కార్మికులకు అండగా నిలుద్దాం



నేడు జాతీయ చేనేత దినోత్సవం
నేత కార్మికులకు శుభాకాంక్షలు తెలిపిన పవన్
నేతన్నల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యాఖ్య

2లో

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాష్ట్రంలోని నేత కార్మికులు, కళాకారులందరికీ

## ప్రశాంత్ కిశోర్‌తో డిప్యూటీ సీఎం సునేత్ర పవార్ భేటీ..



2లో

# అమరావతి వెలుగు!



ఐకానిక్ భవనాల నిర్మాణాల్లో వేగం
విద్యుత్ దీపాల వెలుగుల్లో
రేయింబవళ్లూ జరుగుతున్న పనులు
ఈ నెల 15 నాటికి సెక్రటేరియట్
మొదటి ఆరు అంతస్తులు పూర్తి!
హైకోర్టు నిర్మాణ పనులూ వేగిరం

గుంటూరు(రాజధాని), నంది పత్రిక

2లో

# చేనేతకు వైభవం !




## చీరాల చేనేతకు దేశవ్యాప్తంగా గుర్తింపు

- చీరాలలో 'నేతన్న సేవలో' పథకాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- 71,536 చేనేత కుటుంబాలకు రూ. 25,000 చొప్పున ఆర్థిక సాయం
- ఎన్నికల్లో చెప్పిన హామీని కూడా నెరవేర్చామన్న ముఖ్యమంత్రి
- చేనేత వర్గాలకు అందిస్తున్న ఉచిత విద్యుత్, పెన్షన్ పథకాలను వివరించిన సీఎం
- చీరాలకు పూర్వ వైభవం తీసుకొస్తామని హామీ

2లో

# సమన్వయంతో 'అడవితల్లి బాట'



2లో

మొత్తం రూ.2078 కోట్లతో 2310 కి.మీ. రోడ్లు
అధికారులతో ఉప ముఖ్యమంత్రి పవన్ సమీక్ష

# ఢిల్లీలో ధర్నాలేమిటి..

## జంతర్ మంతర్‌ను ఎందుకు మూసేయరు?

జంతర్ మంతర్‌ను నిరసనల వేదికగా ఎందుకు
కొనసాగిస్తున్నారని కేంద్రాన్ని ప్రశ్నించిన ఢిల్లీ హైకోర్టు
నిరసనల పేరుతో నగరాన్ని బందీగా
మార్చడం సరికాదని కీలక వ్యాఖ్య
ధర్నాకు అనుమతి కోరిన ఓ కమిటీ పిటిషన్‌పై
విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు
ఈ అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని,
సెక్షన్ 144 అమల్లో ఉందని తెలిపిన కేంద్రం

2లో



దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్‌ను నిరసనల వేదికగా ఎందుకు కొనసాగిస్తున్నారు? దానిని ఎందుకు మూసివేయకూడదని ఢిల్లీ హైకోర్టు కేంద్రాన్ని సూటిగా ప్రశ్నించింది. నిరసనల పేరుతో నగరాన్ని బందీగా మార్చడం సరికాదని శుక్రవారం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది.

# భయపడొద్దు, నేనున్నాను



ఎన్డీఏ కొత్త ఎంపీలతో ప్రధాని మోదీ బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్
టీఎంసీ, శివసేన రెబల్ ఎంపీలకు అభయమిచ్చిన ప్రధాని
"ఆందోళన వద్దు, నేను మీతో ఉన్నాను" అంటూ భరోసా
పార్లమెంటు కార్యకలాపాల్లో
చురుగ్గా పాల్గొనాలని ఎంపీలకు సూచన

2లో

ప్రధాని నరేంద్ర మోదీ ఎన్డీయేలోని నూతన మిత్రపక్షాలకు, ముఖ్యంగా తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), శివసేన (ఉద్ధవ్ వర్గం) నుంచి వచ్చిన రెబల్ ఎంపీలకు కీలక భరోసా ఇచ్చారు. "ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, నేను మీకు అండగా ఉంటాను" అని ఆయన అభయమిచ్చారు. శుక్రవారం ఉదయం తన నివాసంలో సుమారు 45 మంది ఎన్డీయే ఎంపీలతో ఏర్పాటు చేసిన అల్పాహార సమావేశంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు.

# ఏపీలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు..

ఏపీలో భారీ స్థాయిలో ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారుల బదిలీ
పలు కీలక శాఖలకు కొత్త కార్యదర్శుల నియామకం
కొంతమంది అధికారులకు పూర్తి అదనపు బాధ్యతల అప్పగింత
ఐఏఎస్ అమ్రపాలి సహా కొందరికి పోస్టింగ్ ఇవ్వకుండా జీఏడీకి రిపోర్ట్ చేయాలని ఆదేశం
గోదావరి పుష్కరాలకు ప్రత్యేక, సంయుక్త ప్రత్యేక అధికారుల నియామకం

2లో




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో భారీ స్థాయిలో పరిపాలన ప్రక్షాళన జరిగింది. పెద్ద ఎత్తున ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారులను బదిలీ చేస్తూ, మరికొందరికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు (జీవో ఆర్టీ నెం.1539) జారీ చేశారు. ఈ బదిలీలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. విద్యా, పర్యాటక, రవాణా, గృహనిర్మాణం వంటి కీలక

# నో లీక్.. నో కాపీ



మెగా డీఎస్సీ-2025లో ఒక్క ఉల్లంఘన కూడా జరగలేదని అధికారులు పునరుద్ఘాటించారు. పేపరు లీకేజీ, కాపీయింగ్ లాంటి అక్రమాలకు అవకాశమే లేదని మరోసారి స్పష్టం చేశారు. ఉద్యోగాలు సాధించిన వారంతా మెరిట్ అభ్యర్థులేనని.. మెగా డీఎస్సీ ద్వారా టీచర్లుగా ఎంపికైన వారు, వచ్చే డీఎస్సీకి సన్నద్ధమయ్యే వారు ఎలాంటి ఆందోళనా చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. డీఎస్సీపై ఆరోపణల నేపథ్యంలో పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ తమీమ్ అన్సారియా, శాప్ ఎండీ ఎస్.భరణి శుక్రవారం సచివాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అన్సారియా మాట్లాడుతూ... 'డీఎస్సీపై చేస్తున్న ఆరోపణలకు ప్రభుత్వం గతంలోనే వివరణ ఇచ్చింది. అయినా కొందరు ఇప్పటికీ తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారు.

పరీక్షల నిర్వహణలో ఒక్క ఉల్లంఘనా లేదు
అక్టోబరులో మరో డీఎస్సీ.. డిసెంబరులోనే పరీక్షలు
లీకేజీ, కాపీయింగ్ వంటి అక్రమాలకు నో చాన్స్
ఉద్యోగాలు సాధించిన వారంతా మెరిట్ అభ్యర్థులే
ఫేక్ క్రీడా సర్టిఫికెట్లపై కేసుల్లేవ్
ఎంపికైనవారు, సన్నద్ధమయ్యే వారు ఆందోళన చెందొద్దు
శాప్ ఎండీ భరణి, పాఠశాల విద్య డైరెక్టర్
అన్సారియా స్పష్టీకరణ

2లో

## డీఎస్సీ లీకేజీపై సీబీఐ విచారణకు భయమెందుకు?



డీఎస్సీ అభ్యర్థులపై దాడులను ఖండిస్తున్నామంటూ జగన్ ప్రకటన
లోకేశ్‌ను కాపాడేందుకే ప్రభుత్వం దాడులు చేయిస్తోందని ఆరోపణ
డీఎస్సీ లీకేజీ, అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్
విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెంటనే రాజీనామా చేయాలన్న జగన్
విద్యా దీవెన బకాయిలు, నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్

2లో

డీఎస్సీ-2025 ప్రశ్నాపత్రం లీకేజీ, నియామకాల్లో అక్రమాలపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్న నిరుద్యోగ యువతపై ప్రభుత్వం దాడులకు పాల్పడుతోందని

# డీఎస్సీ లీకేజీపై సీబీఐ విచారణకు భయమెందుకు?

వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కుమారుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను కాపాడేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వాన్ని ఇంతగా దిగజార్చుతున్నారని ఆయన ఘాటుగా విమర్శించారు. డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణకు ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతోందని సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు జగన్ ఒక ప్రకటన విడుదల చేశారు. డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ కోరుతూ విజయవాడలో శాంతియుతంగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న వారిపై అధికార పార్టీ ఎమ్మెల్యే, ఆయన అనుచరులు దాడి చేసి, శిబిరాన్ని ధ్వంసం చేశారని జగన్ ఆరోపించారు. పోలీసుల కళ్లెదుటే ఈ దౌర్జన్యం జరిగిందని, టెంట్లు పీకేసి మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు సహా నిరుద్యోగులపై రాళ్లు, కోడిగుడ్లు, టమాటాలతో దాడి చేశారని పేర్కొన్నారు. మహిళలని కూడా చూడకుండా దాడులకు తెగబడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడులు కేవలం విజయవాడకే పరిమితం కాలేదని, రాష్ట్రవ్యాప్తంగా దీక్షా శిబిరాలపై నిర్బంధకాండ కొనసాగుతోందని జగన్ తెలిపారు. చిలకలూరిపేట, కనిగిరి, యాడికి, తాడిపత్రి, పలమనేరు, రేపల్లె, గుంటూరు, పొన్నూరు, వేమూరు, మాచర్ల, గురజాల, కందుకూరు, బాపట్ల వరకు పలుచోట్ల నిరసన శిబిరాలపై దాడులు చేసి, నాయకులను నిర్బంధించారని వివరించారు. శాంతియుతంగా ప్రశ్నించే హక్కును కూడా నిరుద్యోగ యువతకు లేకుండా చేశారని మండిపడ్డారు. డీఎస్సీ ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని చెబుతున్నప్పుడు సీబీఐ విచారణకు ఎందుకు భయపడుతున్నారని ప్రభుత్వాన్ని నిలదీశారు.

## భారతీయ సంస్కృతి లో భాగమైన చేనేత కళను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలు ధరించాలి

### జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి





**ఏలూరు, బ్యూరో చీఫ్ ఆగష్టు, 7 నంది పత్రిక:** జాతీయ చేనేత దినోత్సవాన్ని ఏలూరు జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్యక్రమాన్ని జ్యోతిని వెలిగించి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి లో భాగమైన చేనేత కళను పరిరక్షించేందుకు ప్రతీ ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించాలన్నారు. చేనేత కార్మికుల సంక్షేమానికి, చేనేత రంగాన్ని బలోపేతం చేసే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయని, ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయన్నారు. చేనేత కార్మికులకు 50 ఏళ్లకే పెన్షన్ అందిస్తున్నదన్నారు. నేతన్న సేవలో పథకంలో అర్హులైన ప్రతీ చేనేత కార్మికులకు 25 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నాయని, అంతేకాక చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్‌కు 500 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందిస్తోందన్నారు. చేనేత సహకార సంఘాలకు ప్రత్యేక మౌలిక సదుపాయాలు అందిస్తున్నామన్నారు. చేనేత వస్త్రాలను ధరించడం ద్వారా చేనేత కార్మికులను ప్రోత్సహిస్తూ భారతీయ సంస్కృతి లో భాగమైన చేనేత కళను సంరక్షించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలనీ కలెక్టర్ వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చేనేత వస్త్రాల ఎగ్జిబిషన్ ను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో డిఆర్ఓ ఎం. శ్రీదేవి, జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారి కె. అప్పారావు, అభివృద్ధి అధికారి బి. హనుమంతరావు, మేనేజర్ తుమ్మల సుబ్బారావు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి విశ్వమోహన్ రెడ్డి,బిసి కార్పొరేషన్ ఈడి పుష్పలత, గృహ నిర్మాణ శాఖ పిడి సత్యనారాయణ, కలెక్టరేట్ ఏఓ నాంచారయ్య, చేనేత సంఘాల ప్రతినిధులు గుంటూరు సత్యవతి, మారకా శివయ్య, పోలిన వీరాస్వామి, దొడ్డిపట్ల కోటిలింగం,, నరుని లక్ష్మారావు, దివి లక్ష్మి, ప్రభృతులు పాల్గొన్నారు.

# అమరావతి వెలుగులు!

అమరావతి రాజధాని పనులు రేయింబవళ్లూ జరుగుతున్నాయి. రాత్రి కూడా ఫ్లడ్ లైట్ల వెలుగులో కార్మికులు పనులు చేస్తున్నారు. రాజధానిలో ఐకానిక్ భవన నిర్మాణాలపై ప్రభుత్వం, సీఆర్డీఏ ప్రత్యేక దృష్టి సారించింది. నిర్ణీత గడువు పెట్టుకుని, పనులను పూర్తి చేసేందుకు నిర్మాణ సంస్థలను సమాయత్తం చేస్తున్నారు. వాతావరణం కూడా అనుకూలించడంతో నిర్మాణ సంస్థలు పనుల్లో వేగం పెంచాయి. నిర్దేశిత సమయంలోగా పనులు పూర్తి చేసే దిశగా ముందుకు సాగుతున్నాయి. ఇందులో భాగంగా ఐకానిక్ భవనాలైన జీఏడీ టవర్, 4 హెచ్‌ఓడీ టవర్ల వద్ద భారీగా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసుకొని.. పగలూ.. రాత్రీ అన్న తేడా లేకుండా పనులు చేస్తున్నారు. దాదాపు 100 మీటర్ల ఎత్తు ఉండే భారీ క్రేన్లకు అమర్చిన విద్యుత్ దీపాలు జాతరలో ప్రభల మాదిరిగా ఆకాశంలో కాంతులు వెదజల్లుతున్నాయి. దీంతో రాజధాని పరిధిలోని అన్ని గ్రామాలకు ఆ వెలుగులు కనిపిస్తున్నాయి.

**15 నాటికి ఫస్ట్ డైమండ్ సిద్ధం!** ఐకానిక్ సెక్రటేరియట్ టవర్లను డయాగ్రిడ్ విధానంలో నిర్మిస్తున్నారు. ఈ డయాగ్రిడ్ పిల్లర్ల మీద ఆధారపడి 40 నుంచి 50 అంతస్తుల భవనాలను నిర్మిస్తారు. ఈ నిర్మాణంలో కింద నుంచి పై వరకూ 7-9 డైమండ్లు వస్తాయి. ఏటవాలుగా నిర్మించే పిల్లర్లు రెండు ఒక చోట కలిసి మళ్లీ, విడిపోయి పక్కనే ఉన్న ఇంకో పిల్లర్‌తో కలుస్తాయి. మళ్లీ పైకి వెళ్లి రెండూ కలుస్తాయి. అలా డైమండ్ నిర్మాణంలో డయాగ్రిడ్ పిల్లర్లు పైకి లేస్తాయి. ఒక డైమండ్‌ను ఆధారం చేసుకుని 6 అంతస్తులు వేస్తారు. ఆగస్టు 15 నాటికి మొదటి 6 అంతస్తులను పూర్తి చేసే లక్ష్యంతో నిర్మాణ సంస్థలు పనిచేస్తున్నాయి. ప్రస్తుతం 4 పూర్తై 5వ అంతస్తు పనులు జరుగుతున్నాయి. ఆగస్టు 15కు మరో వారం రోజులే గడువు ఉండడంతో నిర్మాణ సంస్థలు పనుల వేగాన్ని పెంచాయి.

**ఐకానిక్ హైకోర్టు పనుల్లో వేగం..** ఐకానిక్ హైకోర్టు నిర్మాణ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం ఫౌండేషన్ పనులు పూర్తికావడంతో కాంక్రీట్ గోడల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ పనుల్లో వేగం పెంచేందుకు రాత్రి సమయాల్లోనూ పనిచేస్తున్నారు.

# సమన్వయంతో 'అడవితల్లి బాట'

నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా అడవితల్లిబాట పెండింగ్ పనులను పూర్తి చేయాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులతో శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహిస్తూ అడవితల్లిబాట పనుల పురోగతిపై చర్చించారు. అటవీ అనుమతుల ప్రక్రియలో జాప్యం లేకుండా ఆయా జిల్లా కలెక్టర్లు శాఖల మధ్య సమన్వయ బాధ్యత తీసుకుని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వర్షాల కారణంగా పనులకు ఆటంకాలు ఏర్పడిన ప్రాంతాలు మినహా మిగిలిన అన్ని ప్రాంతాల్లో పనులు నిరంతరాయంగా కొనసాగించాలని స్పష్టం చేశారు. డోలీ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అడవితల్లిబాట తొలి దశలో రూ.1005 కోట్ల అంచనా వ్యయంతో 1069 కి.మీ మేర రహదారులు అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరిస్తూ అడవితల్లిబాట 2.0ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ విస్తరణతో మొత్తం ప్రాజెక్టును రూ.2078 కోట్ల అంచనా వ్యయంతో 2310 కి.మీ మేర రహదారుల అభివృద్ధికి విస్తరించినట్లు తెలిపారు. ఇందులో ఇప్పటికే 905కి.మీ మేర రహదారుల నిర్మాణం పూర్తయిందని డిప్యూటీ సీఎం పవన్ తెలిపారు.

## వివాదాస్పద ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లు

వివాదాస్పద ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా తమ పార్టీకి చెందిన ఉభయ సభల ఎంపీలకు కాంగ్రెస్ విప్ జారీ చేసింది. ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లుపై ప్రభుత్వం చర్చ చేపట్టే అవకాశం ఉన్న నేపథ్యంలో రాజ్యసభ, లోక్‌సభ రెండింటిలోనూ కాంగ్రెస్ ఎంపీలు తప్పనిసరిగా హాజరు కావాలని అధిష్ఠానం స్పష్టం చేసింది. ఆగస్టు 10, 11, 12 తేదీల్లో తమ తమ సభల్లో తప్పనిసరిగా హాజరు కావాలని పార్లమెంటు సభ్యులను కోరింది. ఈ మేరకు రాజ్యసభలోని కాంగ్రెస్ చీఫ్ విప్ జైరామ్ రమేశ్ విప్ జారీ చేశారు. ఈ సందర్భంగా 2026 ఆగస్టు 10, 11, 12 తేదీల్లో రాజ్యసభలో చాలా ముఖ్యమైన అంశాలను చర్చకు తీసుకోనున్నట్లు జైరామ్ రమేశ్ తెలిపారు.

# ఏపీలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు..

శాఖలకు కొత్త అధిపతులు రాగా, కొందరు సీనియర్ అధికారులను జీఏడీకి రిపోర్ట్ చేయాలని ఆదేశించడం గమనార్హం. మొత్తం 22 మంది అధికారులకు సంబంధించిన బదిలీలు, నియామకాలు, అదనపు బాధ్యతల వివరాలు కింది విధంగా ఉన్నాయి.

**బదిలీలు, నియామకాల వివరాలు:**

1. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (సర్వీసెస్, హెచ్‌ఆర్‌ఎం), సాధారణ పరిపాలన శాఖలో పనిచేస్తున్న షంషేర్ సింగ్ రావత్‌ను బదిలీ చేసి, పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఆయనకు అదనంగా యువజన సర్వీసులు & క్రీడలు, సర్వీసెస్ & హెచ్‌ఆర్‌ఎం, జీపీఎం, ఏఆర్ విభాగాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పూర్తి అదనపు బాధ్యతలు (ఖీూజ) అప్పగించారు.

2. సాధారణ పరిపాలన శాఖ (పొలిటికల్) ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిగా ఉన్న జె. శ్యామలరావును పాఠశాల విద్యాశాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిగా బదిలీ చేశారు. ఆయనకు ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ, జీఏడీ (పొలిటికల్) విభాగాల ముఖ్య కార్యదర్శిగా పూర్తి అదనపు బాధ్యతలు ఇచ్చారు.

3. పాఠశాల విద్యాశాఖ కార్యదర్శిగా ఉన్న కోన శశిధర్‌ను రవాణా, రోడ్లు-భవనాల శాఖ (ం=, దీ) కార్యదర్శిగా బదిలీ చేశారు. ఆయనకు మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ కార్యదర్శిగా కూడా అదనపు బాధ్యతలు అప్పగించారు.

4. ఎస్జీ & ఎస్డబ్ల్యూ డైరెక్టర్‌గా ఉన్న ఐఎఫ్ఎస్ అధికారి ఎం. శివ ప్రసాద్‌ను ఏపీఎస్ఆర్టీసీ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించారు. ఈ మేరకు ఆయన సర్వీసులను రవాణా శాఖకు అప్పగించారు. ఆయనకు ఎస్జీ, ఎస్ డబ్ల్యూ డైరెక్టర్ పోస్టుకు అదనపు బాధ్యతలు కొనసాగుతాయి.

5. ఏపీటీడీసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న కాటా అమ్రపాలిని ఆ బాధ్యతల నుంచి తప్పించారు. తదుపరి పోస్టింగ్ కోసం ఆమెను సాధారణ పరిపాలన విభాగానికి (+ూణ) రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.

6. ఏపీపీఎస్సీ కార్యదర్శిగా ఉన్న పట్టన్‌శెట్టి రవి సుభాష్‌ను ఏపీటీడీసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా బదిలీ చేశారు. ఆయనకు సీఈవో (ఏపీటీఏ), ఏపీపీఎస్సీ కార్యదర్శి పోస్టులకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

7. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న ఎస్. సురేష్ కుమార్‌ను గోదావరి పుష్కరాల ప్రత్యేక అధికారిగా నియమించారు. ఆయన తన ప్రస్తుత బాధ్యతలతో పాటు ఈ అదనపు విధులను నిర్వర్తిస్తారు.

8. ఉన్నత విద్యాశాఖ కమిషనర్‌గా ఉన్న డాక్టర్ నారాయణ భరత్ గుప్తాను గోదావరి పుష్కరాల సంయుక్త ప్రత్యేక అధికారిగా నియమించారు. తన ప్రస్తుత విధులతో పాటు ఈ బాధ్యతలు అదనంగా చూస్తారు.

9. ఏపీ స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ కమిషనర్‌గా ఉన్న ముత్యాలరాజు రేవును పురావస్తు, మ్యూజియంల కమిషనర్‌గా బదిలీ చేశారు. డిప్యూటీ సీఎం వద్ద ఓఎస్డీగా పునర్నియమితులైన కె. వెంకట కృష్ణకు రూరల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు.

10. సెకండరీ హెల్త్ డైరెక్టర్‌గా ఉన్న కేవీఎన్ చక్రధర బాబుకు ఆరోగ్యం & కుటుంబ సంక్షేమ కమిషనర్, జాతీయ ఆరోగ్య మిషన్ ఎండీగా పూర్తి అదనపు బాధ్యతలు ఇచ్చారు.

11. పోస్టింగ్ కోసం వేచి ఉన్న హెప్సిబా రాణి కొర్లపాటిని గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శిగా నియమించారు. ఏపీ గృహ నిర్మాణ కార్పొరేషన్ వీసీ & ఎండీగా, ఏపీ బలహీన వర్గాల గృహ నిర్మాణ కార్యక్రమం కమిషనర్‌గానూ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

12. ఏపీ గృహ నిర్మాణ కార్పొరేషన్ వీసీ & ఎండీగా ఉన్న పి. అరుణ్ బాబును బదిలీ చేసి, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్‌గా నియమించారు. ఆయుష్ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు ఇచ్చారు.

13. విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎవీ=ణూ) మెట్రోపాలిటన్ కమిషనర్‌గా ఉన్న ఎన్. తేజ్ భరత్‌కు పోస్టింగ్ ఇవ్వకుండా, సాధారణ పరిపాలన శాఖకు రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.

14. ఆర్టీజీఎస్ సీఈవోగా ఉన్న ప్రఖర్ జైన్‌ను వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్‌గా బదిలీ చేశారు.

15. ఏపీ స్టేట్ ఫైబర్‌నెట్ లిమిటెడ్ ఎండీగా ఉన్న గీతాంజలి శర్మకు ఆర్టీజీఎస్ సీఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

16. సీసీఎల్ఏ కార్యాలయంలో జాయింట్ సెక్రటరీగా ఉన్న చేతన్ టీఎస్‌కు విపత్తుల నిర్వహణ డైరెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు ఇచ్చారు.

17. టీటీడీ జేఈవో (హెల్త్, ఎడ్యుకేషన్)గా పునర్నియమితులైన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ ఎ. శరత్‌ను టీటీడీ జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా నియమించారు.

18. పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న ప్రభల గోపీనాథ్‌ను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) జేఈవో (హెల్త్, ఎడ్యుకేషన్)గా నియమించారు.

19. పోస్టింగ్ కోసం వేచి చూస్తున్న ఏఏఎల్ పద్మావతిని ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ సీఈవోగా నియమించారు.

20. పోస్టింగ్ కోసం వేచి ఉన్న ఎం. జయకృష్ణను తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా నియమించారు.

21. ఏపీ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండీగా ఉన్న బి. అనిల్ కుమార్ రెడ్డిని బాధ్యతల నుంచి తప్పించి, జీఏడీకి రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.

22. ఏపీ టౌన్‌షిప్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా ఉన్న ఐఎఫ్ఎస్ అధికారి బి. సునీల్ కుమార్ రెడ్డికి ఏపీ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండీగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

# ఢిల్లీలో ధర్నాలేమిటి.. :

ఆల్ ఇండియా దళిత్ క్రిస్టియన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ అమిత్ మహాజన్ విచారణ చేపట్టారు. సుమారు 75 మందితో శాంతియుతంగా నిరసన తెలిపేందుకు తాము జూలైలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ, పోలీసులు ఇప్పటివరకు దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది సంజోయ్ ఘోష్ కోర్టుకు విన్నవించారు.దీనిపై స్పందించిన న్యాయమూర్తి, "అసలు జంతర్ మంతర్‌ను ఎందుకు మూసివేయకూడదు? నా అభిప్రాయం ప్రకారం ఇటువంటి నిరసనలు నగర నడిబొడ్డున జరగకూడదు. అనవసరంగా నగరాన్ని ఎందుకు బందీగా మార్చాలి?" అని వ్యాఖ్యానించారు. నిరసన ప్రదర్శనలు నగరం వెలుపల జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు.కేంద్రం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ చేతన్ శర్మ వాదనలు వినిపిస్తూ, జంతర్ మంతర్‌ను నిరసనల వేదికగా కొనసాగించవచ్చా లేదా అనే అంశాన్ని సుప్రీంకోర్టు ఇప్పటికే పరిశీలిస్తోందని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల నేపథ్యంలో ఆ ప్రాంతంలో సెక్షన్ 144 అమల్లో ఉందని, భారీగా భద్రతా బలగాలను మోహరించామని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఉభయ పక్షాల వాదనలు విన్న హైకోర్టు, పిటిషనర్ దరఖాస్తుపై ఆగస్టు 8లోగా తగిన నిర్ణయం తీసుకోవాలని ఢిల్లీ పోలీసులను ఆదేశిస్తూ పిటిషన్‌ను పరిష్కరించింది. జంతర్ మంతర్‌కు బదులుగా రామ్‌లీలా మైదానం వంటి ప్రత్యామ్నాయ వేదికలను పరిశీలించాలని కోరుతూ దాఖలైన మరో పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇప్పటికే కేంద్రం స్పందన కోరింది.

## నో లీక్.. నో కాపీ

దీనివల్ల మెరిట్ ద్వారా మెగా డీఎస్సీలో ఎంపికైన టీచర్లు, త్వరలో రాబోయే డీఎస్సీకి సన్నద్ధమయ్యే అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. మెరిట్ ద్వారా ఇప్పటికే ఎంపికైన టీచర్లు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మెగా డీఎస్సీలో 13 సబ్జెక్టులున్నాయి. ఒక్కో సబ్జెక్టుకు 3వేల ప్రశ్నలతో క్వశ్చన్ బ్యాంక్ తయారు చేశారు. మొత్తం 42వేల ప్రశ్నలు రూపొందించారు. ఇవి ప్రతి అభ్యర్థికి జంబ్లింగ్ విధానంలో మారుతూ వచ్చాయి. ఒక పరీక్షలో వచ్చే 160 ప్రశ్నలను ఒక్కరే టీచర్ తయారు చేయలేదు. ఆన్‌లైన్ విధానంలో ప్రతి అభ్యర్థికి ప్రశ్నలు, ఆప్షన్లు మారిపోయాయి. ఈ ప్రశ్నలను యాక్సెస్ చేసే అధికారం ఇద్దరు ఉద్యోగులకు మాత్రమే ఉంది. టీసీఎస్ అయాన్ ప్లాట్‌ఫాం దేశంలో అనేక సంస్థలకు సేవలు అందిస్తోంది. పరీక్షల విధానం ఎన్‌క్రిప్టెడ్‌గా ఉంటుంది. డీఎస్సీ పరీక్షల్లో అసలు క్వశ్చన్ పేపర్ విధానమే లేదు. క్వశ్చన్ బ్యాంక్ మాత్రమే ఉంటుంది. అందువల్ల పేపరు లీకేజీకి గానీ, కాపీయింగ్‌కు గానీ అవకాశం లేదు. పరీక్షల అనంతరం మెరిట్ జాబితాలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాం. సర్టిఫికెట్ల పరిశీలన ఏడు దశల్లో జరిగింది. ఎంపికపై వచ్చిన అభ్యంతరాలను మూడుస్థాయిల్లో పరిష్కరించాం. హారిజాంటల్ రిజర్వేషన్ కారణంగా కొందరిని సర్టిఫికెట్ల పరిశీలనకు పిలిచినా ఉద్యోగం రాలేదు. చాలా మందికి ఈ విధానం అర్థంకాక అపోహలకు గురౌతున్నారు' అని అన్నారు. అక్టోబరులో మళ్లీ డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తామని, డిసెంబరులో పరీక్షలు ఉంటాయని, అభ్యర్థులు లక్ష్యంపై దృష్టి సారించాలని సూచించారు.

# చేనేతకు వైభవం!

రాష్ట్రంలోని చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. 12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని, బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గం కొత్తపేట గ్రామంలో 'నేతన్న సేవలో' అనే కొత్త పథకాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 71,536 చేనేత కుటుంబాలకు రూ. 25,000 చొప్పున ఆర్థిక సహాయం అందించేందుకు రూ. 179 కోట్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, స్వదేశీ ఉద్యమ స్ఫూర్తిని గుర్తుచేసుకునే ఆగస్టు 7వ తేదీని మరపురాని రోజుగా మార్చాలనే సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాకుండా, చెప్పని వాటిని కూడా అమలు చేస్తున్నామనడానికి 'నేతన్న సేవలో' పథకమే నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు. చేనేత కేవలం ఒక వృత్తి కాదని, అది భారతీయ సంస్కృతికి, దేశం గర్వించదగ్గ కళకు ప్రతీక అని కొనియాడారు. ఒకప్పుడు చేనేత ఉత్పత్తులతో 'మినీ ముంబై'గా పేరుగాంచిన చీరాలకు తిరిగి పూర్వ వైభవం తీసుకొస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చేనేత వర్గాల సంక్షేమానికి పలు పథకాలు అమలు చేస్తోందని చంద్రబాబు వివరించారు. చేనేత కార్మికులకు 50 ఏళ్లకే ఎన్టీఆర్ భరోసా కింద రూ. 4,000 పింఛను అందిస్తున్నామని, దీని ద్వారా 85 వేల మందికి ఏటా రూ. 420 కోట్లు అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా, చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్‌లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నామని, దీనివల్ల 62,541 చేనేత కుటుంబాలు, 10,032 పవర్‌లూమ్ యూనిట్లు లబ్ధి పొందుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలోని 109 ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ రూపంలో రూ. 79 కోట్లు అందించామన్నారు. చేనేత రంగ అభివృద్ధికి ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికలతో ముందుకెళుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద రూ. 10 కోట్లతో 10 చేనేత క్లస్టర్లకు ఆమోదం తెలిపామని, హ్యాండ్లూమ్ మార్కెటింగ్ అసిస్టెన్స్ కార్యక్రమం ద్వారా కార్మికులకు నేరుగా మార్కెట్ అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. మంగళగిరిలో హ్యాండ్లూమ్ పార్కు, ఉప్పాడలో ప్రత్యేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టు, అమరావతిలోని శాఖమూరులో చేనేత, హస్తకళల మ్యూజియం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. విశాఖపట్నంలో రూ. 4,200 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు కానున్న టెక్స్‌టైల్ రీసైక్లింగ్ యూనిట్ ద్వారా చేనేత రంగానికి మరింత ఊపు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సవిత, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

# నేత కార్మికులకు అండగా నిలుద్దాం

శుభాకాంక్షలు తెలియజేశారు. భారతదేశపు గొప్ప నేత వారసత్వాన్ని సజీవంగా ఉంచుతున్న నైపుణ్యం కలిగిన చేతులకు గౌరవం ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ప్రతి చేనేత వస్త్రం మన సంస్కృతికి, చేతిపనితనానికి, స్వావలంబన స్ఫూర్తికి ప్రతిరూపమని పేర్కొన్న ఆయన, చేనేతను ఎంచుకోవడం ద్వారా మన సంప్రదాయాలను పరిరక్షించడంతో పాటు కార్మికుల జీవనోపాధిని బలోపేతం చేయవచ్చని చెప్పారు. చేనేత రంగానికి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండటం తనకు గర్వకారణమని వెల్లడించారు. చేనేత రంగానికి సాధికారత కల్పించేందుకు జనసేన పార్టీలో ప్రత్యేకంగా 'నేత కార్మికుల అభివృద్ధి విభాగం' ఏర్పాటు చేసినట్లు పవన్ తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం నేతన్నల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఉచిత విద్యుత్ తో పాటు రూ.25,000 ఆర్థిక సాయం అందించే 'నేతన్న సేవలో' పథకం వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. ఇదే క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపును ప్రస్తావిస్తూ.. యువత, కంటెంట్ క్రియేటర్లు చేనేత దుస్తులు ధరించి వీడియోలతో ప్రచారం కల్పించాలని, ప్రతి భారతీయుడు చేనేతను దైనందిన జీవితంలో భాగం చేసుకుని నేతన్నలకు అండగా నిలవాలని ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పిలుపునిచ్చారు.

# ప్రశాంత్ కిశోర్‌తో డిప్యూటీ సీఎం సునేత్ర పవార్ భేటీ..

**ప్రశాంత్ కిశోర్‌తో భేటీ అయిన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం సునేత్ర పవార్**

**ముంబైలోని ఆమె నివాసంలో గంటలపాటు సాగిన రహస్య చర్చలు**

**కూటమిలో చీలికలు తెచ్చే పనులు చేయవద్దని బీజేపీ నేత హెచ్చరిక**

**పార్టీ బలోపేతం కోసమే భేటీ అని స్పష్టం చేసిన ఎన్సీపీ వర్గాలు**

మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ అధినేత్రి సునేత్ర పవార్ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌తో సమావేశం కావడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఈ పరిణామంపై అధికార మహాయుతి కూటమిలోని బీజేపీ స్పందించింది. కూటమిలో అనుమానాలకు, విభేదాలకు తావిచ్చే చర్యలకు పాల్పడవద్దని మిత్రపక్షమైన ఎన్సీపీకి పరోక్షంగా హెచ్చరికలు జారీ చేసింది.ముంబైలోని సునేత్ర పవార్ అధికారిక నివాసం 'దేవగిరి'లో గురువారం ఈ భేటీ జరిగింది. ఆమె కుమారుడు, ఎన్సీపీ నేత పార్థ్ పవార్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. గంటల తరబడి సాగిన ఈ చర్చల్లో పార్టీ సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ రాజకీయ వ్యూహాలపై మంతనాలు జరిపినట్లు ఎన్సీపీ వర్గాలు వెల్లడించాయి. ఈ ఏడాది జనవరిలో తన భర్త, మాజీ ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాదంలో మరణించిన తర్వాత సునేత్ర పవార్, ప్రశాంత్ కిశోర్‌తో భేటీ కావడం ఇది రెండోసారి.ఈ భేటీపై మహారాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, బీజేపీ సీనియర్ నాయకుడు చంద్రశేఖర్ బవాన్‌కులే స్పందించారు. "కూటమిలో చీలికలు తెచ్చే ఎలాంటి చర్యలకు పూనుకోవద్దు" అని ఆయన హితవు పలికారు. ఇది ఎన్సీపీ అంతర్గత వ్యవహారమే అయినప్పటికీ, మహాయుతిలోని భాగస్వామ్య పక్షాలన్నీ కూటమి ధర్మానికి కట్టుబడి ఉండాలని, మిత్రపక్షాలను ఇబ్బంది పెట్టే పనులు చేయకూడదని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల బీహార్‌లోని బంకిపుర్ అసెంబ్లీ ఉప ఎన్నికలో ప్రశాంత్ కిశోర్ విజయం సాధించడం గమనార్హం. గత మూడు దశాబ్దాలుగా బీజేపీకి కంచుకోటగా ఉన్న బంకిపూర్ నియోజకవర్గంలో ప్రశాంత్ కిశోర్ గెలుపొందిన నేపథ్యంలో, ఈ భేటీకి మరింత ప్రాధాన్యత ఏర్పడింది. అయితే, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాలపైనే చర్చించినట్లు ఎన్సీపీ వర్గాలు పేర్కొంటున్నాయి.

# భయపడొద్దు, నేనున్నాను

పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు పదేపదే అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశంలో తృణమూల్ రెబల్స్‌తో ఏర్పడిన నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ), ఉద్ధవ్ ఠాక్రే వర్గం నుంచి ఏక్‌నాథ్ షిండే వర్గంలో చేరిన శివసేన ఎంపీలు, ఎన్సీపీ (అజిత్ పవార్) సభ్యులు పాల్గొన్నారు. సభలో గందరగోళం కారణంగా కొత్త ఎంపీలకు మాట్లాడే అవకాశం రాకపోవడం అన్యాయమని ప్రధాని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, పార్లమెంటును ప్రజాస్వామ్య దేవాలయంగా అభివర్ణించారు. సభా కార్యకలాపాలు సజావుగా సాగాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. పార్లమెంటు చరిత్రను అధ్యయనం చేసి, చర్చలకు సిద్ధం కావాలని ఎంపీలకు సూచించారు. రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం పురోగమిస్తుందని పేర్కొంటూ, తమ నియోజకవర్గాల అభివృద్ధి పనుల నిమిత్తం నేరుగా ప్రధానమంత్రి కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. "ఎన్డీయే ఒక కుటుంబం. కూటమిలోని ప్రతి పార్టీకి, ప్రతి ఎంపీకి తగిన గౌరవం ఉంటుంది. నేను ప్రతి ఎంపీకి అండగా ఉంటాను" అని మోదీ హామీ ఇచ్చారు. అనంతరం ఆయన ప్రతి ఒక్కరితో వ్యక్తిగతంగా మాట్లాడారు. ముఖ్యంగా మహారాష్ట్రకు చెందిన షిండే వర్గం ఎంపీలతో మరాఠీలో సంభాషించడం విశేషం.

## 15 రాష్ట్రాల్లో సైబర్ ముఠాల గుట్టురట్టు

సైబర్ నేరగాళ్లపై హైదరాబాద్ పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. తెలంగాణ సహా 15 రాష్ట్రాల్లో విస్తరించిన సైబర్ ముఠాల గుట్టురట్టు చేశారు. మొత్తం 49 మంది నిందితులను అరెస్టు చేసి, రికవరీ చేసిన రూ.98.89లక్షల డబ్బును బాధితులకు రిఫండ్ చేశారు. జులైలో 70 సైబర్ క్రైమ్ సంబంధిత ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ట్రేడింగ్ మోసాలే అత్యధికంగా జరిగాయని.. ఆ కేసుల్లో 29 మందిని అరెస్టు చేశామని వివరించారు. మొత్తంగా 25 డెబిట్‌కార్డులు, 23 మొబైల్ ఫోన్లు, 3 ల్యాప్‌టాప్‌లు సహా కీలక వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. జోనల్ సైబర్ సెల్స్ ద్వారా 298 కేసులు నమోదు కాగా.. ఆరుగురిని అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. 128 నకిలీ సోషల్‌మీడియా ప్రొ÷ళ్లు, 36 నకిలీ యాడ్స్‌ను బ్లాక్ చేసినట్లు పేర్కొన్నారు. డిజిటల్ అరెస్టు పేరుతో వచ్చే కాల్స్ పూర్తిగా నకిలీవేనని పోలీసులు స్పష్టం చేశారు. వాటిని నమ్మొద్దని, సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930కి ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు.

నంది పత్రిక
శనివారం 08 - 08 -2026

# కూటమి ప్రభుత్వంలో విద్యావ్యవస్థ నిర్వీర్యం.

**కూటమి సర్కార్ లో ప్రభుత్వ పాఠశాలల్లో గణనీయంగా తగ్గిన విద్యార్థులు.**
**2025 లో నిర్వహించింది మెగా డిఎస్సీ కాదు దగా డిఎస్సీ.**
**అంగడి సరుకుల్లా అమ్ముడు పోయిన స్పోర్ట్స్ కోటా టీచర్ ఉద్యోగాలు.**
**వై.ఎస్.జగన్ సర్కార్ లో మనబడి,నాడు-నేడు ద్వారా మెరుగైన మౌలిక వసతుల కల్పన.**
**నేడు చంద్రబాబు ప్రభుత్వంలో లక్షలాది మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో చేరిక.**
**వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి ఫైర్.**




**కడప నంది పత్రిక ప్రతినిధి ఆగష్టు 07** ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో నారా లోకేష్ విద్యా మంత్రిగా ఉన్న కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యావ్యవస్థ మరింత నిర్వీర్యం చేసే దిశగా ప్రభుత్వ పాఠశాలలను చిన్నచూపు చూస్తూ ప్రైవేటు పాఠశాలలకు, కళాశాలలకు ప్రాముఖ్యత పెంచే దిశగా నిర్ణయాలు ఉన్నాయని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం నియోజకవర్గ పరిశీలకుడు రెడ్యం వెంకట సుబ్బారెడ్డి తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. కడప నగరంలోని వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయంలో శుక్రవారం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ నాడు వై.ఎస్.జగన్ ప్రభుత్వంలో విద్యా వస్థను మెరుగు పరిచే దిశగా ఎన్నెన్నో విద్యా సంస్కరణలు ముఖ్యంగా అమ్మ ఒడి,జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా కానుక లాంటి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల ప్రవేశాలు గణనీయంగా పెరిగాయని ఆయన స్పష్టంగా ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాల కల్పన మరియి పాఠశాలలు ప్రారంబించిన మొదటి రోజే ప్రతి విద్యార్థికి జగనన్న విద్యా కానుక ద్వారా కావలసిన ఏక రూప దుస్తులు, బూట్లు, బ్యాగ్ లు, బెల్ట్ లు తదితర నాణ్యమైన వస్తువులను అదేవిదంగా ... విద్యార్థులకు డిజిటల్ విద్యావిధానం ద్వారా విద్యాభోదన మరియు ఇంగ్లీష్ మీడియంను ప్రవేశపెట్టి మన రాష్ట్ర విద్యార్థులను ప్రపంచ స్థాయిలో పోటి పడే దిశగా గ్లోబల్ విద్యార్థులుగా తీర్చిదిద్దడంలో వై.ఎస్ జగన్ నూరు శాతం సపలీకృతుడయ్యారని ఆయన కొనియాడారు.నేడు కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలు ప్రారంబించి రెండు మాసాలైనా ఇప్పటికీ కావల్సిన పుస్తకాలు,దుస్తులు, బూట్లు, బ్యాగ్ లు ఇవ్వడంలో పూర్తిగా విఫలం చెశీదారని,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సకల శాఖ మంత్రిగా వ్యవహరిస్తూ విద్యా వ్యవస్థను రాష్ట్రంలో అదో గతి పాల్జేసి , నిర్వీర్యం చేశారని ఆయన ఆవేదన,ఆందోళన వ్యక్తపరిచారు.వార్షిక విద్యాస్థితి నివేదిక 2024 ప్రకారం 2020-2021 విద్యా సంవత్సరం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 6-14 సంవత్సరాల వయసు గల విద్యార్థులు 41.17 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుచుండగా నేడు 2024 - 2025 విద్యా సంవత్సరంలో ఆ సంఖ్య గణనీయంగా తగ్గి 36 లక్షలకు చేరుకున్నట్లు నివేదికలు సృష్టం చేస్తున్నాయన్నారు. తద్వారా ప్రస్తుత కూటమి ప్రభుత్వం లో విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం సన్నగిల్లినట్లు గణాంకాల ద్వారా తేట తెల్లమైందన్నారు. మెగా డిఎస్సీ 2025 ద్వారా రాష్ట్ర వ్యాపితంగా దాదాపు 16,347 టీచరు ఉద్యోగాలు బర్తీ చేశారన్నారు. ఇందులో గతంలో ఎప్పుడూ లేని విదంగా ప్రత్యేక జీవో ద్వారా కావాల్సిన అర్హత పరీక్షలు నిర్వహించకుండా స్పోర్ట్స్ కోట క్రింద 421 టీచర్ ఉద్యాగాలను అంగడి సరుకుల్లా 15,20 లక్షలకు అమ్ముకున్నారని ఆగ్రహం వ్యక్తపరిచారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులకు స్పోర్ట్స్ పర్సన్స్ సాధించిన క్రీడా విజయాల ఆధారంగా ప్రభుత్వం నోటిపికేషన్ జారీ చేసి నట్టేట ముంచారని వీడియోలు, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా రాష్ట్ర ప్రజానీకం స్వయంగా చూశారన్నారు.నీట్ ప్రశ్నా పత్రం లీకేజీ వ్యవహారానికి నైతిక భాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి దరేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన విదంగా డీఎస్సీ కోటలో జరిగిన అవినీతికి,అక్రమాలకు భాధ్యత వహిస్తూ సకల శాఖా మంత్రి నారా లోకేష్ తక్షణం రాజీనామా చేయాలని లేకుంటే సిబీఐ విచారణ చేయించి తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వై. ఎస్ జగన్ ప్రభుత్వం మాదిరిగా కూటమి సర్కార్ ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత మెరుగు పరిచే దిశగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధంచేసి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని... విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేదిశగా చర్యలు తీసుకోవాలని లేకుంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని రెడ్యం తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సీపీ బిసి విభాగం జిల్లా కార్యదర్శి బత్తల సుబ్బరాయుడు యాదవ్ వైయస్సార్ సిపి గోటూరు ఎంపీటీసీ సోమల రామకృష్ణారెడ్డి, వైయస్సార్ సిపి నేత ఆర్ట్స్ కాలేజీ మాజీ చైర్మన్ మద్దిక నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## వైయస్సార్ సిపి సంస్కృతిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మా ఆప్తుడు తవ్వా వెంకటయ్య తమ్ముడు...

### వి ఆర్ ఎ తవ్వా రమణకు స్టంట్ వేసినందున పరామర్శించిన రెడ్యం.

### త్వరిత గతిన కోలుకోవాలని రెడ్యం ఆకాంక్ష.



**ఖాజీపేట నంది పత్రిక ప్రతినిధి జూలై 07** ఖాజీపేట మండలం , తవ్వారిపల్లెకు చెందిన వైఎస్సార్ సీపీ సంస్కృతిక విభాగం రాష్ట్రం ప్రధాన కార్యదర్శి తవ్వా వెంకటయ్య తమ్ముడు,వి ఆర్ ఎ తవ్వా రమణకు తిరుపతిలోని స్విమ్స్ లో స్టంట్ వేశారు. అనంతరం రమణ డిశ్చార్జ్ అయి స్వగ్రామం తవ్వారిపల్లె లోని వారి స్వగృహానికి రావడం జరిగింది. వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి శుక్రవారం ఉదయం తవ్వారిపల్లె లోని వారి స్వగృహంలో తవ్వా రమణను పరామర్శించి, జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. రమణ త్వరిత గతిన కోలుకోవాలని రెడ్యం ఆకాంక్షించారు. వారి కుటుంబ సభ్యులను రెడ్యం పేరుపేరునా పలకరించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నేతలు తవ్వారిపల్లె, మిడుతూరు మాజీ సర్పంచ్ లు తవ్వా శ్రీనివాసులు, తప్పెట చంద్ర, కాటయ్య గారి నాగ సుబ్బారెడ్డి, ఏనుగు బాలసుబ్బారెడ్డి, వెండికట్ల సుభాన్ భాష, కడప గురు ప్రసాద్, సమ్మటూరు నరసింహ, దొడ్లవాండ్ల రాముడు, ఎర్రబింగులు గాండ్ల పెద్ద గంగులయ్య, గుమ్మా నాగిరెడ్డి, బండారు రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య కాలేజీలో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన సిఐ తులసి రామ్..



**నంది ప్రతినిధి, ఆగస్టు 7, క్రైమ్ న్యూస్.. వైయస్సార్ కడప జిల్లా..** చైతన్య కళాశాల ఎన్జీవో కాలనీలో కడప ట్రాఫిక్ తులసీరామ్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కడప ట్రాఫిక్ సి తులసిరాం హాజరై 200 మంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ సిగ్నల్ ప్రపంచంలో ఎప్పుడు ప్రారంభమైంది ప్రస్తుతం ఉన్న సిగ్నల్ విధానము , రెడ్ మరియు ఎల్లో మరియు గ్రీన్ లైట్లు అర్థం గురించి వివరించారు. హెల్మెట్ ధరించండి, అతివేగం తగ్గించండి, సిగ్నల్ జంప్ చేయవద్దు, అని విద్యార్థులకు సూచించారు. సీట్ బెల్ట్, డ్రైవింగ్ లైసెన్స్ ప్రాముఖ్యత, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే ప్రబాసాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్, ప్రిన్సిపాల్, ఏవో, సీనియర్ లెక్చరర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ట్రాఫిక్ నిబంధనలో పార్టీ నుంచి సురక్షితంగా ఉండాలని కడప ట్రాఫిక్ సిఐ తులసీరామ్ పిలుపునిచ్చారు.

# శ్రీశైలం దేవస్థానంలోవరుణయాగ సహిత సహస్రఘటాభిషేకం విశేష పూజల ప్రారంభం





**శ్రీశైలం ఆగస్టు 07(నంది పత్రిక)** సకాలంలో తగినంత వర్షాలు కురిసి పంటలు బాగా పండి రాష్ట్రం సశ్యశ్యామలంగా ఉండాలనే సంకల్పంతో తేది :07.08.2026 నుండి 11.08.2026 వరకు 5 రోజులపాటు వరుణయాగసహిత సహస్ర ఘటాభిషేక విశేషపూజలు ( 07.08.2026) ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమములో ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్నాయుడు, కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీమతి జి. గంగమ్మ, పాల్గొన్నారు. ముందుగా ప్రధానాలయగోపురం నుంచి పసుపు, కుంకుమ, పూలు, ఋష్యశృంగమహర్షి చిత్రపటంతో ఆలయప్రవేశం చేశారు అనంతరం అక్కమహాదేవి అలంకార మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. సంకల్ప పఠనం తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని గణపతిపూజ జరిపించబడింది. గణపతి పూజ తరువాత ఋత్విగ్వరణం, ఋష్యశృంగజపం, వారుణానువాక పారాయణలు, వరుణజపం, భాగవత, విరాటపర్వపారాయణలు, పంచాక్షరి జపాలు జరిపించబడనున్నాయి.

అదేవిధంగా సాయంత్రం ఋష్యశృంగజపం, వారుణానువాక పారాయణలు, వరుణజపం, భాగవత, విరాటపర్వపారాయణలు, పంచాక్షరి జపం జరిపించబడుతాయి. కాగా ఈ కార్యక్రమములో దేవస్థానం అర్చకస్వాములు, వేదపండితులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 36 మంది ఋత్వికులు పాల్గొన్నారు.





## కొలనుభారతీ క్షేత్రంలో సంప్రదాయబద్ధంగా శాకంభరీ ఉత్సవం



**శ్రీశైలం ఆగస్టు 07(నంది పత్రిక)** శ్రీశైలదేవస్థాన దత్తత దేవాలయమైన కొలనుభారతీక్షేత్రంలో (07.08.2026) శ్రీసరస్వతీదేవి అమ్మవారికి శాకంభరీ ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని ఆకుకూరలు, కూరగాయలు, వివిధ రకాల ఫలాలతో శ్రీ సరస్వతీదేవి అమ్మవారికి శాకాలంకరణ, ఉత్సవసంబంధి పూజాదికాలు జరిపించబడ్డాయి.ఇందుకోసం అవసరమైన సుమారు 300 కేజీలకు పైగా వివిధ రకాల కూరగాయలు, ఆకు కూరల కట్టలు, వివిధ రకాల ఫలాలను తెప్పించడం జరిగింది. బెండ, దొండ, కాకర, చిక్కుడు, గోరుచిక్కుడు, బంగాల దుంప, కాబేజీ, కంద, చామ, వంకాయ, అనప, సొర, సీమ వంకాయ, వంకాయ, దోస, కాప్సికం, మొదలైనవితో పాటు కరివేపాకు, కొత్తిమీర, తోటకూర, పాలకూర తదితర ఆకుకూరలతో పాటు అరటి, కమల, దానిమ్మ, ద్రాక్ష, పైనాపిల్ మొదలైన పండ్లను ఈఉత్సవానికై తెప్పించడం జరిగింది. కాగా కార్యక్రమములో ముందుగా అర్చకస్వాములు, లోకకల్యాణాన్నికాంక్షిస్తూ ఉత్సవ సంకల్పాన్ని పఠించారు సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండి రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని, అతివృష్టి, అనావృష్టి నివారించబడాలని, జనులందరు సుఖసంతోషాలతో ఉండాలని ఈ సంకల్పములో చెప్పబడింది. తరువాత ఉత్సవాలు నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజ జరిపించబడింది. ఉత్సవంలో భాగంగానే శాకంభరీగా అలంకరించబడిన శ్రీ సరస్వతీదేవి అమ్మవారికి షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి. ఈ కార్యక్రమములో ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ చిట్టిబొట్ల భరద్వాజశర్మ, శ్రీమతి పి.యు. శివమ్మ, సంబంధిత దేవస్థాన అధికారులు పాల్గొన్నారు.



## ఫ్రైడే డ్రైడేలో జిల్లా మలేరియా అధికారి



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 7:** నంద్యాల జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర్ శుక్రవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పార్నపల్లి గ్రామంలో పర్యటించారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమం సందర్భంగా పార్నపల్లి గ్రామంలోని సుంకులమ్మ వీధిలో మలేరియా అధికారి పర్యటించారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న కారణంగా తమ పరిసరాలను ప్రజలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్న ఉద్దేశంతో వీధుల్లో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. డ్రమ్ములలో నిల్వ ఉన్న వాడని నీటిని పరిశీలించి వాటిని పారబోయించారు. ఇంటి ముందర ఉన్న టైర్లు, పాత డ్రమ్ములలో నీరు నిల్వ ఉంచితే దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని ప్రజలకు సూచించారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యవంతమైన వాతావరణం నెలకొంటుందని పేర్కొన్నారు. తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం తమ బాధ్యతగా గుర్తించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి, ఆరోగ్య కార్యకర్త చక్రవర్తి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## అవయవదానంపై విద్యార్థులతో అవగాహన ర్యాలీ

**కడప నంది పత్రిక ప్రతినిధి** సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ ట్రస్ట్, శరీర అవయవ దాతల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవయవదాన పక్షోత్సవాల సందర్భంగా శుక్రవారం మైదుకూరులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆగస్టు 1 నుంచి 15 వరకు జరుగుతున్న పక్షోత్సవాల్లో భాగంగా ఏడో రోజు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు పాఠశాల నుంచి రాయల్ కూడలి వరకు ప్లకార్డులు ప్రదర్శిస్తూ, అవయవదానం ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అవయవదానం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఒక్కరూ అవయవదానంపై అవగాహన పెంపొందించుకుని ముందుకు రావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కడప జిల్లా శాఖ అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది డాక్టర్ జ్వాలా ప్రభాకర్, ఉపాధ్యక్షురాలు వసుధ భార్గవి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోశెట్టి రామమోహన్, శ్రీనివాసులు, వ్యాయామ ఉపాధ్యాయుడు రామ్ నాయక్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, వాగ్దాదం శివశంకర్ పాల్గొన్నారు.



## బోయినపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో మహిళలు, బాలికల భద్రత పై అవగాహన కార్యక్రమం..




**నంది ప్రతినిధి, ఆగస్టు 7, క్రైమ్ న్యూస్, కడప జిల్లా..** జిల్లా ఎస్పీ నచికేతన్ విశ్వనాథ్ ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు, మన్నూర్ ఎ స్. ఐ. హుస్సేన్ ఆధ్వర్యంలో, శక్తి టీం తో కలిసి రాజంపేట మండలం బోయినపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలపై నేరాల నివారణ, బాల్య వివాహాలు , సైబర్ మోసాల పట్ల అప్రమత్తత, ఫోక్స్ చట్టం, అలాగే అత్యవసర సహాయ నెంబర్లు 112, 181, 19 30, 10 98, వినియోగ పై విద్యార్థులకు వివరించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే పోలీసులు లేదా సఖ్యత హెల్ప్ లైన్ నెంబర్ ను సంప్రదించాలని సూచించారు.

## సుంకేసులలో లో-వోల్టేజ్ సమస్య పరిష్కారానికి అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని వినతి



**ఖాజీపేట నంది పత్రిక ప్రతినిధి ఆగష్టు 07** సుంకేసుల గ్రామంలో లో-వోల్టేజ్ సమస్య కారణంగా విద్యుత్ సరఫరా సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో గ్రామస్థుల తరఫున దుగ్గిరెడ్డి మురళి మోహన్ రెడ్డి, గజ్జల చెన్నకేశవ రెడ్డి, డి.బి. సుబ్బారెడ్డి, బర్రె శివారెడ్డి ఖాజీపేట ఎలక్ట్రికల్ ఇంజినీర్ తుమ్మల నాగరాజును కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో పెరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని, లో-వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరారు. వినతిపై స్పందించిన ఎలక్ట్రికల్ ఇంజినీర్ తుమ్మల నాగరాజు సమస్యను పరిశీలించి త్వరలోనే అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి లో-వోల్టేజ్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్థులు అధికారుల స్పందనపై హర్షం వ్యక్తం చేస్తూ సమస్య త్వరలోనే పరిష్కారమవుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

### కడప నగరంలోని వేదంతా హాస్పిటల్ లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరాములు గారిని ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి అంజద్ భాషా....



**నంది ప్రతినిధి, ఆగస్టు 7, కడప జిల్లా..** కడప నగర్ మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి మర్యాదపూర్వకంగా పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీరాములు ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు అడిగి తెలుసుకోవడంతో పాటు వారికి అందుతున్న వైద్య చికిత్స వివరాలను పరిశీలించారు. అనంతరం శ్రీరాములు తో మాట్లాడి ధైర్యం చెప్పి, ఉత్తమ వైద్య సేవలు అందుకుని త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కలుసుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు పరామర్శించి ఎలాంటి అవసరం వచ్చిన పార్టీ తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని. శ్రీరాములు త్వరగా కోలుకోవాలని మళ్లీ ప్రజాసేవలో చురుగ్గా పాల్గొనాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

## ఇసుకపల్లిలో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు



**సిరివెళ్ల (నంది పత్రిక)** శిరివెళ్ళ మండలం ఇసుకపల్లి గ్రామంలో వెలసిన శ్రీశివరామాలయం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలతో అత్యంత వైభవంగా ముగిశాయి. ఇస్కాన్ ధర్మ ప్రచారకులు పద్మనాభ దాస్, నిత్యతృప్తదాస్, వేంకటేశ్వర్లు చేసిన ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరిచాయి. శుక్రవారం అర్చకులు గుండంపాటి సత్యనారాయణ శర్మ భక్తులందరిచే సామూహిక గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ధార్మిక వ్యాప్తిలో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలుజిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు రెడ్డి, వెంకట నారాయణరెడ్డి, కె. నరసింహారెడ్డి, డి. ఆంజనేయులు రెడ్డి, హరిశ్చంద్రారెడ్డి, గురుమూర్తి, పి. రమణమూర్తితోపాటు భక్తసమాజం పాల్గొన్నారు.

### కడప అసెంబ్లీ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ శ్రీమతి రెడ్డప్ప మాధవి మరియు తెలుగుదేశం పార్టీ...



**నంది ప్రతినిధి, ఆగస్టు 7, కడప జిల్లా.** 13వ డివిజన్ లో జరుగుతున్న ఇంటింటి కార్యక్రమం భాగంగా ఓం శాంతి నగర్ 16 మరియు 17, మరియు 22 కంప్లైంట్ మెరుపు ఎత్తుగా పెరిగిన పిచ్చి మొక్కలను జేసీతో తొలగించడ మైనది. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళ టిడిపి కార్యకర్తలు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ మరియు 13 వార్డ్ ఇన్చార్జి చిట్టిపోయిన సుబ్బరాయుడు యాదవ్ చిట్టి బోయిన కుమార్ యాదవ్ వాళ్ళు పాల్గొన్నారు

### రాష్ట్ర ప్రభుత్వ విప్ కడప శాసనసభ్యురాలు ఆర్ మాధవరెడ్డి, మరియు టిడిపి జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు..



**నంది ప్రతీది, ఆగస్టు 7, కడప జిల్లా.** కడప 202 డివిజన్ ఇంచార్జ్ చావల ముడి శంకర్ ఆధ్వర్యంలో మాసాపేట నిర్మల ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఎదురుగా బూత్ నెంబర్ 175 నందు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం జరిగింది. అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో కూటమి తీసుకొచ్చిన మార్పులను ప్రజలు సంక్షేమం అభివృద్ధి కోసం చేపట్టిన ప్రతి పని భవిష్యత్తులో చేయబోయి కార్యక్రమాలకు ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించి ప్రజల సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ, టిఎన్ఎస్ఎఫ్ కడప నగర అధ్యక్షుడు అనిల్, టిడిపి నాయకులు చంద్రశేఖర్, 26వ డివిజన్ టిడిపి నాయకులు ఆనంద్, చరణ్ తదితరులు పాల్గొన్నారు

# పార్నపల్లె లో వన్ మంత్ ఫోర్ విజిట్ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యే బుడ్డా







## వచ్చే వారం రోజుల్లో వంద శాతం ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 7:** ప్రజలు పీజీఆర్ఎస్ కార్యక్రమంపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టేలా ప్రతి ఫిర్యాదును కేవలం పరిష్కరించినట్లు నమోదు చేయడం కాకుండా, ప్రజలకు పూర్తి స్థాయిలో సంతృప్తి కలిగే విధంగా నాణ్యమైన, సమగ్ర పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. వన్ మంత్ ఫోర్ విజిట్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శ్రీశైలం నియోజకవర్గం లోని బండి ఆత్మకూరు మండలం, పార్న పల్లె గ్రామంలో టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరెడ్డి , జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనంజయ్ లు, అడిషనల్ ఎస్పీ సుస్మిత రంగనాథన్ తో కలిసి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే ఆళ్లగడ్డ నియోజకవర్గంలో కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయగా, ప్రస్తుతం శ్రీశైలం నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ఈ విడతతో ఆ ప్రాంతానికి సంబంధించిన పీజీఆర్ఎస్ ప్రక్రియ కూడా పూర్తికానుందని పేర్కొన్నారు.శ్రీశైలం నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు 1,322 ఫిర్యాదులు అందగా, వాటిలో 723 ఫిర్యాదులను పరిష్కరించినట్లు తెలిపారు. ఈరోజు అందిన వినతులతో కలిపి మొత్తం ఫిర్యాదుల సంఖ్య దాదాపు 2 వేల వరకు చేరే అవకాశం ఉందన్నారు. మిగిలిన ఫిర్యాదులను ఈ వారంలో పూర్తిస్థాయిలో పరిశీలించి,



నాణ్యమైన పరిష్కారం అందించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు..ఫిర్యాదులను కేవలం ముగించడం కాకుండా, ప్రజలకు శాశ్వత ప్రయోజనం చేకూరే విధంగా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి సమగ్ర పరిష్కారం అందించాలని కలెక్టర్ సూచించారు.ముఖ్యంగా అభివృద్ధి పనులకు సంబంధించినవి, ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ పరిష్కార చర్యలు చేపట్టాలని తెలిపారు. పరిష్కరించిన ముఖ్యమైన అంశాలకు ప్రజాప్రతినిధుల సమక్షంలో ధృవీకరణ (ఎండార్స్‌మెంట్) కూడా అందజేయనున్నట్లు వెల్లడించారు. సంబంధం లేని శాఖల నుంచి సమాధానాలు ఇవ్వడం, సరైన వివరణ లేకుండా ఫిర్యాదులను మూసివేయడం వంటి చర్యలు ప్రజల్లో అసంతృప్తికి దారితీస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించి, ఫిర్యాదుల పరిష్కార నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు..వచ్చే మంగళవారం అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి, ఫిర్యాదుల పరిష్కార పురోగతితో పాటు వాటి నాణ్యతను కూడా సమీక్షిస్తామని తెలిపారు. యాదృచ్ఛికంగా ఎంపిక చేసిన ఫిర్యాదుల పరిష్కారాలను, వాటికి సంబంధించిన ఎండార్స్‌మెంట్‌లను పరిశీలిస్తామని చెప్పారు. వారం రోజుల్లో వంద శాతం ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ఆత్మకూరు, మహానంది, వెలుగోడు, శ్రీశైలం నియోజకవర్గాల్లో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమాలకు ప్రజలు విశేషంగా స్పందించారని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, అధికారులు, సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు నమ్మకంతో సమర్పించిన ప్రతి వినతిపత్రానికి ప్రాధాన్యతనిస్తూ పరిష్కారం అందిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. అయితే కుటుంబ వివాదాలు వంటి కొన్ని అంశాలు ప్రభుత్వ పరిధిలో నేరుగా పరిష్కరించలేని కారణంగా పెండింగ్‌లో ఉండే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాంటి ఫిర్యాదులు ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయో సంబంధిత ఫిర్యాదుదారులకు స్పష్టమైన సమాచారం అందజేస్తామని పేర్కొన్నారు.

**ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి** : నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమం ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువయ్యేలా రూపొందించిన మంచి కార్యక్రమమని ఎమ్మెల్యే తెలిపారు. సాధారణంగా జిల్లా కేంద్రంలో మాత్రమే నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని ప్రతి నియోజకవర్గం, ప్రతి మండలానికి విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే స్వీకరించి, వీలైనంత త్వరగా పరిష్కరించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పీజీఆర్ఎస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇప్పటివరకు అందిన ఫిర్యాదుల్లో అధిక శాతం సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు కృషి చేశారని తెలిపారు. గత నెల రోజులుగా జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, సిబ్బంది సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కారానికి విశేషంగా శ్రమించారని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా ఇన్చార్జి డిపిఓ లలిత బాయ్,ఆత్మకూరు ఆర్డీవో వెంకట శివ, డి ఎల్ డి ఓ అన్వరా బేగం, మార్క్ ఫెడ్ ఏడి అబ్దుల్ రహమాన్, మండల స్పెషల్ ఆఫీసర్ లీలావతి,మండల తాసిల్దార్ పద్మావతమ్మ, ఎంపీడీవో గాయత్రి, ఏపీవో వసుధా రెడ్డి తో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



# డీఎస్సీ-2025 నియామకాలపై సీబీఐ విచారణకు వైఎస్ఆర్‌సీపీ డిమాండ్

### డోన్‌లో ప్యాపిలి మండల వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

**నందిపత్రిక - డోన్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ-2025 ఉపాధ్యాయ నియామక ప్రక్రియలో భారీ ఎత్తున అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకున్నాయని, వీటన్నింటిపై తక్షణమే సీబీఐతో స్వతంత్ర విచారణ జరిపించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. వైఎస్ఆర్‌సీపీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతమవుతున్నాయి.

**డోన్‌లో వైఎస్ఆర్‌సీపీ నాయకుల దీక్షలు** ఈ ఆందోళనల్లో భాగంగా నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గ కేంద్రంలో ప్యాపిలి మండలానికి చెందిన వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో ఈ దీక్షా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ... డీఎస్సీ-2025 ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో పారదర్శకత పూర్తిగా లోపించిందని, అర్హులైన నిరుద్యోగ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సీబీఐ విచారణకు ఆదేశించకపోతే తమ పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.



**వైఎస్ఆర్‌సీపీ ప్రధాన ఆరోపణలు, డిమాండ్లు:**సీబీఐ విచారణ: ప్రశ్నపత్రాల నిర్వహణ, మెరిట్ జాబితా లెక్కింపు, స్పోర్ట్స్ కోటా కేటాయింపుల్లో జరిగిన అక్రమాలపై సీబీఐతో నిష్పాక్షిక విచారణ జరిపించాలి. విద్యాశాఖ మంత్రి రాజీనామా: డీఎస్సీ-2025 నిర్వహణ లోపాలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలి.రాష్ట్రవ్యాప్త ఆందోళనలు: బాధితులైన నిరుద్యోగులకు మద్దతుగా జిల్లా కలెక్టరేట్లు, నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు, నిరసన ర్యాలీలు, రిలే నిరాహార దీక్షలు శ్రేణుల ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి.

**హైకోర్టులో పరిణామాలు:** కాగా, డీఎస్సీ-2025 నియామకాలపై సీబీఐ విచారణ కోరుతూ వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ఏపీ హైకోర్టు ఇటీవలే తోసిపుచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే పలువురు అభ్యర్థులు వ్యక్తిగతంగా రిట్ పిటిషన్లు దాఖలు చేశారని, పిల్‌ను రాజకీయ ప్రయోజనాలకు వేదికగా మార్చవద్దని హైకోర్టు వ్యాఖ్యానించింది. అయితే, కోర్టు పిల్‌ను నిరాకరించినప్పటికీ, లక్షలాది మంది నిరుద్యోగ యువతకు పూర్తి న్యాయం జరిగే వరకు తమ వీధి పోరాటాలను ఆపేది లేదని వైఎస్ఆర్‌సీపీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గజేంద్రనాథరెడ్డి,రాజేంద్ర నాథ్ రెడ్డి,మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, బోరెడ్డి పుల్లారెడ్డి, రామచంద్రారెడ్డి, రాజశేఖర్ రెడ్డి,అక్బర్ బాషా,పోస్ట్ ప్రసాద్,పోదొడ్డి కృష్ణమూర్తి, రజనీకాంత్ రెడ్డి,బోరెడ్డి రాము,బోరా మల్లికార్జున రెడ్డి, భువనేశ్వర్ రెడ్డి, సోమేశ్ యాదవ్, విశ్వనాథ్ రెడ్డి, కొలిమి బషీర్, విగ్గు,ప్రకాష్, ప్రవీణ్,పాండు,జింకల ప్రతాప్, రంగనాయకులు, మద్దయ్య, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల ఘాతుకం: ఆటోమేటిక్ ఏపీకె లింక్‌తో మూడే మూడు నిమిషాల్లో వైఎస్సార్‌సీపీ నాయకుడి ఖాతా నుంచి లక్ష రూపాయలు స్వాహా!

**నందిపత్రిక -ప్యాపిలి** ప్యాపిలి పట్టణానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు జింకల అంజి సైబర్ కేటుగాళ్ల మాయమాటల వలలో పడి లక్ష రూపాయలు పోగొట్టుకున్నారు. కంటిరెప్ప మూసి తెరిచేంత వ్యవధిలో, కేవలం మూడు నిమిషాల వ్యవధిలోనే ఆయన బ్యాంక్ ఖాతాను ఖాళీ చేసి సైబర్ నేరగాళ్లు తమ వికృత రూపాన్ని చూపించారు.

**మూడు రోజుల క్రితమే స్కెచ్.. అసలు ఏం జరిగింది?**

ఈ మోసం వెనుక సైబర్ నేరగాళ్లు ముందుగానే పక్కా వ్యూహం పన్నినట్లు తెలుస్తోంది.తొలి ప్రయత్నం విఫలం: సరిగ్గా మూడు రోజుల క్రితం జింకల అంజికి ఒక అపరిచిత ఫోన్ కాల్ వచ్చింది. అవతలి వ్యక్తి తాను "బొంబాయి యూనియన్ బ్యాంక్" నుంచి మాట్లాడుతున్నానని చెప్పగా, అనుమానం వచ్చిన అంజి స్పందిస్తూ "ఫోన్ పెట్టేయ్" అని చెప్పి కాల్ కట్ చేశారు.

**మూడు రోజుల తర్వాత ఊహించని దెబ్బ**

**ఏ పి కె లింక్ ట్రాప్** తొలి ప్రయత్నం విఫలమైనప్పటికీ, కేటుగాళ్లు వదలకుండా మూడు రోజుల తర్వాత మళ్లీ పక్కా ప్రణాళికతో ఆయనను బురిడీ కొట్టించారు. ఈసారి ఆయన వాట్సాప్‌కు ఒక మోసపూరిత మెసేజ్ పంపారు. ఆ మెసేజ్‌లోని ఆటోమేటిక్ ఏపీకే ఏ పి కె లింక్ ఓపెన్ కాగానే ఫోన్ హ్యాక్ అయింది. క్షణాల్లో ఆయనను గందరగోళానికి గురిచేసి,



వరుసగా మెసేజ్‌లు వచ్చేలా చేస్తూ కేవలం మూడే మూడు నిమిషాల వ్యవధిలోనే ఖాతాలోని రూ. లక్ష సొమ్మును వేరే ఖాతాలకు మళ్లించారు.

**పోలీస్ స్టేషన్‌లో బాధితుడి ఫిర్యాదు:** లక్ష సొమ్మును మూడే నిమిషాల్లో సైబర్ నేరగాళ్లు దోచుకెళ్లడంతో తీవ్ర ఆవేదనకు గురైన జింకల అంజి వెంటనే స్పందించారు. ఈ దారుణ మోసంపై ఆయన స్థానిక పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేశారు.

కేసు నమోదు చేసిన పోలీసులు లావాదేవీల ఆధారంగా విచారణ ప్రారంభించారు. డబ్బు ఏ బ్యాంక్ ఖాతాలోకి మళ్లిందో గుర్తించి, సొమ్మును హోల్డ్‌లో పెట్టేందుకు సైబర్ క్రైమ్ పోలీసుల సహాయంతో చర్యలు వేగవంతం చేశారు.

**సైబర్ పోలీసుల అప్రమత్తత సూచనలు:**

**అపరిచిత కాల్స్, లింక్స్ పట్ల జాగ్రత్త:** బ్యాంక్ అధికారులమంటూ ఏ నగరాల నుంచైనా కాల్స్ వస్తే నమ్మవద్దు. అలాగే వాట్సాప్, ఎస్ఎంఎస్‌లలో వచ్చే అపరిచిత లింక్‌లు, ముఖ్యంగా ఏపీకె ఫైళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయకూడదు.

**రహస్య వివరాలు ఇవ్వొద్దు:** బ్యాంకులు ఎప్పుడూ ఫోన్‌లలో, సందేశాల్లో వ్యక్తిగత వివరాలు అడగవు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీ,పిన్ నంబర్లు, బ్యాంక్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దు. '1930' కి వెంటనే ఫిర్యాదు చేయండి: సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే ఆ సొమ్మును హోల్డ్ చేయించి, రికవరీ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు.

# భవిష్యత్తులో చేనేత కళాకారులకు స్వర్ణయుగం



## జాతీయ చేనేత దినోత్సవ వేడుకలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

## చేనేత ఉత్పత్తులకు ప్రపంచ మార్కెట్‌ను అందుబాటులోకి తీసుకువస్తాం

**కడప, బ్యూరో చీఫ్ ఆగస్టు 7 నంది పత్రిక** భవిష్యత్తులో చేనేత కళాకారులకు స్వర్ణయుగం రానుందని, చేనేత ఉత్పత్తులకు ప్రపంచ మార్కెట్‌ను అందుబాటులోకి తీసుకువస్తామని.. చేనేత కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక సంక్షేమ పథకాలతో వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో చేనేత, జౌళి సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో 12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మగ్గాలనే నమ్ముకొని జీవనోపాధి పొందుతున్న నేతన్నలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం “నేతన్నల సేవలో“ పథకం ద్వారా మగ్గం ఉన్న ప్రతి చేనేత కుటుంబానికి ఏడాదికి రూ.25 వేల ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. చేనేత వృత్తిని ప్రోత్సహించడానికి వివిధ సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. వారి ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించడానికే రాష్ట్ర ప్రభుత్వం ఆప్కో ప్రవేశ పెట్టి.. నేతన్నలు తయారు చేసిన వస్త్రాలను ఆప్కో ద్వారా కొనుగోలు చేసి విక్రయిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాలుగా కార్మికులకు రాయితీలు ఇస్తుందని వివరించారు. అంతే కాకుండా.. మార్కెటింగ్ పరంగా.. జిల్లా యంత్రాంగం తరపున చేనేతల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఒకప్పుడు ప్రపంచ జిడిపిలో.. 25% వృద్ధి చేనేత పరిశ్రమ ద్వారానే అందేదని గుర్తు చేస్తూ.. ప్రస్తుతం ప్రతి ఏడాది చేనేత వస్త్రా మార్కెటింగ్ విలువ ప్రతి ఏడాది 17 -25 % వరకు పెరుగుతూనే ఉందన్నారు. మన సంస్కృతి సంప్రదాయ చేనేత వృత్తిని పరిరక్షించుకునేందుకు ప్రతి చేనేత కార్మికుడు వారి వృత్తిని గౌరవ ప్రధానంగా స్వీకరించి ఈ తరం యువతను ప్రోత్సహించాలన్నారు. సంప్రదాయ రీతిలోనే అధునాతన సాంకేతికతను మేళవించి చేనేత కుటీర పరిశ్రమకు జీవం పోయాలన్నారు. సమాజంలో ప్రజలను కూడా చేనేత వస్త్రాల కొనుగోలుతో నేతన్నల ఉపాధిని ప్రోత్సహించడంతో పాటు.. చేనేత రంగాన్ని మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. చేనేత కార్మికులు తయారు చేసే చీరలు, ఇతర ఉత్పత్తులు మధ్యవర్తుల ద్వారా కాకుండా నేరుగా వినియోగదారులకు చేరేలా ప్రభుత్వం ప్రత్యేక వ్యవస్థను రూపొందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. దీనివల్ల ఉత్పత్తుల విక్రయ విలువలో 10 నుంచి 60 శాతం వరకు నేరుగా నేతన్నలకే అందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రాబోయే ఐదు నుంచి ఆరు నెలల్లో చేనేత ఉత్పత్తులను ఆన్‌లైన్ వేదికల ద్వారా ప్రపంచ మార్కెట్‌కు అనుసంధానం చేసే విధానాన్ని అమలు చేయడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం వినియోగదారులు దుకాణాలకు వెళ్లి కొనుగోలు చేసే పరిస్థితి నుంచి, భవిష్యత్తులో ప్రపంచంలోని ఎక్కడి నుంచైనా చేనేత ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో వీక్షించి కొనుగోలు చేసే అవకాశం కల్పిస్తామని తెలిపారు.



ప్రపంచ వస్త్ర మార్కెట్‌లో చేనేత ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందని, ఆంధ్రప్రదేశ్‌లో చేనేత మార్కెట్ ప్రతి సంవత్సరం రూ.500 నుంచి రూ.600 కోట్ల మేర విస్తరిస్తోందన్నారు. మార్కెట్ పెరుగుతున్నప్పటికీ చేనేత కళాకారుల ఆదాయం ఆశించిన స్థాయిలో లేకపోవడం వ్యవస్థలోని లోపాలకు నిదర్శనమని, వాటిని సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.మారుతున్న మార్కెట్ అవసరాలకు అనుగుణంగా చేనేత కళాకారులు కూడా మార్కెటింగ్, ప్యాకేజింగ్, బ్రాండింగ్ వంటి అంశాల్లో నైపుణ్యం పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉత్పత్తి చేయడం మాత్రమే కాకుండా, మార్కెట్‌ను అర్థం చేసుకుని వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులను తీర్చిదిద్దితే చేనేత రంగం మరింత అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ సూచించారు. అలాగే ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం కోసం పలు పథకాలు అమలు చేస్తూ వారికి అన్ని విధాలా అండగా నిలుస్తోందని తెలిపారు. చేనేత కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వివిధ ప్రోత్సాహక రుణాలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. నేతన్న సేవలో..“ పథకం కింద జిల్లాలో 10,651 మంది చేనేత కార్మికుల దరఖాస్తులను ఆమోదం కోసం పంపినట్లు కలెక్టర్ తెలిపారు. వీరిలో 8,713 మంది అర్హులుగా గుర్తించబడగా, వారికి రూ.21.78 కోట్ల మేర ఆర్థిక సహాయం అందించనున్నట్లు చెప్పారు. చేనేత రంగంలో పనిచేసే ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.చేనేత సహకార సంఘాల పునరుద్ధరణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో సహకార వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగంగా జిల్లాలో ఇప్పటికే ఐదు కొత్త చేనేత సహకార సంఘాలు నమోదు చేసినట్లు తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోంది. జిల్లాలో 9,247 మంది చేనేత కార్మికులకు ప్రతి నెల రూ.4,000 చొప్పున పెన్షన్ అందిస్తోంది. అలాగే ముద్ర రుణ పథకం కింద 202526లో 368 మంది లబ్ధిదారులకు రూ.475.62 లక్షలు, 202627లో జూలై 31 నాటికి 26 మంది చేనేత కార్మికులకు రూ.34.40 లక్షల రుణాలు మంజూరు చేసి ఆర్థిక చేయూత అందించింది.చేనేత, పవర్‌లూమ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం 200 యూనిట్ల వరకు చేనేత కార్మికులకు, 500 యూనిట్ల వరకు పవర్‌లూమ్ కార్మికులకు ఉచిత విద్యుత్ సబ్సిడీ అమలు చేస్తోందని చెప్పారు. జిల్లాలో 7,824 మంది చేనేత కార్మికులు, 122 మంది పవర్‌లూమ్ కార్మికులను ఈ పథకానికి గుర్తించి, జూలై 31, 2026 నుంచి ఉచిత విద్యుత్ సౌకర్యం అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా పలువురు చేనేత కారులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. అనంతరం జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని.. చీరాల నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించడం జరిగింది.జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని.. స్థానిక విసి హాలులో ఏర్పాటు చేసిన ఆప్కో చేనేత ఉత్పత్తుల ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వారు ఉత్పత్తి చేసి, అమ్మకానికి సిద్ధంగా ఉన్న పలురకాల సంప్రదాయ నూలు, పట్టు వస్త్రాలు ఉత్పత్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించి అభినందించారు. అంతకు ముందు జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని.. జిల్లా చేనేత జౌలు శాఖ ఆధ్వర్యంలో.. నగరంలోని విశ్వేశ్వరయ్య సర్కిల్ నుండి.. మహావీర్ సర్కిల్ మీదుగా కలెక్టరేట్ వరకు.. చేనేత సంఘాల నాయకులు, చేనేత కార్మికులు.. సంప్రదాయ చేనేత వృత్తిని ప్రోత్సహిస్తూ.. ఆ రంగాన్ని బలోపేతం చేయాలని ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు అహ్మద్ మోహిద్దీన్, చేనేత జౌళి శాఖ డెవలప్మెంట్ ఆఫీసర్ సత్యంబాబు, అసిస్టెంట్ డెవలప్మెంట్ ఆఫీసర్ సివి శేషగిరిరావు, జాతీయ చేనేత ఐక్యవేదిక నాయకులు అవ్వారు మల్లికార్జున, తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం కడప నగర శాఖ అధ్యక్షులు కళ్యా సుధాకర్, ప్రధాన కార్యదర్శి పల్లా నరసింహారావు, ఉపాధ్యక్షుడు చౌదం సూరిబాబు, కోశాధికారి టేకూరు సుదర్శన్, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.





## చంద్రన్న చికిత్స ద్వారా అందరికీ ఆరోగ్యముడాక్టర్ జి. రాజేష్ కుమార్ వైద్యాధికారి



**బద్వేల్ ఆగస్ట్ 7 (నంది పత్రిక ):**బద్వేల్ మండలం తొట్టిగారి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తిరువెంగలాపురం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం లో, చంద్రన్న చికిత్స వాహనం లో డాక్టర్ జి.రాజేష్ కుమార్ వైద్యాధికారి తొట్టిగారిపల్లె బద్వేల్ వారు మాట్లాడుతూ, ఈ 104 వాహనం ద్వారా సంక్రమణ, అసంక్రమణ వ్యాధులు,మాతా, శిశు సంరక్షణ మొదలగు ఆరోగ్య కార్యక్రమంలో అన్నీ కూడా సంపూర్ణంగా ఇవ్వబడునని పేర్కొనడమైనది, అదేవిధంగా గ్రామాల నందు పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకొని ,వ్యక్తిగత పరిశుభ్రత పాటించి, దోమల ద్వారా వచ్చు అంటువ్యాధులను నివారణ చేసుకుని, లార్వాను అభివృద్ధి లేకుండా నీటి నిల్వలను తొలగించి ,దోమల ద్వారా వచ్చు అంటువ్యాధులను నివారణ చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, అదేవిధంగా ప్రతి తల్లి కాన్పు అయినా వెంటనే గంటలోపు తల్లిపాలు తాపించాలని, తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను గురించి తల్లిదండ్రులకు పూర్తిగా అవగాహన కల్పించాలని,రాష్ట్రీయ బాలుల కార్యక్రమంలో ప్రతి పాఠశాల నందు ప్రతి విద్యార్థినీ, విద్యార్థులను స్క్రీనింగ్ చేసి ఏదైనా లోపం ఉన్నట్లయితే గుర్తించి ఆసుపత్రులకు రిఫరల్ చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని తెలిపారు. రాజేష్ కుమార్ విలేజ్ హెల్త్ క్లినిక్ లో మందులను పరిశీలించి సిబ్బందికి పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం తిరువెంగల పురం అప్పర్ ప్రైమరి స్కూల్లో నందు విద్యార్థులకు స్క్రీనింగ్ , ఫ్రైడే డ్రైడే సందర్భంగా ఇంటిలోని అశుభ్రతమైనటువంటి టైర్లు, నీటి నిల్వ ఉన్నటువంటి డ్రమ్ములను పరిశీలించడమైనది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య ,బద్వేల్ సబ్మిట్ ఆఫీసర్ బ్రహ్మాజీ, హెల్త్ సూపర్వైజర్ సులోచన, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హర్షిత, ఏఎన్ఎం మహాలక్ష్మి, కార్యకర్తలు పాల్గొనడం అయినది.



## దేవుడి దగ్గరికి దారి ఇప్పించండి... గొడ్లవీడు గ్రామ మాలలు

### గ్రామస్తులకు అండగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు జక్కుల కిరణ్



**బ్రహ్మంగారిమఠం, ఆగస్ట్7 (నంది పత్రిక)** కడప జిల్లా,మైదుకూరు నియోజకవర్గం, బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోగల గొడ్లవీడు గ్రామంలో మాల కులానికి చెందిన సుమారు 100 కుటుంబాలు నివాసం ఉంటున్నారు.వీరు తమ పూర్వీకుల కాలం నుంచి కూడా హిందువులు గానే జీవిస్తున్నారు.అయితే అదే గ్రామంలో పురాతనమైన వేణుగోపాల స్వామి దేవాలయం కలదు.సదరు దేవాలయానికి గ్రామంలోని 100 కుటుంబాలకు చెందిన మాలలు అందరూ వెళ్ళుటకు పూర్వం నుండి కూడా దారి లేకపోవడంతో వేణుగోపాలస్వామి కి చెందిన దేవుడి మాన్యం 12 ఎకరాలు ఉండగా ఆ పొలం గట్ల వెంబడి వెళ్లేవారు.కానీ ప్రస్తుతం అదే గ్రామానికి చెందిన అగ్రకులస్తులు సదరు దేవుడు మాన్యానికి కంచ ఏర్పాటు చేసి గ్రామంలోని మాలలందరిని వేణుగోపాల స్వామిగుడి దగ్గరకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారు.అందుకు గ్రామంలోని మాలలు అందరూ మాకు ఒక వైపు దేవాలయంకు దారి వదిలి కంచె ఏర్పాటు చేయమని అడగగా మీ మాలలకు వేణుగోపాలస్వామికి సంబంధం ఏంటి మీరు దేవాలయానికి రావద్దు,మీకు దారి వదిలే ప్రసక్తే లేదు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ బెదిరిస్తున్నారు. సదరు సమస్య విషయమై గ్రామస్తులు మాల మహానాడు కడప జిల్లా అధ్యక్షులు జక్కుల కిరణ్ ను సంప్రదించగా గ్రామానికి చెందిన మాలలకు న్యాయం చేయాలన్న రాష్ట్ర అధ్యక్షులు నల్లి రాజేష్ ఆ దేశాల మేరకు బ్రహ్మంగారిమఠం మండల తాసిల్దార్ గారిని కలిసి జిల్లా అధ్యక్షుడు జక్కుల కిరణ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు అర్జీ ఇవ్వడం జరిగినది. తాసిల్దార్ గారు స్పందిస్తూ దేవుడి మన్యానికి కంచె ఏర్పాటు చేసే అధికారం ఎవరికి లేదు, విచారణ జరిపి,దారి ఇప్పించి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాల మహానాడు బ్రహ్మంగారిమఠం మండల అధ్యక్షులు బాల గురయ్యా,కాశి నాయన మండలాధ్యక్షుడు యోహాను, బద్వేల్ సహాయ కార్యదర్శి మనోహర్,రవి, మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

## డిఎస్సీ 2025 స్కామ్‌పై సీబీఐ విచారణ చేపట్టాలి

## నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

### విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేసే వరకు ఉద్యమం ఆగదు

### మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ బాషా, సీఈసీ సభ్యుడు కె. సురేష్ బాబు, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి...



**కడప, ఆగస్టు 7:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు ‘ాూా +వఅ్గ ఔాూ= పేరుతో నిర్వహిస్తున్న రెండో రోజు రిలే నిరాహార దీక్షలు శుక్రవారం కడప నగరంలోని దిశా పోలీస్ స్టేషన్ సమీపంలోని దీక్షా శిబిరంలో కొనసాగాయి. ఈ దీక్షల్లో జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు గురు సాయి దత్త, నగర విద్యార్థి విభాగం అధ్యక్షుడు శివారెడ్డి, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు కంచుపాటి బాబు, ఎస్టీ సెల్ నగర అధ్యక్షుడు నాగేంద్ర ప్రసాద్, సోషల్ మీడియా నగర అధ్యక్షుడు నిశాంత్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో నిర్వహించిన ఖాజ-2025 నియామక ప్రక్రియలో చోటుచేసుకున్న అక్రమాలు, ప్రశ్నాపత్రాల లీకేజీ ఆరోపణలపై సమగ్ర సీబీఐ విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని కోరారు. -2025 స్కామ్‌పై పూర్తి స్థాయి సీబీఐ విచారణ జరిగి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేసే వరకు ఈ ఉద్యమం ఒక్క అడుగు కూడా వెనక్కి తగ్గదని వారు స్పష్టం చేశారు. నిరుద్యోగ యువత భవిష్యత్తుతో చెలగాటమాడిన ప్రభుత్వాన్ని ప్రజల ముందే నిలదీస్తామని హెచ్చరించారు.విద్యార్థులు, నిరుద్యోగులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, అలాగే ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతిని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని, ఉద్యోగాల భర్తీ విషయంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించిందని విమర్శించారు. నియామక ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించి అర్హులైన నిరుద్యోగులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.నిరుద్యోగ యువత హక్కుల సాధన కోసం ప్రారంభించిన ఈ ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతం అవుతుందని, ప్రభుత్వం స్పందించి న్యాయం చేసే వరకు పోరాటం నిరంతరంగా కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ బాషా, సీఈసీ సభ్యుడు కె. సురేష్ బాబు, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, ఎస్ఈసీ సభ్యులు మాసీమ్ బాబు తదితర ముఖ్య నాయకులు సందర్శించి దీక్షలో పాల్గొన్న వారికి సంఘీభావం తెలిపారు. నిరుద్యోగ యువత న్యాయమైన డిమాండ్ల సాధనకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువత, నిరుద్యోగులు, పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు,విద్యార్థి, ఎస్సీ, ఎస్టీ, సోషల్ మీడియా విభాగాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోర్ల గుట్ట హెచ్ కొట్టాలలో లో డోన్ ఎంఎల్ఎ కోట్ల టిడిపి 2 ఏళ్ల పాలన కార్యక్రమం.



**బేతంచెర్ల ఆగస్టు 7 ( నంది పత్రిక ).** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న “2 ఏళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి ఇంటింటికి తెలుగుదేశం“ కార్యక్రమంలో భాగంగా 11వ రోజు బేతంచర్ల మండలంలోని గోర్లగుట్టమరియు హెచ్. కొట్టాల గ్రామాలలో గౌరవ డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి శుక్రవారం ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య, గోర్ల గుట్ట టిడిపి నాయకులు మద్ది రెడ్డి, రమణయ్య తదితర టిడిపి నాయకులు, కార్య కర్తలుఅధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చోటుబిబి ప్రతి ఇంటికీ చేరుతున్న ప్రజా నాయకుడు.

### ఎంఎల్ఎ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి...



**బేతంచెర్ల ఆగస్టు 7 ( నంది పత్రిక ).** 12వ రోజు బేతంచెర్ల పట్టణంలోనీ 14వ వార్డులో “ఇంటింటికి తెలుగుదేశం“ కార్యక్రమంలో శుక్రవారం డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ చేపట్టిన “2 ఏళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి ఇంటింటికి తెలుగుదేశం“ కార్యక్రమం 12వ రోజు బేతంచెర్ల పట్టణంలోని 14వ వార్డు పరిధిలోని వడ్డేపేట, బేగరిపేట, దుర్గపేట ప్రాంతాల్లో ప్రజల విశేష ఆదరణ మధ్య విజయవంతంగా సాగింది. ఈ సందర్భంగా గౌరవ డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా కలుసుకుని, వారి వారి సమస్యలు తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలను వివరించి, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి బేతంచెర్ల మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య, టిడిపి పట్టణ అధ్యక్షులు బుగ్గన ప్రసన్నలక్ష్మి టిడిపి నాయకులు భీమేశ్వర రెడ్డి,బిజెపి జిల్లాకార్యదర్శి నాగ మోహన్ రెడ్డి,మేకల నాగరాజు, పి. రూబెన్, టిడిపి నాయకులు, కార్యకర్త లు, అధిక సంఖ్యలో మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాలి.

### నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి శారదా దేవి.

**తిరుపతి బ్యూరో చీఫ్ ఆగస్టు 7 నంది పత్రిక** పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీలో అధికారులు, సిబ్బంది మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి శారదా దేవి తెలిపారు. 167- తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో బి.ఎల్.ఓ.లు, సూపర్‌వైజర్‌లకు మరియు అడిషనల్ ఈ ఆర్ ఓ ఎస్& ఏ ఈ ఆర్ ఓ ఎస్ లకు డ్రాఫ్ట్ రోల్ తరువాత చేయు కార్యాచరణపై కచ్చపి ఆడిటోరియం లో శుక్రవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమం లో నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి శారదా దేవి మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని తెలిపారు.ముసాయిదాకు ముందు కాలంలో చేసిన పనుల గురించి వివరించారు. ముసాయిదాకు ముందు కాలంలో, 2025 తుది ఓటర్ల జాబితాలోని ఓటర్లను 2002 ఓటర్ల జాబితాతో మ్యాప్ చేయడం జరిగిందని తెలిపారు. మ్యాపింగ్ కాని మరియు తార్కిక వ్యత్యాసాల వర్గం కిందకు వచ్చే ఓటర్ల విచారణల కోసం వేర్వేరు షెడ్యూల్ తేదీలను నిర్ణయించామని తెలిపారు. నోటీసులను జారీ చేయడం, ఓటర్ల వ్యక్తిగత హాజరు కోసం విచారణలను షెడ్యూల్ చేయడం మరియు అవసరమైన పత్రాలను అందించడం గురించి వివరించారు. ఓటర్ల విచారణ, హాజరు నమోదు, పత్రాలను అప్‌లోడ్ చేయడం వంటి అంశాలపై దీూాలకు శిక్షణ ఇచ్చారు. ఓటర్ల నాణ్యతను తనిఖీ చేయడం మరియు అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రతి ఓటరుకు మంచి నాణ్యత గల ఫోటోను సమర్పించడం. పలు సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమం లో అడిషనల్ ఏఈఆర్వో లు అమరయ్య, సురేష్ బాబు, శ్యాంసుందర్, ఈడిటి సుధాకర్ నాయక్, ఏఈఆర్వో లు, బి.ఎల్.ఓ లు పాల్గొన్నారు.



## మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

### - సిపిఐ( ఎంల్ )పార్టీ. జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు




**కొత్తపల్లి – నంది పత్రిక. :** కొత్తపల్లి మండలాన్ని కరువు మండలం ప్రకటించాలని సిపిఐ( ఎంల్ )పార్టీ. జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు ఐసా రాష్ట్ర కార్యదర్శి సామి దాసు నాగార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్రవారం లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో కొత్తపల్లి మండలం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, డిప్యూటీ తాసిల్దార్ అరుణ కి వినతిపత్రం అందజేశారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో 2026 ఖరీఫ్ సీజన్లో జూన్ మాసంలో 25%. వర్షం నమోదయిందని ఆ వర్షాలకి రైతులు మొక్కజొన్న పత్తి మినుము సోయాబీన్ తదితర పంటలు వేశారన్నారు జూన్ జూలై మాసం మొత్తం కలిపి. 40% కూడా వర్షం నమోదు కాలేదని వర్షం లేకపోవడంతో రైతుల పంటలు ఎండిపోయి ట్రాక్టర్లతో దున్నేశారు మొక్కజొన్న పంటను మేకలకు గొర్రెలకు ఉదయడం జరిగిందన్నారు రైతులు, కౌలు రైతులు విత్తనాలు ఎరువులు వ్యవసాయ ఖర్చులు ఎకరాకు 40.000 పైనే బ్యాంకు ప్రైవేట్ అప్పులు తీసుకొచ్చి పంటలు సాగుచేసిన చేతికి రాకపోవడంతో రైతులు దిక్కు పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పంటలు పూర్తిగా నష్టపోయిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి అచ్చం నాయుడు స్పందించకపోవడం రైతుల పట్ల ఎంత మాత్రం ప్రేమ ఉందో అర్థం అవుతుందిన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రైతుల నష్టాల దృష్టిలో ఉంచుకొని కొత్తపల్లి మండలాన్ని కరువు మండలం ప్రకటించాలని రైతులకు కౌలు రైతులకు ఎకరాకు 40000 నష్టపరిహారం ఇవ్వాలని ప్రతి రైతుకు బ్యాంకుల ద్వారా రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని రబీ సీజన్లో రైతులు పంటలు వేసుకోవడానికి అన్ని రకాల విత్తనాలను పూర్తి సబ్సిడీతో ఇవ్వాలని 60 సంవత్సరాలు దాటిన ప్రతి రైతుకు నెలకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని , కొత్తపల్లి మండలంలో ఉన్న ఎత్తిపోతల పథకాలకు తక్షణమే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే కాలంలో సిపిఐ( ఎంల్ )రేషన్ పార్టీ అఖిలభారత కిసాన్ మహాసభ ఆధ్వర్యంలో రైతులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘం నాయకులు వేణుగోపాల్ రెడ్డి నందికుంట శివారెడ్డి సింగరాజు పల్లె లక్ష్మన్న.బోయ రాములు పెద్ద రాముడు ఐసా జిల్లా నాయకులు. వర్ధన్...సామిదాసుగారి.చిన్న. నాగార్జున నందికొట్కూరు మండల కార్యదర్శి కాటేపోగు స్వామన్న. పగిడాల మండల కార్యదర్శి గుంపుల త్యాగరాజు పాములపాడు మండల నాయకులు పిక్కిలి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలను పరిష్కరించాలి

### - మండల కార్యదర్శి కేత్ం వెంకట్ శివుడు యాదవ్



**కొత్తపల్లి – నంది పత్రిక :** ప్రజా సమస్యలు పరిష్క రించాలని మండల కార్యదర్శి కేత్ం వెంకట్ శివుడు యాదవ్ డిమాండ్ చేశారు శుక్రవారం స్థానిక కొత్తపల్లిలో పాదయాత్ర చలో ఢిల్లీ పోస్టర్స్ విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆగస్టు 6 నుండి 15 వరకు ఇంటింటికి గడపగడపకు సిపిఐ పాదయాత్రను జయప్రదం చేయాలనీ సిపిఐ కొత్తపల్లి మండల కార్యదర్శి కేత్ం వెంకట్ శివుడు యాదవ్ ఏఐటీసీ కార్యదర్శి తలారి భీమ లింగం, పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు బాలకృష్ణ, లింగమయ్య, అంజి,గోవిందు, వెంకటేశ్వర్లు, వెంకట లింగం,నరసింహులు, జయరాం, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## శిశువుకు తల్లిపాలే శ్రేష్టము..



**చాగలమర్రి ఆగస్టు 7 నంది పత్రిక** శిశువుకు తల్లిపాలే శ్రేష్టమని వైద్యులు తస్లీమా సుల్తానా అన్నారు. శుక్రవారం చిన్న వంగలి, కదిరిపురం తండా గ్రామంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు తస్లీమా సుల్తానా, ఆరోగ్య విస్తరణ సహాయకులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పుట్టిన శిశువుకు ముర్రు పాలు పట్టినట్లయితే పౌష్టికాహారంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అంగన్వాడి కేంద్రంలో పంపిణీ చేసే పౌష్టికాహారం మాత శిశు సంరక్షణకు ఎంతో ఆరోగ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో రాణి అంగన్వాడి టీచర్లు రాణి, కులయమ్మ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తో పాటు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రత- ఆరోగ్య భద్రత



**బద్వేల్,ఆగస్టు 7 (నంది పత్రిక)**పరిసరాలు శుభ్రంగా పెట్టుకోవడం వలన ఆరోగ్యం బాగుంటుందని సబ్ యూనిట్ అధికారి బ్రహ్మాజీ అన్నారు. బద్వేల్ పట్టణంలోని బావనారాయణ నగర్ లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ప్రతి ఇంటిని దర్శించి ఫీవర్, లార్వా, కరోనా సర్వే నిర్వహించి, సంపూర్ణ ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా బ్రహ్మాజీ మాట్లాడుతూ, డ్రైనేజీ కాలువలు గుర్తించి, నీరు నిల్వ లేకుండా చేస్తున్నామన్నారు. అప్డేట్, నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేస్తున్నామన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి త్రాగునీరు అందించే ట్యాంకులను శుభ్రం చేయిస్తున్నామన్నారు. ఫీవర్ వచ్చిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులకు పంపిస్తున్నామన్నారు. అవసరమైన చోట్ల మెడికల్ క్యాంపులను నిర్వహించి, ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. ఇప్పటివరకు కరోనా ఎక్కడ లేదన్నారు .వచ్చినా ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం ఉందన్నారు. భయపడవలసిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు వీరి జనార్దన్ రావు ,వెంకటసుబ్బయ్య, వైద్య సిబ్బంది సుబ్బనర్సమ్మ, కుమారి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.



## బాలాయ పల్లె పాఠశాల విద్యార్థులకు ఆర్.బి.ఎస్.కే (2.0) పరీక్షలు



**కాశినాయన, ఆగస్ట్ 7 (నంది పత్రిక ):** వైయస్సార్ కడప జిల్లా కాశినాయన మండలంలోని 0 నుండి 18 సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఆరోగ్య భరోసా కలిగించడమే ఆర్.బి.ఎస్.కే (2.0) రాష్ట్రీయ బాలస్వాస్థ్య కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని గొంటువారిపల్లె సచివాలయ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బి.నాగ శిరీష తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కాశినాయన మండలంలోని గొంటువారి పల్లె స్వర్ణ గ్రామ పరిధిలోని బాలాయపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో హెచ్.ఎం పల్లా.దస్తగిరి బాబు ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బి.నాగ శిరీష మాట్లాడుతూ... గతంలో కేవలం సాధారణ ఆరోగ్య పరీక్షలకే పరిమితమైన ఈ ఆర్.బి.ఎస్.కే ఈ సంవత్సరం ఆర్.బి.ఎస్.కే (2.0) తో మరింత విస్తరించినట్లు ఆమె తెలిపారు. ముఖ్యంగా ఈసారి హిమోగ్లోబిన్ శాతం, ఎత్తు, బరువులు,మధుమేహం, అధిక రక్తపోటు, థైరాయిడ్ గ్రంధి సమస్యలు, మూత్రపిండాల వ్యాధులు, పుట్టుకతో మూత్రనాళాల లోపాలను గుర్తించి వాటిని డిజిటలైజేషన్ చేస్తామన్నారు.ఈ పరీక్షలు నిర్వహించి లోపాలు గుర్తించి ముందే చికిత్స అందించడం ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. కావున విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యానికి బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బి.నాగ శిరీష, ఏ.ఎన్.ఎం లలితకుమారి,ఆశా కార్యకర్త మేరీ హేమలత,ఉపాధ్యాయులు పల్లా.దస్తగిరి బాబు, ఖాసీం వల్లి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

### కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ



**కర్నూల్ సిటీ నందిపత్రిక** కర్నూలు జిల్లా ఆదోని నియోజవర్గం బైచిగెరి గ్రామంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న “2 ఏళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం“ కార్యక్రమంలో భాగంగా కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ శుక్రవారం బైచిగెరి గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సుపరిపాలనకు నిదర్శనంగా నిలుస్తోందన్నారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, వృద్ధులు, సామాజికంగా వెనుకబడిన వర్గాలతో పాటు ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు చేరేలా ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమాన ప్రాధాన్యంతో ముందుకు తీసుకెళ్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరిచిందని ఆమె అన్నారు.ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని గుడిసె ఆది కృష్ణమ్మ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, పార్టీ నాయకులు బెస్త ఓంకార్, అంజి,రాజకుమార్, కాసిం, అశోక్ , శేఖర్, సాదిక్ వలి, బాబురావు, ఆంజనేయ, చిన్నస్వామి, వెంకటేష్, దేవేంద్ర,లక్ష్మన్న, ఉపేంద్ర, చంద్ర, ప్రభుదేవా, రమేష్ స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశంలో దోపిడి పాలన పోవాలి,,,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కె రామాంజనేయులు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా రెండవ రోజు కర్నూలు నగరంలో నంద్యాల చెక్పోస్ట్ నుండి ప్రారంభమైన పాదయాత్ర జోహార పురం రోడ్డు మారుతి నగర్ హౌసింగ్ బోర్డు కాలనీ ఇందిరమ్మ బిల్డింగులు నట్టు వరకు పాదయాత్ర సాగింది ఈ కార్యక్రమానికి సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె రామాంజనేయులు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం మాట్లాడుతూ నేడు దేశంలో రాష్ట్రంలో దోపిడీ పాలన సాగుతున్నదని ఈ పాలనను అంతం చేయాలి దోపిడీ పాలన పోవాలి మంచి పరిపాలన రావాలి మంచి పాలన రావాలి అంటే వామపక్ష భావజాలంతో ఉన్న పార్టీలు ఈ దేశంలో రాజ్యమేలాలని నేడు దేశంలో లీకుల ప్రభుత్వాలు రాజ్యమేలుతున్నాయని ఎక్కడ చూసినా విద్యార్థులు చదువుతున్న పేపర్లో లీకులు కావడం విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని వారన్నారు రాష్ట్రంలో మెగా డీఎస్సీ పేరుతో అర్హులైన డీఎస్సీ అభ్యర్థులకు కాకూడదు స్పోర్ట్స్ కోట కింద ఎవరికి పడితే వారికి డీఎస్సీ ఉద్యోగాలు ఇవ్వడం ఇది దొంగల పాలన కాకపోతే దీనిని ఏమంటారు అని వారు అన్నారు కర్నూలు నగరం అభివృద్ధి చేయకుండా ముగ్గురు ఎమ్మెల్యేలు ఈ నగరానికి ప్రాతిధ్య వహిస్తున్నారు కానీ ప్రజల సమస్యలు పరిష్కారం చేయడం లేదు త్రాగడానికి గుక్కెడునీళ్ల కోసం రోజుల తరబడి ఎదురు చూస్తున్నామంటే దీన్ని బట్టి అర్థమవుతుంది పాలకుల అభివృద్ధి ఎక్కడ పడితే అక్కడ విగ్రహాలు పెట్టడం ఇదే మా అభివృద్ధి అని చెప్పడం పాలకుల విధానం ఎవరైనా ఏదైనా అధికారపక్షాన్ని ప్రశ్నిస్తే ప్రెస్ మీట్ లు పెట్టుకొని అధికార పక్షం వారు ప్రతిపక్షం పైన ప్రతిపక్షం వారు అధికారపక్షం మీద తిట్టుకోవడం తప్ప అభివృద్ధి పైన ఏ ఒక్కరికి శ్రద్ధ లేదని వారు అన్నారు పాదయాత్ర చేస్తున్న సందర్భంగా వార్డులో డ్రైనేజీ కాలవల సమస్యలు సిమెంట్ రోడ్ల సమస్యలు అనేక ఉన్నాయని వాటిని పరిష్కరించేదానికోసం అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి లు మహేష్ డి శ్రీనివాసరావు ఎ ఐ టి యు సి నగర అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్ వెంకటేష్ నగర కార్యవర్గ సభ్యులు భద్ర కుమార్ నాగరాజు నల్లన్న బీసన్న కిట్టు అన్వర్ భాష మరియు నగర నాయకులు మల్లేష్ రాజశేఖర్ సుధాకర్ సుధాకర్ సులోచనమ్మ సుధాదేవి వెంకటేశ్వరమ్మ రైతు సంఘం మండల కార్యదర్శి రాముడు ప్రసాద్ అశోక్ బద్రి సుంకన్న కళాకర్ అఖిల్ మరియు మహిళలు పురుషులు ఈ పాదయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థుల ఫీజులు డిస్ప్లే చేయాలి

విద్యార్థుల పాఠశాల ఫీజుల వివరాలపై తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఫీజుల వివరాలను డిస్ప్లే చేయాలని విద్యాశాఖ ఆదేశించింది. పాఠశాల నోటీసు బోర్డు, వెబ్సైట్తో పాటు పాఠశాల విద్యాశాఖ పోర్టల్లోనూ పొందుపరచాలని స్పష్టం చేసింది. నిబంధనలు పాటించని పాఠశాలలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని.. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఫీజుల స్ట్రక్చర్ ప్రదర్శించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

## మెగా డీఎస్సీ పేరుతో దగా చేసిన ప్రభుత్వం :- శిరివెళ్ల మండల పంచాయతీరాజ్ ప్రెసిడెంట్ మెరువ చిన్న నరసింహారెడ్డి



**శిరివెళ్ల :(నంది పత్రిక)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను దగా చేసిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శిరివెళ్ల మండల పంచాయతీరాజ్ ప్రెసిడెంట్ మాజీ సర్పంచ్ మెరువ చిన్న నరసింహారెడ్డి పేర్కొన్నారు. జగనన్న ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బ్రీజేంద్రారెడ్డి పిలుపుమేరకు శిరివెళ్ల మండలం కామినేని పల్లె గ్రామంతో పాటు ఇతర గ్రామాల నుండి వైసీపీ శ్రేణులు మెరువ చిన్న నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో తరలివచ్చి రిలే నిరాహార దీక్ష శిబిరానికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మండల పంచాయతీరాజ్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని మెగా డీఎస్సీ తో ఉద్యోగాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మాట తప్పిందని నిరుద్యోగులను గాలికి వదిలేసి నిరుద్యోగ భృతి మరచి మెగా డీఎస్సీ పేరుతో అక్రమాలు చేసిందని అన్నారు. నిరుద్యోగులు డీఎస్సీ అభ్యర్థుల అవకాశవాదాన్ని ఆసరాగా చేసుకున్న ప్రభుత్వం పై సిబిఐ ఎంక్వైరీ చేయాలని యువకుల హర్షద్వానాల మధ్య డిమాండ్ చేశారు. నిరుద్యోగులు యువకులు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో నరసింహారెడ్డి వెంట తరలివచ్చి దీక్ష చేస్తున్న ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం పెద్ద సంఖ్యలో పాల్గొన్న శాంతి యుత ఆందోళనకారులకు సంఘీభావం ప్రకటించారు. నరసింహారెడ్డి గారికి సిరివెళ్లలో దీక్షా శిబిరం వద్ద పూలమాలలు వేస్తూ పార్టీ కండువా కప్పుతూ ఘనస్వాగతం పలకడం విశేషం.

## మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన వారిని అయోమయానికి గురి చేయడం మానుకోవాలి గుడిసె ఆది కృష్ణమ్మ




**కర్నూలు సిటీ నంది పత్రిక** వైసీపీ రోజుకో అంశాన్ని తెరపైకి తీసుకొచ్చి, పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నమే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్నారని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ విమర్శించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి. నాగరాజు యాదవ్లతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో అత్యంత పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహించి వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించారని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణ నుంచి నియామకాల వరకు ఎలాంటి వివాదాలకు తావులేకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుందని, ఎంపికైన అభ్యర్థులు ఇప్పటికే సుమారు తొమ్మిది నెలలుగా ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.అలాంటి సమయంలో ఉద్యోగాలు పొందిన యువతలో అనుమానాలు రేకెత్తించేలా జగన్ రెడ్డి నిరాధార ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమని ఆమె మండిపడ్డారు. పారదర్శకంగా నిర్వహించిన మెగా డీఎస్సీ ద్వారా సుమారు 16 వేల పోస్టులను భర్తీ చేసి, ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని గుర్తుచేశారు.ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల్లో ఎలాంటి సందేహాలు లేకపోయినా, వారి మనసుల్లో భయాందోళనలు, అయోమయం సృష్టించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ఉద్యోగాలు రావడం చూసి అసహనంతోనే జగన్ రెడ్డి రాజకీయ ఆరోపణలకు దిగుతున్నారని అన్నారు. మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన యువత కూటమి ప్రభుత్వంపై విశ్వాసంతో ఉన్నారని, అదే కొందరికి అసహనానికి కారణమైందని పేర్కొన్నారు. క్రీడాకోటా నియామకాల విషయంలో కూడా మొదట ఒక మాట, తర్వాత మరో మాట చెప్పడం జగన్ రెడ్డి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.రాజకీయాల కోసం నిరుద్యోగ యువత భవిష్యత్తుతో చెలగాటమాడొద్దు. స్వశక్తితో కష్టపడి ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను అయోమయానికి గురిచేయడం మానుకోవాలి. ప్రజలు ఇప్పటికే తమ తీర్పును స్పష్టంగా ఇచ్చారు. ఆ తీర్పును గౌరవించడం ప్రతి రాజకీయ నాయకుడి బాధ్యత“ అని గుడిసె ఆది కృష్ణమ్మ స్పష్టం చేశారు.మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, వారి ఉద్యోగాలకు కూటమి ప్రభుత్వం పూర్తి భరోసాగా నిలుస్తుందని ఆమె హామీ ఇచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ధరూర్ జేమ్స్, ఎల్.వి. ప్రసాద్, పోతురాజు రవికుమార్, సత్రం రామకృష్ణుడు, కురువ ఎల్లప్ప, పేరపోగు రాజు, హనుమంతరావు చౌదరి, రామకృష్ణ, సయ్యద్ బాష తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలి విజయవాడ దీక్ష శిబిరంపై దాడిని ఖండించిన పోతిరెడ్డి నాగార్జున రెడ్డి



**పోరుమామిళ్ల, ఆగస్టు 7 (నంది పత్రిక )**రాష్ట్రంలో డీఎస్సీ నియామకాలలో జరిగినట్లు ఆరోపిస్తున్న అవకతవకలపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)తో సమగ్ర విచారణ చేపట్టాలని మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. అలాగే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన పదవికి రాజీనామా చేయాలని కోరారు. డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో నిరాహార దీక్షలు నిర్వహిస్తోందని తెలిపారు. ఈ క్రమంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో మాజీ మంత్రి మల్లాది విష్ణు చేపట్టిన నిరాహార దీక్ష శిబిరంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు.స్థానిక ఎమ్మెల్యే బోండా ఉమా తన అనుచరులతో కలిసి దీక్ష శిబిరంపై దాడి చేసి, కోడిగుడ్లు, రాళ్లతో దాడి చేయడం వల్ల మల్లాది విష్ణుతో పాటు పలువురు కార్యకర్తలు గాయపడినట్లు ఆరోపించారు. ఈ ఘటనకు ముందు దాడి జరిగే అవకాశం ఉందని పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికీ తగిన భద్రతా చర్యలు తీసుకోలేదని విమర్శించారు. పోలీసుల సమక్షంలోనే దౌర్జన్యాలు చోటుచేసుకోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు.ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై కేసులు నమోదు చేయడం, విమర్శించే గొంతులను అణచివేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అన్యాయంగా కేసులు నమోదు చేస్తున్న తీరుపై న్యాయస్థానాలు కూడా పలుమార్లు ప్రశ్నించినా పోలీసుల వైఖరిలో మార్పు కనిపించడం లేదని అన్నారు.మాచర్ల, పొన్నూరు, రేపల్లె, అనంతపురం, తాడిపత్రి, వేమూరు తదితర ప్రాంతాల్లో కూడా నిరాహార దీక్ష శిబిరాలపై దాడులు జరిగాయని ఆరోపిస్తూ, ఈ ఘటనలన్నింటిపై పోలీసులు నిష్పక్షపాతంగా కేసులు నమోదు చేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోతిరెడ్డి నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు.

## యశ్వంతపూర్ వెళ్తున్న ఎక్స్ప్రెస్ రైలుకు తప్పిన ముప్పు

బీదర్ నుంచి యశ్వంతపూర్ వెళ్తున్న ఎక్స్ప్రెస్ రైలుకు పెను ప్రమాదం తప్పింది. శుక్రవారం జహీరాబాద్ రైల్వే స్టేషన్కు సమీపిస్తున్న సమయంలో రైలు ఇంజన్ వెనుకాలే ఉన్న ఏసీ బోగీ నుంచి దట్టమైన పొగలు వచ్చాయి. దీన్ని గమనించిన రైల్వే అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. ఎలాంటి ప్రమాదం జరగకుండా రైలును వెంటనే స్టేషన్లో నిలిపివేశారు. రైల్వే సాంకేతిక సిబ్బంది ఏసీ బోగీని పరిశీలించారు. ఆ బోగీలోని బ్యాటరీలో తలెత్తిన సాంకేతిక లోపం వల్లే పొగలు వచ్చినట్లు గుర్తించారు. అనంతరం సిబ్బంది త్వరితగతిన ఆ లోపాన్ని సరిచేసి మరమ్మతులు పూర్తి చేశారు. సమస్య తొలగిపోవడంతో రైలు తిరిగి యశ్వంతపూర్ వైపు సురక్షితంగా బయలుదేరింది. ఈ ఘటనతో రైలు కాస్త ఆలస్యంగా బయలుదేరింది. అధికారుల సమయస్ఫూర్తితో పెద్ద ముప్పు తప్పడంతో ప్రయాణికులందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఇటీవల కాలంలో రైళ్లలో చోటుచేసుకుంటున్న అగ్నిప్రమాదాలు ప్రయాణికులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఇలాంటి ఘటనలు జరగకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని రైల్వే అధికారులను కోరుతున్నారు.

# రెండేళ్ల కార్మికుల నిరీక్షణకు తెర

**రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న సబ్బులు, ఆయిల్‌ల పంపిణీ**

**1,055 మంది కార్మికుల సంక్షేమానికి రూ.72 లక్షల వ్యయం**

**ఏడాదిగా పెండింగ్‌లో ఉన్న వేతన ఖాతాలను యాక్సిస్ బ్యాంకుకు మార్పు**

**ప్రమాద బీమా సౌకర్యానికి అర్హత పొందనున్న వేలాది ఉద్యోగులు**

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగర ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని, వారి సంక్షేమానికి నగరపాలక సంస్థ అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. గత రెండేళ్లుగా వ్యక్తిగత పరిశుభ్రత సామగ్రి కోసం పారిశుద్ధ్య కార్మికులు ఎదురుచూస్తున్న నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడిందన్నారు. శుక్రవారం సి. క్యాంపులోని 9వ శానిటేషన్ డివిజన్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు సబ్బులు, ఆయిల్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర అత్యంత కీలకమైందని, వారి ఆరోగ్య భద్రత కూడా నగరపాలక సంస్థకు అంతే కీలకమన్నారు. గత రెండేళ్లుగా కార్మికులకు అందాల్సిన సబ్బులు, ఆయిల్, రెయిన్‌కోట్లు, గ్లౌజులు, ఏప్రాన్లు, యూనిఫాంలు, టవల్స్, చెప్పులు, చీరలు పంపిణీ పెండింగ్‌లో ఉన్న విషయం తన దృష్టికి వచ్చిన వెంటనే వాటిని అందించేందుకు అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఇప్పటికే సబ్బులు, ఆయిల్ మినహా మిగిలిన అన్ని సంక్షేమ సామగ్రిని కార్మికులకు పంపిణీ చేశామని, ప్రస్తుతం సబ్బులు, ఆయిల్‌ల పంపిణీతో రెండేళ్ల పెండింగ్‌కు పూర్తిగా తెరపడిందన్నారు. ఇందుకోసం గత రెండేళ్ల కాలానికి సంబంధించిన సబ్బులు, ఆయిల్‌ల కొనుగోలుకు రూ.72 లక్షలు వ్యయం చేసినట్లు తెలిపారు. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వ్యక్తిగత పరిశుభ్రత కిట్లను కూడా త్వరలోనే అందజేయనున్నట్లు వెల్లడించారు. అదనంగా కార్మికుల పనితీరు మరింత సమర్థవంతంగా ఉండేలా సుమారు రూ.1.50 కోట్లు వ్యయంతో 4 వేల చెత్త బిన్లు, 88 వీల్‌బారోలు, బొంగు రేకులు, సలికలు, పారలు తదితర పారిశుద్ధ్య పనిముట్లను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు కమిషనర్ తెలిపారు. మరోవైపు విధి నిర్వహణలో ఉన్న సమయంలో ఉద్యోగులు ప్రమాదాలకు గురైన పక్షంలో వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో యాక్సిస్ బ్యాంకు ద్వారా లభించే ప్రమాద బీమా ప్రయోజనాలను వేలాదిమంది రెగ్యులర్, ఆప్కాస్ ఉద్యోగులు పొందేలా, ఏడాదికాలంగా పెండింగ్‌లో ఉన్న వేతన ఖాతాల మార్పు ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు. ఆప్కాస్ ఉద్యోగులతో పాటు నగరపాలక సంస్థలో పనిచేస్తున్న అర్హులైన ఉద్యోగులందరి వేతన ఖాతాలను యాక్సిస్ బ్యాంకుకు మార్చినట్లు పేర్కొన్నారు. తద్వారా యాక్సిస్ బ్యాంకు ద్వారా వేతనం పొందుతున్న ఉద్యోగి ప్రమాదవశాత్తు మరణించిన పక్షంలో రెగ్యులర్ ఉద్యోగి కుటుంబానికి రూ.1 కోటి, ఆప్కాస్ ఉద్యోగి కుటుంబానికి రూ.20 లక్షల ప్రమాద బీమా



వర్తిస్తుందని తెలిపారు. సాధారణ మరణం సంభవించిన పక్షంలో రెగ్యులర్ ఉద్యోగి కుటుంబానికి రూ.20 లక్షలు, ఆప్కాస్ ఉద్యోగి కుటుంబానికి రూ.2 లక్షల బీమా సౌకర్యం లభిస్తుందన్నారు. అదనంగా ఏడాదికి రూ.2,499 ప్రీమియం చెల్లించడం ద్వారా రూ.3 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు ప్రమాద బీమా పొందే అవకాశం ఉందని, అలాగే ఏడాదికి రూ.6,000 ప్రీమియం చెల్లిస్తే కుటుంబ సభ్యులందరికీ రూ.3 లక్షల వరకు వైద్య చికిత్స సదుపాయం లభిస్తుందని వివరించారు. కాగా అంతకన్నాముందు కొండారెడ్డి బురుజు ఉద్యానవనం, జిల్లా పరిషత్ కార్యాలయం, మారుతి నగర్, తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్ రమేష్‌బాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఇంతియాజ్ హత్యను తీవ్రంగా ఖండించిన జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి పి.నాగరాజు యాదవ్

**కర్నూల్ సిటీ నంది పత్రిక** శుక్రవారం ఉదయం తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఇంతియాజ్ ని ప్రత్యర్థులు హత్య చేయడాన్ని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పి. నాగరాజు యాదవ్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం, కర్నూలులో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కర్నూలు నగర పార్టీ అధ్యక్షులు కొరకంచి రవికుమార్, హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీ ఖాన్, కర్నూలు పార్లమెంట్ తెలుగుయువత అధ్యక్షులు ఎస్. అబ్బాస్, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ ముంతాజ్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కర్నూలు నగరంలో భయాందోళనలు సృష్టించి శాంతిభద్రతలను దెబ్బతీయాలనే ఉద్దేశంతో ప్రత్యర్థులు కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇంతియాజ్ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన నాయకుడని, గతంలో స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేసి అనంతరం తెలుగుదేశం పార్టీలో చేరి ప్రజాసేవలో చురుకుగా పనిచేశారని తెలిపారు. హంద్రీ పరివాహక ప్రాంతంలో జరిగిన భూకబ్జాలు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై ఆయన ధైర్యంగా గళం విప్పి పోరాడారని గుర్తు చేశారు. గత రెండు నెలల క్రితమే మరో



టీడీపీ కార్యకర్తపై హత్యాయత్నం జరిగిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇప్పుడు ఇంతియాజ్ హత్య జరగడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ఘటన అనంతరం రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార ప్రాసెసింగ్ శాఖ మంత్రి గౌరవ టి.జి. భరత్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాగైనా రాజకీయ లబ్ధి పొందాలనే ఉద్దేశంతో ఇటువంటి కుట్రలకుపాల్పడుతున్నారని ఆరోపించారు. మంత్రి టి.జి. భరత్ నాయకత్వంలో కర్నూలు మేయర్ స్థానాన్ని ప్రజా మద్దతుతో కైవసం చేసుకుంటామనే విషయాన్ని జీర్ణించుకోలేక ప్రత్యర్థులు నగరంలో భయానక వాతావరణాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

ఈ హత్య వెనుక ఉన్న అసలు కుట్రదారులను గుర్తించి కఠినంగా శిక్షించాలని, కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి నిందితులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను డిమాండ్ చేశారు. కర్నూలును శాంతియుత నగరంగా కొనసాగించేందుకు పోలీసులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. కర్నూలు ఎప్పటినుంచో సామరస్యానికి, శాంతియుత సహజీవనానికి ప్రతీకగా నిలిచిందని, అలాంటి నగరంలో సామాజిక మాధ్యమాల్లో జరిగిన విభేదాలను కారణంగా చూపుతూ హత్యలకు పాల్పడటం అత్యంత దారుణమని పేర్కొన్నారు. మంత్రి టి.జి. భరత్ అన్ని వర్గాలు, అన్ని మతాల ప్రజలకు సమాన న్యాయం చేస్తూ కర్నూలు నగర అభివృద్ధినే లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు.

ప్రశాంతంగా ఉన్న కర్నూలును భయభ్రాంతులకు గురిచేసే ఇటువంటి దుశ్చర్యలను ప్రజలు ఎప్పటికీ సమర్థించరని, నేరస్తులను కఠినంగా శిక్షించి నగరంలో శాంతి భద్రతలను పరిరక్షించాలని ప్రభుత్వాన్ని మరియు పోలీసు శాఖను వారు కోరారు.

## దగా డీఎస్సీ పై ప్రజా పోరాటం రెండవ రోజు

**నంది పత్రిక ఆత్మకూరు..** డీఎస్సీ 2025 నియామకాల్లో జరిగిన అక్రమాలు, అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలని, రాజకీయ బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శ్రీశైలం నియోజకవర్గం



ఆత్మకూరు టౌన్ బస్ స్టాండ్ ఎదుట నేడు రెండవ రోజు రిలే నిరాహార దీక్ష కొనసాగింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు, శ్రీశైలం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి అధ్వర్యంలో, మహానంది మండలం యువత, నిరుద్యోగ, విద్యార్థి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ రిలే నిరాహార దీక్షలో పాల్గొనడం జరిగింది.

**డీఎస్సీ–2025 అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలి: శిల్పా చక్రపాణి రెడ్డి** నిరుద్యోగ యువత భవిష్యత్తుతో ఆడుకుంటున్న వారిని చట్టం ముందు నిలబెట్టేవరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదని శిల్పా చక్రపాణి రెడ్డి స్పష్టం చేశారు. డీఎస్సీ–2025 నియామకాల్లో చోటుచేసుకున్న అవకతవకలపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కష్టపడి చదివిన అభ్యర్థులకు న్యాయం జరిగేలా ఈ కుంభకోణంపై తక్షణమే సీబీఐ విచారణకు ఆదేశించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని పట్టుబట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గ నాయకులు శిల్పా భువనేశ్వర్ రెడ్డి మరియు మండల, పట్టణ అధ్యక్షులు,వైఎస్ఆర్ సీపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## తిమ్మాపురంలో వైభవంగా పీర్ల జార్తులు

### ఆకట్టుకున్న కోలాటం ప్రదర్శనలు

**మహానంది ఆగస్టు 07 (నంది పత్రిక):–** మహానంది మండలం తిమ్మాపురంలో పీర్ల జార్తులు వైభవంగా జరిగాయి. శుక్రవారం తెల్లవారుజామున మఖానాల్లో కొలువైన పీర్ల స్వాములకు గ్రామస్తులు పూజలు చేశారు. ముజావారులు స్వాములకు ఫాతేహాలు సమర్పించారు. అనంతరం



మౌలాలి, దస్తగిరి, ఇమామ్ ఖాసీం పీర్లను డప్పు వాయిద్యాలతో వీధుల గుండా ఊరేగించారు. హిందూ ముస్లింలు కలిసి పాల్గొన్న ఈ వేడుకలు గ్రామంలో మతసామరస్యానికి ప్రతీకగా నిలిచాయి. అంతకు ముందుగా గురువారం మహానంది మండలం గురువారం రాత్రి ఏర్పాటు చేసిన కోలాటం విశేషంగా ఆకట్టుకుంది. పీర్ల మఖానంలో కొలువైన పెద్ద మౌలాలి, చిన్న మౌలాలి, దస్తగిరి స్వాములకు ప్రజలు భక్తిశ్రద్ధలతో కాయ కర్పూరాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మైదుకూరుకు చెందిన అశోక్ బృందం వేసిన కోలాటం ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించారు.



## మెగా డీఎస్సీపై తప్పుడు ప్రచారాలను ఖండించిన కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా డీఎస్సీ నియామకాలపై జరుగుతున్న తప్పుడు ప్రచారం, నిరాధార ఆరోపణలను కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కర్నూలులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఐదేళ్ల పాలనలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా, పరిపాలనా పరంగా తీవ్రంగా వెనక్కి నెట్టిందని ఆయన విమర్శించారు. ఆ పరిస్థితులను గమనించిన రాష్ట్ర ప్రజలు, రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి మార్గంలో నడిపించగల నాయకుడు నారా చంద్రబాబు నాయుడు మాత్రమేననే విశ్వాసంతో గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ఘన విజయం అందించారని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంతో రాష్ట్రం వేగంగా అభివృద్ధి దిశగా పయనిస్తోందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు అనుగుణంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కూటమి ప్రభుత్వానికి రోజురోజుకూ పెరుగుతున్న ప్రజాదరణను తట్టుకోలేక వైఎస్ జగన్ రెడ్డి, కూటమి ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా డీఎస్సీ ద్వారా వేలాది మంది నిరుద్యోగ యువత ఉద్యోగాలు పొందారని చెప్పారు. ఉద్యోగ నియామకాలు జరిగి తొమ్మిది నెలలు గడిచిన తరువాత అక్రమాలు జరిగాయంటూ ప్రచారం చేయడం పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో కూడుకున్న చర్య అని అన్నారు. మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి కూటమి ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**కర్నూలు అభివృద్ధిని అడ్డుకునేందుకే వైసీపీ కుట్రలు సోమిశెట్టి వెంకటేశ్వర్లు** స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వానికి పెరుగుతున్న ప్రజాదరణను చూసి ప్రత్యర్థి పార్టీ హింసాత్మక రాజకీయాలకు పాల్పడుతోందని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఆరోపించారు. కర్నూలు నగరంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఇంతియాజ్ హత్యను ప్రస్తావిస్తూ, ఇది ప్రత్యర్థి పార్టీ రాజకీయ హింసలో భాగమేనని అన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, బాధిత కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ నాయకత్వంలో కర్నూలు నగరం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ అభివృద్ధిని జీర్ణించుకోలేని శక్తులే ఇటువంటి కుట్రలు, హింసాత్మక రాజకీయాలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. మంత్రి టి.జి. భరత్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటారని, వారి భద్రతకు, సంక్షేమానికి కట్టుబడి ఉంటారని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కర్నూలు నగర మేయర్ పదవిని మంత్రి టి.జి. భరత్ నాయకత్వంలో కూటమి కైవసం చేసుకోవడం ఖాయమని సోమిశెట్టి వెంకటేశ్వర్లు విశ్వాసం వ్యక్తం చేశారు.



## విద్యార్థినులు, మహిళలు శక్తి యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూల్ మహిళా పీఎస్ డీఎస్పీ ఎం. ఉపేంద్ర బాబు పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో శక్తి యాప్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా



శుక్రవారం కర్నూలు టౌన్ పరిధిలోని గవర్నమెంట్ టౌన్ మోడల్ హైస్కూల్లో విద్యార్థినులకు శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. కర్నూలు మహిళా పీఎస్ డి. మస్తాన్ వలి మాట్లాడుతూ...ఆపత్కాలంలో మహిళలు, విద్యార్థినులకు శక్తి యాప్ రక్షణగా నిలుస్తుందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో శక్తి వాట్సాప్ నంబర్ 79934 85111కు కాల్ లేదా మెసేజ్ చేసిన వెంటనే పోలీసులు స్పందించి అవసరమైన చర్యలు చేపడతారని చెప్పారు. ప్రతి మహిళ, విద్యార్థిని తమ మొబైల్‌లో శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. అలాగే ఎమర్జెన్సీ డయల్–112, మహిళల హెల్ప్‌లైన్–181, చైల్డ్ హెల్ప్‌లైన్–1098 ద్వారా కూడా ఫిర్యాదులు నమోదు చేయవచ్చని వివరించారు. ఈ సందర్భంగా మహిళల భద్రత, బాల్య వివాహాల నివారణ, వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులు, ప్రేమ పేరుతో మోసాలు, సైబర్ నేరాలు, సోషల్ మీడియా ప్రభావం, శక్తి యాప్ వినియోగం, శక్తి యస్ ఓ యస్ బటన్ ద్వారా ఫిర్యాదు చేసే విధానంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శక్తి టీం సభ్యులు హెడ్ కానిస్టేబుళ్లు ఎం. మహబూబ్ ఖాన్, సి. విజయభాస్కర్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , విద్యార్థినులు పాల్గొన్నారు.

## "మిస్ప" వృద్ధాశ్రమాన్ని తనిఖీ నిర్వహించిన డిజబుల్డ్ డిస్టిక్ డైరెక్టర్ ఫాతిమా.

**బేతంచెర్ల ఆగస్టు 7 ( నందిపత్రిక ).** బేతంచర్ల పట్టణం ఎంపిడిఓ ఆఫీస్ సమీపంలో ఉన్నటువంటి "మిస్ప" వృద్ధాశ్రమాన్ని వికలాంగుల సంక్షేమం ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాల డైరెక్టర్ ఎస్.ఫాతిమా బీ శుక్రవారం నాడు ఐసిడిఎస్ డోన్ సిడిపిఓ ఎస్. శంషాద్ బేగం ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ



సందర్భంగా" మిస్ప"వృద్ధాశ్రమం నిర్వాహకులు జకర్యా ను మరియు ఆశ్రయము పొందుతున్న వృద్ధులను కలుసుకొని,వారి స్థితిగతులను అడిగి తెలుసుకోవడం జరిగింది. దాదాపు 25 మంది వృద్ధులు వృద్ధ వికలాంగులు ఉన్నటు వంటి" మిస్ప" వృద్ధాశ్రమానికి దాతల సహకారంతో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు జక్కరియా తెలిపారు. వారానికి వేల రూపాయలలో ఖర్చు అవుతుందని,ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందించడానికి తమ వంతు కృషి చేయాలని ఆయన డైరెక్టర్ ఫాతిమాబీకి విన్నవించారు. స్పందించిన డైరెక్టర్ ఫాతిమాబీ మరియు ఐసిడిఎస్ సిడిపిఓ శంషాద్ బేగం మాట్లాడుతూ ప్రభుత్వం నుండి సాధ్యమైనంత త్వరలో "మిస్ప"వృద్ధాశ్రమ అభివృద్ధికి తమ వంతు సహకారం ప్రభుత్వం నుండి అందించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిజబుల్డ్ అధికారి సొలోమోన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధమ్మ,అరుణ, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ డిస్టిక్ ప్రెసిడెంట్ జి. షేబారాణి, తదితరులు పాల్గొన్నారు.

## జీపు జాతను జయప్రదం చేయండి..సిపిఐ

**బనగానపల్లె ఆగష్టు 7నందిపత్రిక** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా ఈనెల 13,14 తారీఖున బనగానపల్లె నియోజకవర్గం లో యాగంటి క్షేత్రం ముఖ ద్వారం పాతపాడు గ్రామం నుండి జీపు జాత మొదలై 14 న కొలిమిగుండ్ల మండలంలో సాయంత్రం బహిరంగ సభ జరుగుతుందని సిపిఐ



మండల కార్యదర్శి శివయ్య శుక్రవారం తెలిపారు. ఈ జాతకు రాష్ట్ర జిల్లా నాయకులు హాజరు అవుతున్నారని ఈ జాత ముఖ్య ఉద్దేశం బనగానపల్లె ప్రాంతంలో ఉన్నటువంటి పరిశ్రమల్లో స్థానిక యువతకు 75% నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలని బనగానపల్లె పట్టణాల్లో మరియు గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ఇల్లు లేని పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని తదితర డిమాండ్ల కోసం జాత నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమం లో మండల స్థాయి కార్యదర్శులు పాల్గొన్నారు. రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ లక్ష్యాల సాధనలో కార్యదర్శులే కీలకం

**ప్రభుత్వ కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యానికి తావివ్వొద్దు**

**ఈ-కేవైసీ, ఎంబీయూ, డిజిటల్ డోర్ నంబర్, నక్షా సర్వే వేగవంతం చేయాలి**

**నిర్దేశిత గడువులోపు ప్రజా ఫిర్యాదులు పరిష్కరించాలి**

**నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** ప్రభుత్వ లక్ష్యాల సాధనలో స్వర్ణ వార్డు కార్యాలయాల కార్యదర్శుల పాత్ర అత్యంత కీలకమని, ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో కూడిన సేవలు అందిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ సూచించారు. శుక్రవారం 51 నుంచి 57వ స్వర్ణ వార్డు కార్యాలయాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న గమవార్డు సచివాలయ సేవల (జీఎస్‌డబ్ల్యూఎస్) కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సకాలంలో అందేలా క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలని కార్యదర్శులకు ఆదేశించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఈ–కేవైసీ (ఈ కె వై సి ) ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు, తప్పనిసరి బయోమెట్రిక్ నవీకరణ (ఎంబీయూ), డిజిటల్ డోర్ నంబర్ నమోదులు, నక్షా సర్వే పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. డిజిటల్ డోర్ నంబర్, నక్షా సర్వేల ద్వారా నగరంలోని ప్రతి ఆస్తి వివరాలు ఖచ్చితంగా నమోదు కావడంతో పాటు ప్రభుత్వ సేవల నిర్వహణ మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా సాగుతుందని తెలిపారు. అనంతరం సేవా గడువు (ఎస్‌ఎల్‌ఏ) దాటిన ప్రజా దరఖాస్తులను సమీక్షించిన అదనపు కమిషనర్, పెండింగ్ దరఖాస్తులన్నింటినీ ప్రాధాన్యత ఆధారంగా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించి, ఎలాంటి పెండెన్సీ లేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కార్యదర్శులకు సూచించారు.



## డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది: బుట్టా రేణుక, డాక్టర్ అధిమూలపు సతీష్, బుట్టా ప్రతుల్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** డీఎస్సీ2025 నియామక ప్రక్రియలో చోటు చేసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాలను నిరసిస్తూ, నష్టపోయిన డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఉద్యమంలో భాగంగా ఆగస్టు 6 నుంచి 9 వరకు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు కోడుమూరులో కొనసాగాయి. ఈ దీక్షలకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక , కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ అధిమూలపు సతీష్ , రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ సంఘీభావం ప్రకటించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ, ఉద్యోగాల కోసం ఎన్నో సంవత్సరాలు కష్టపడి సిద్ధమైన డీఎస్సీ అభ్యర్థులకు అన్యాయం జరగడం అత్యంత బాధాకరమని అన్నారు. నియామక ప్రక్రియపై వచ్చిన ప్రతి ఆరోపణను నిష్పాక్షికంగా కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించి, నష్టపోయిన ప్రతి అభ్యర్థికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డాక్టర్ అధిమూలపు సతీష్ మాట్లాడుతూ, యువత భవిష్యత్తుతో ఎలాంటి రాజకీయం చేయకూడదన్నారు. డీఎస్సీ నియామకాలపై తలెత్తిన సందేహాలను నివృత్తి చేసి, పారదర్శకతను నిరూపించే బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని పేర్కొన్నారు. బుట్టా ప్రతుల్ మాట్లాడుతూ, యువత హక్కుల పరిరక్షణ కోసం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. డీఎస్సీ అభ్యర్థులకు పూర్తి న్యాయం జరిగే వరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని, యువతకు అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జెన్–జీ యువత, విద్యార్థులు, నిరుద్యోగులు, డీఎస్సీ అభ్యర్థులతో కలిసి నిర్వహిస్తున్న ఈ రిలే నిరాహార దీక్షలు ప్రజాస్వామ్యబద్ధమైన ఉద్యమమని నాయకులు పేర్కొన్నారు. డీఎస్సీ నియామకాల్లో తలెత్తిన అంశాలపై సమగ్ర విచారణ జరిపి, అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని మరోసారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, డీఎస్సీ అభ్యర్థులు, విద్యార్థులు, యువజన ప్రతినిధులు, జెన్–జీ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని దీక్షకు సంఘీభావం తెలిపారు.

## వాతావరణ సానుకూల పంటలు వేసుకోవాలి : ఏవో నాగేశ్వర్ రెడ్డి



**మహానంది ఆగస్టు 07 (నంది పత్రిక):–** ఎల్నినో ప్రభావంతో వర్షపాతం గణనీయంగా తగ్గిందని, పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటలు సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి బి.నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా ఎల్నినో ప్రభావ నివారణ కార్యాచరణ ప్రణాళికపై రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ..తేలిక రకం పంటలను సాగు చేసుకుంటే తక్కువ నీటి అవసరం ఉంటుందన్నారు.తక్కువ సమయంలో అధిక దిగుబడులు సాధించే పంటలను సాగు చేస్తే నష్టాలబారి నుంచి బయటపడే అవకాశం ఉందని స్పష్టం చేశారు.మండలంలోని గ్రామాల్లో ఈ ఖరీఫ్ సీజన్లో రైతుల కమతాలను సందర్శించి వాతావరణ సానుకూల పంటల ప్రణాళిక ఏర్పాటు చేసుకొని, ఎల్నినో ప్రభావాన్ని తగ్గించి ఆదాయ భద్రతను కాపాడమే దీని ముఖ్య ఉద్దేశమని అన్నారు. రైతు కమతాన్ని రైతు సేవా కేంద్ర సిబ్బంది సందర్శించి పంట యొక్క ఆరోగ్య స్థితి, వేసిన పంట వివరాలను ఏపీ ఏఐఎంఎస్ యాప్ లో నమోదు చేయడం చేస్తారన్నారు.పంటకు సంబంధించి సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి సలహాలు ఇవ్వడం, పంట నమోదు, పంట వేయనిచోట ఆరుతడి పంటలు, అంతర పంటలు, మిశ్రమ పంటలు ఉపయోగాల గురించి రైతులకు వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు, సత్యనారాయణమ్మ, గ్రామ ఉద్యాన అధికారి సుభాష్ చంద్ర బోస్, ఎంపీఈవోలు రేవతి, మాధవి లత, రైతులు పాల్గొన్నారు.

## ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలి.



**రుద్రవరం ప్రతినిధి ఆగస్టు 07 (నంది పత్రిక):** రైతులు ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. శుక్రవారం మండలం లోని ఆలమూరు,ఆర్ . నాగులవరం టి. లింగందిన్నె, నర్సాపురం గ్రామాలలో ఎల్ నినో ప్రభావం పై పంటల స్థితిగతుల మీద వ్యవసాయ శాఖ మరియు శాస్త్రవేత్తల బృందం మండల వ్యవసాయ అధికారి జి సుమతి ఆధ్వర్యంలో గ్రామాలలో ఎల్ నీనో పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నంద్యాల ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వెంకట రమణమ్మ మాట్లాడుతూ ఎల్ నీనో ప్రభావం వలన సకాలంలో వర్షాలు కురవక రైతులు ఇబ్బంది పడుతున్నారని దీనికి ప్రత్యామ్నాయంగా రైతులు తక్కువ కాలపరిమితి గల పంటలపై దృష్టి సారించాలని అడపదడపా పడుతున్న వర్షాల వలన మొక్కజొన్న మరియు మినుము,పెసర ,సజ్జ తదితర స్వల్పకాలిక పంటలను సాగు చేసుకోవాలని రైతులకు తెలిపారు. వరి కి సకాలంలో కాలువలద్వారా నీరు వస్తుందో రాదో చెప్పలేము కావున తొందరపడి వరి నారు మల్లు వేసే రైతులు ఆలోచించాలని రైతులకు తెలిపారు . వివిధ పంటలలో రసాయనక ఎరువులు మోతాదు వ్యవసాయ అధికారులు సూచనలమోతాదు వాడాలని తెలిపారు .ఎల్ నినో పరిస్థితులకు అనుగుణంగా పంటలు సాగు చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ ఈ వెంకటరమణ ,అసిస్టెంట్ ప్రొఫెసర్ పవన్ కుమార్ రెడ్డి ,అసిస్టెంట్ ప్రొఫెసర్ అలేఖ్య, విస్తరణ అధికారి రాజు విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ శ్రావణి ఏపీ సి ఎన్ ఫ్ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

## 1250 పాలసీలతో కడప డివిజన్లోనే ఆళ్లగడ్డ అగ్రస్థానం.. బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు

**ఆళ్లగడ్డ, ప్రతినిధి ఆగస్టు 7 నంది పత్రిక** జీవిత బీమా సంస్థ ఆళ్లగడ్డ శాటిలైట్ కార్యాలయం ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే 1250 పాలసీలను సేకరించి కడప డివిజన్లో ప్రథమ స్థానంలో నిలిచిందని బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం బ్రాంచ్ కార్యాలయంలో ఏజెంట్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇండెక్స్ ప్లస్,సిప్ యూలిప్ పాలసీలలో పెట్టుబడులు పెట్టడం ద్వారా పాలసీదారులకు గణనీయమైన వృద్ధి లభిస్తుందని మంచి రాబడితో పాటు భీమా సదుపాయం కూడా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా యూనిట్ లింకుడు పాలసీల అమ్మకాలపై ఏజెంట్లకు మేనేజర్ శ్రీనివాసులు అవగాహన కల్పించారు . బ్రాంచ్ సహాయ పరిపాలన అధికారి కరణం మురళీధర్ రావు మాట్లాడుతూ.. ఇండెక్స్ ప్లస్ పాలసీలో నెలకు ₹2,500 నుండి పెట్టుబడులు పెట్టవచ్చున్నారు. అండర్ రైటింగ్ రూల్స్ గురించి ఆయన వివరించారు. ఈ సమావేశంలో చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్లు, ఏజెంట్లు పాల్గొన్నారు.



# శాంతిరాంలో అరుదైన శస్త్రచికిత్స..!

### -8 గంటల పోరాటంలో నాలుగు మెదడు రక్తనాళ ఉబ్బరాలకు విజయవంతమైన చికిత్స

### -రక్తప్రవాహాన్ని మళ్లించే ప్రత్యేక స్టెంట్, లియో స్టెంట్, ప్రత్యేక కాయిల్స్ సహాయంతో అరుదైన న్యూరో ఇంటర్వెన్షనల్ విజయం



**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 7 ( నంది పత్రిక )** శాంతిరామ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి న్యూరో మరియు రక్తనాళాల ఇంటర్వెన్షనల్ రేడియాలజీ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం అరుదైన, అత్యంత క్లిష్టమైన మెదడు రక్తనాళ చికిత్సను విజయవంతంగా పూర్తి చేసింది.మెదడు పొరల మధ్య రక్తస్రావం (సబ్ అరాక్నాయిడ్ రక్తస్రావం)తో అత్యవసర పరిస్థితిలో ఆసుపత్రికి చేరిన ఒక రోగికి పరీక్షలు నిర్వహించగా, మెదడులో నాలుగు వేర్వేరు లిరక్తనాళ ఉబ్బరాలు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. రోగి పరిస్థితిని అత్యవసర వైద్య విభాగం, న్యూరాలజీ, న్యూరో శస్త్రచికిత్స, మత్తుమందు వైద్యం, క్రిటికల్ కేర్, న్యూరో ఇంటర్వెన్షనల్, రేడియాలజీ విభాగాల వైద్యులు సమిష్టిగా పరిశీలించి చికిత్స ప్రణాళిక రూపొందించారు. సుమారు 8 గంటల పాటు కొనసాగిన ఒకే ఎండోవాస్క్యులర్ ప్రక్రియలో రక్తప్రవాహాన్ని మళ్లించే ప్రత్యేక స్టెంట్‌తో కాయిలింగ్ విధానం, సిల్క్ విస్టా, రక్తప్రవాహ మళ్లింపు , స్టెంట్ లియో బ్రెయిడెడ్ మెదడు స్టెంట్, అలాగే ప్రత్యేక విడదీయగల కాయిల్స్ వంటి అత్యాధునిక సాంకేతిక పద్ధతులను ఉపయోగించి అన్ని రక్తనాళ ఉబ్బరాలకు విజయవంతంగా చికిత్స అందించారు చికిత్సలో భాగంగా కుడివైపు సుప్రాక్లినాయిడ్ అంతర్గత కరోటిడ్ ధమని లోని రక్తనాళ ఉబ్బరం మరియు దానికి సమీపంలోని బ్లిస్టర్ రక్తనాళ ఉబ్బరంకు రక్తప్రవాహ మళ్లింపు స్టెంట్‌తో కాయిలింగ్ విధానం ద్వారా చికిత్స అందించారు. అదేవిధంగా ఎడమవైపు పోస్టీరియర్ కమ్యూనికేటింగ్ ధమని లోని రక్తనాళ ఉబ్బరానికి కాయిలింగ్ చికిత్స, అలాగే బాసిలర్ ధమని చివరి భాగంలోని రక్తనాళ ఉబ్బరంకు లియో బ్రెయిడెడ్ మెదడు స్టెంట్ ద్వారా విజయవంతంగా చికిత్స చేశారు.ఈ సందర్భంగా న్యూరో మరియు రక్తనాళాల ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ లిడా. నవీన్ కుమార్ గోడా మాట్లాడుతూ.. ఒకే రోగిలో అనేక మెదడు రక్తనాళ ఉబ్బరాలు ఉన్నప్పుడు, వాటిలో ఏది పగిలిందో ఖచ్చితంగా గుర్తించి, ప్రతి ఉబ్బరానికి వేర్వేరు అత్యాధునిక ఎండోవాస్క్యులర్ పద్ధతులను ఒకే చికిత్సా ప్రక్రియలో సమన్వయం చేసి చికిత్స చేయడం అత్యంత క్లిష్టమైన ప్రక్రియ అన్నారు. సమిష్టి కృషికి నిదర్శనం : ఈ చికిత్స విజయవంతం కావడంలో ఆసుపత్రి ఎండి రఘురామ్, మెడికల్ సూపరింటెండెంట్ లిడాక్టర్ మధుసూదన్ రెడ్డి, మేనేజ్‌మెంట్ డైరెక్టర్లు ఫ్రాన్సిస్, శ్రీకాంత్ వైద్య బృందానికి అందించిన ప్రోత్సాహం కీలక పాత్ర పోషించాయన్నారు. ఈ కార్యక్రమంలో మత్తుమందు వైద్య విభాగాధిపతి డాక్టర్ చెన్నకేశవ, క్రిటికల్ కేర్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ ఫణీంద్ర, అత్యవసర వైద్య విభాగాధిపతి డాక్టర్ రఘునాథ్, న్యూరాలజిస్ట్ డాక్టర్ పవన్, న్యూరో శస్త్రచికిత్స నిపుణుడు డాక్టర్ శివ రామిరెడ్డి, రేడియాలజీ విభాగాధిపతి డాక్టర్ పనిల్, ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంతియాజ్ బాషా మృతి బాధాకరం.. మంత్రి టీజీ భరత్

### బాధ్యులను వదిలే ప్రసక్తి లేదు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** తెలుగుదేశం పార్టీ నాయకుడు ఇంతియాజ్ బాషాను దారుణంగా హత్య చేయడంపై రాష్ట్ర మంత్రి టీజీ భరత్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అర్ధరాత్రి జరిగిన ఈ మర్డర్‌తో ప్రశాంతంగా ఉన్న కర్నూలు ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారన్నారు. ఇంతియాజ్ బాషా హత్యకు కారణమైన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదు. వైసీపీ నేతలు చట్టం చేతుల్లోకి తీసుకుంటే చూస్తూ ఊరుకునేది లేదు.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం అని టీజీ భరత్ ఒక ప్రకటనలో చెప్పారు.

## టీడీపీ నేత ఇంతియాజ్ హత్యను ఖండించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరంలో టీడీపీ నాయకుడు ఇంతియాజ్ దారుణ హత్యను ఎంపీ బస్తిపాటి నాగరాజు ఖండించారు.. పార్లమెంట్ సమావేశాలలో భాగంగా ఢిల్లీలో ఉన్న ఆయన ఒక ప్రకటనలో టీడీపీ నేత హత్య పై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు..ఇంతియాజ్ మృతి బాధాకరమన్న ఎంపీ, హత్యకు పాల్పడిన నిందితుల పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.. ఇక బాధిత కుటుంబానికి పార్టీ తరుపున అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆయన తెలిపారు.

## ప్రజా దర్బార్ లో అర్జీలు స్వీకరించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.. అధికారులకు తక్షణ ఆదేశాలు



**నంద్యాల సిటీ బ్యూరో ఆగష్టు 07 ( నంది పత్రిక )** నంద్యాల మంత్రిగారి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ నిర్వహించిన 'ప్రజా దర్బార్'కు విశేష స్పందన లభించింది. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మంత్రి ఫరూక్ నేరుగా వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు . ప్రజా దర్బార్‌కు వచ్చిన ప్రజల వినతులను అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, వాటిని నిర్ణీత కాలంలో పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఎటువంటి జాప్యం లేకుండా ప్రభుత్వ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజల నుంచి వచ్చే అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని మంత్రి ఫరూక్ హెచ్చరించారు.

## చౌడేశ్వరి దేవస్థానంకు రూ. లక్ష విరాళం

**బనగానపల్లె ఆగష్టు 7నందిపత్రిక** నందవరం చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంకు శుక్రవారం కడప జిల్లా, మైలవరం మండలం, వేపరాల గ్రామ వాస్తవ్యులు ఉలసాల బాల రంగయ్య వారి కుమార్తెలు పద్మావతి, వెంకటమ్మ ఆలయ అభివృద్ధి కొరకు రూ.1,00,000 చందాను అభివృద్ధి కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి ,ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక వేదపండితులకు అందచేశారు.



## వైసీపీ ఉనికి కోసమే 'రిలే దీక్షల' నాటకం

### డీఎస్సీ దీక్షల్లో అభ్యర్థులే లేరు.. మంత్రి లోకేష్ పై బురదచల్లడమే వైసీపీ పని

### వైసీపీ డ్రామాలను నమ్మే స్థితిలో ప్రజలు లేరు: నంద్యాల టీడీపీ నాయకుల తీవ్ర ఆగ్రహం



**నంద్యాల సిటీ బ్యూరో ఆగష్టు 07 ( నంది పత్రిక )** రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో పారదర్శకంగా పూర్తయిన మెగా డీఎస్సీ–2025 పై వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందేందుకు యత్నిస్తున్నారని నంద్యాల తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. నంద్యాలలో వైసీపీ నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలను ఉద్దేశించి నంద్యాల తెలుగుదేశం పార్టీ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో శుక్రవారం వారు మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్లు మిద్దె ఉసేని, కొండారెడ్డి, నంద్యాల మండల టీడీపీ కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి, నాయకులు అయ్యలూరు త్రిలింగేశ్వర్ రెడ్డి, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్, వీర సింహారెడ్డి, యాలూరు వెంకట్ రెడ్డి, నాగరత్నమ్మ లు సంయుక్తంగా మాట్లాడుతూ... నంద్యాలలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరంలో అసలైన డీఎస్సీ అభ్యర్థులు లేరని అన్నారు. రాష్ట్రంలోనూ, నంద్యాలలోనూ వైసీపీ పూర్తిగా ఉనికి కోల్పోతోందని, కనుమరుగవుతున్న తమ రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే నాయకులు ఇటువంటి నాటకాలకు తెరలేపారని విమర్శించారు. విద్యాశాఖ మంత్రి గా నారా లోకేష్ విద్యావ్యవస్థలో తీసుకొస్తున్న సంస్కరణలు, నిరుద్యోగులకు కల్పిస్తున్న ఉద్యోగావకాశాలు, రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్చుకోలేకే వైసీపీ నాయకులు ఆయనపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అసలు మంత్రి లోకేష్ ఎందుకు రాజీనామా చేయాలో కూడా చెప్పలేని స్థితిలో వైసీపీ నేతలు ఉన్నారన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు తమ వైఖరి మార్చుకొని, బుద్ధి తెచ్చుకుని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టీడీపీ–కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనకు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని హితవు పలికారు.

## రోడ్డు ప్రమాదంలో కర్నూలు యువకుడు దుర్మరణం





**నందిపత్రిక –ప్యాపిలి** అనంతపురంలో శుభకార్యానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కర్నూలుకు చెందిన ఓ యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కర్నూలు నగరం గణేష్ నగర్‌కు చెందిన షేక్ అబ్దుల్ ముఖిత్ (26) అనంతపురంలో ఒక ఫంక్షన్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా, అరుణాచల ట్రాన్స్పోర్ట్ దగ్గర మార్గమధ్యంలో అతడు ప్రయాణిస్తున్న వాహనం అకస్మాత్తుగా అదుపుతప్పింది. డివైడర్‌ను దాటుకుని అవతలి వైపు రోడ్డుపైకి దూసుకెళ్లి ఎదురుగా వస్తున్న లారీని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ముఖిత్‌ను స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం డోన్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలులోని ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. ఆస్పత్రిలో అత్యవసర చికిత్స పొందుతూ కోలుకోలేక ఉదయం 10:30 గంటల సమయంలో అబ్దుల్ ముఖిత్ తుదిశ్వాస విడిచాడు. చేతికి అందిన కుమారుడు కళ్లముందే అనంత లోకాలకు వెళ్లడంతో మృతుడి కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తిరుమల ఘాట్ రోడ్డులో ప్రమాదం.. లోయలో పడిన కారు, ఒకరి మృతి

తిరుమలలో విషాదం నెలకొంది. శ్రీవారి దర్శనం అనంతరం తిరిగి వెళుతున్న భక్తుల కారు అదుపుతప్పి లోయలో పడటంతో ఒకరు చికిత్స పొందుతూ మృతి చెందగా, మరో నలుగురు స్వల్పంగా గాయపడ్డారు. ఈ ప్రమాదం శుక్రవారం తిరుమల నుంచి తిరుపతికి వచ్చే మొదటి ఘాట్ రోడ్డులో చోటుచేసుకుంది.బెంగళూరులోని గొట్టిగెరెకు చెందిన సతీష్ కుమార్ (72) తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చారు. స్వామివారి దర్శనం ముగించుకుని కారులో తిరుగు ప్రయాణమైన క్రమంలో, 22వ హెయిర్‌పిన్ బెండ్ వద్ద వాహనం అదుపుతప్పింది. వేగంగా వెళుతూ రక్షణ గోడను ఢీకొట్టిన కారు, సుమారు 15 అడుగుల లోతులో ఉన్న లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో సతీష్ కుమార్ కుమారుడు సాయి శ్రీనివాస్, కుమార్తె సింధు ఉడత్, మనవరాళ్లు తియా, నైరాలకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదం సమాచారం అందుకున్న పోలీసులు, సహాయక బృందాలు తక్షణమే ఘటనా స్థలానికి చేరుకున్నాయి. క్షతగాత్రులను తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందిస్తున్నారు. సతీశ్ కుమార్ చికిత్స పొందుతూ మృతి చెందారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# డీఎస్సీ అక్రమాలపై వైఎస్సార్‌సీపీ నిరసన జ్వాల... కొనసాగుతున్న రెండవ రోజు రిలే నిరాహార దీక్షలు





### డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలి: ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా,రాష్ట్ర సీఈసీ నెంబర్ మాజీ మార్క్ఫెడ్ చైర్మన్ పి పి నాగిరెడ్డి, నంది రైతు సమైక్య అధ్యక్షుడు రామ సుబ్బారెడ్డి, వైఫల్యాలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 7 ( నంది పత్రిక )** డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియలో పెద్ద ఎత్తున అవకతవకలు, అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నంద్యాల గాంధీ చౌక్ వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండవ రోజుకు చేరాయి. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి నాయకత్వంలో, ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా ఆధ్వర్యంలో ఈ దీక్షలు కొనసాగుతున్నాయి.రెండో రోజు నిరసన కార్యక్రమంలో నంద్యాల నియోజకవర్గ పరిధిలోని గోస్పాడు మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, నిరుద్యోగ యువత, విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు మరియు వారి తల్లిదండ్రులు భారీగా పాల్గొని దీక్షా శిబిరానికి పూర్తి సంఘీభావాన్ని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నిరుద్యోగులను, ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. 2025 డీఎస్సీ ప్రక్రియలో అనేక ఆక్రమాలు చోటుచేసుకున్నాయని, అర్హులైన అభ్యర్థులు తమకు జరిగిన అన్యాయాన్ని ముఖ్యమంత్రికి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు విన్నవించుకున్నా ఎలాంటి స్పందన లేకపోవడం దారుణమన్నారు. న్యాయం కోసం నిరుద్యోగ అభ్యర్థులు రోడ్డుక్కాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**స్పోర్ట్స్ కోటాలో అక్రమాలు:** కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధుల (ఎమ్మెల్యేలు, ఎంపీలు) ప్రమేయంతో అర్హత లేని వారికి, క్రీడలతో సంబంధం లేని వారికి స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు కల్పించి, అసలైన అర్హులైన అభ్యర్థుల పొట్ట కొట్టారని ఎమ్మెల్సీ ఆరోపించారు. విద్యార్థులు, నిరుద్యోగులు తిరగబడితే అధికార పీఠం కూలిపోవడం ఖాయమని హెచ్చరించారు.

ఈ డీఎస్సీ అక్రమాలపై తక్షణమే కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) చేత విచారణ జరిపించాలని, నిరుద్యోగుల భవిష్యత్తుతో చెలగాటమాడినందుకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌సీపీ పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసిపి కౌన్సిల్ మెంబర్ రామలింగారెడ్డి, ఎంపీపీ ఆర్థర్ సైమన్, రాష్ట్ర వైసీపీ మహిళా విభాగం సెక్రటరీ శశికళ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మాబునిసా, నంద్యాల జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజ్, వైసీపీ జిల్లా ఎస్టి విభాగం జనరల్ సెక్రెటరీ శంకర్ నాయక్, గోస్పాడు మండల వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, నిరుద్యోగ యువత ,విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ప్రజా దర్బార్ లో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

### ప్రజలు ఇచ్చిన సమస్యలను ప్రతి ఒక్కటి సీఎం దృష్టికి తీసుకెళ్తాం ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ





**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 7 నంది పత్రిక** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నాడు ఎమ్మెల్యే నిర్వహించిన 'ప్రజా దర్బార్'కు విశేష స్పందన లభించింది. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఆమె నేరుగా వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజల పలు సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ముఖ్యంగా వృద్ధాప్య పెన్షన్లు, ఇల్లు ,ఇంటి స్థలాలు కావాలని వినతి పత్రాలు ఇవ్వడం జరిగింద అన్నారు.వినతి పత్రాల అందిన వాటన్నింటికీ సంబంధిత అధికారులతో మాట్లాడి కచ్చితంగా పరిష్కారం చేస్తామని సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు . ప్రజా దర్బార్‌కు వచ్చిన ప్రజల వినతులను అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, వాటిని నిర్ణీత కాలంలో పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజలు ఇచ్చిన సమస్యలను ప్రతి ఒక్కటి సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామని ప్రజలందరికీ సమస్యలు లేకుండా చూసుకుంటామని ఎటువంటి జాప్యం లేకుండా ప్రభుత్వ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని అధికారులకు ఆమె సూచించారు.

# డిఎస్సీ అక్రమాలకు నిరసనగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు



**బనగానపల్లె ఆగష్టు 7నందిపత్రిక** డిఎస్సీ అక్రమాలకు నిరసనగా బనగానపల్లె పట్టణం వైఎస్సార్సీపీ కార్యాలయం ఎదురుగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరహార దీక్షలు రెండవ రోజు కొనసాగాయి. మొదటి రోజు దీక్షలో ఉన్న నిరుద్యోగ ఉపాధ్యాయులకు వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి సిద్దంరెడ్డి రామ్మోహన్ రెడ్డి నిమ్మరసం ఇచ్చి మొదటి రోజు దీక్షను విరమింప జేశారు. కార్యక్రమం లో వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి అంబటి రవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ సమస్యల పరిష్కారమే ధ్యేయం..





### ఎమ్మెల్యే గిత్త జయ సూర్య రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎన్నికల హామీ మేరకు రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు రైతుల భూములకు భరోసా ఇచ్చేందుకు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు

**జూపాడుబంగ్లా : ఆగస్టు :7 (నంది పత్రిక )** రెవిన్యూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. మండల పరిధిలోని మండ్లేము గ్రామంలో "మీ భూమి – మీ హక్కు" ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయ సూర్య హాజరయ్యారు. రైతులకు ప్రభుత్వ రాజముద్ర తో ముద్రించిన1346 కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను శుక్రవారం రైతులకు ఎమ్మెల్యే గిత్త జయసూర్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు భూ హక్కులను మరింత పతిష్టంగా పరిరక్షించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఈ మీ భూమి– మీ హక్కు కార్యక్రమాన్ని విప్లవాత్మకంగా అమలు చేస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం రాజముద్రతో, పారదర్శకమైన భద్రతా ప్రమాణాలతో అందిస్తుందన్న ఈ నూతన పాస్ పుస్తకాలు రైతులకు తమ భూములపై పూర్తిస్థాయి అధికారము గుర్తింపును తిరుగులేని హక్కును కల్పిస్తాయని పేర్కొన్నారు. రైతులకు క్యూఆర్ కోడ్, విశిష్ట సంఖ్య ఉన్న, మీ భూమి...మీ హక్కు పేరట రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. 2024 ఎన్నికల హామీలో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టాదారు పాస్ బుక్ లపై రాజముద్ర వేసి రైతుల పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తున్నారని పేర్కొన్నారు. రైతే రాజు, రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే నమ్మకంతో కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోంది అన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతి ఊరికి అభివృద్ధి రాష్ట్రంలో పేద,బడుగు, బలహీన వర్గాల సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్ళుగా పాలన సాగించే పార్టీటిడిపి అని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి అయిన సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ మండ్లేము గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్ల యాదవ్, నందికొట్కూరు మండల కన్వీనర్ సురేంద్ర నాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాదరెడ్డి మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రవికాంత్, సొసైటీ చైర్మన్ పిక్కిలి శ్రీనివాసులు, 80బన్నూరు కట్ట పరమేశ్వర్ రెడ్డి, తర్తూరు దేవస్థాన కమిటీ చైర్మన్ మందడి నారాయణరెడ్డి,తర్తూరు రమణారెడ్డి, రవి కుమార్ యాదవ్ మందడి దొరబాబు రెడ్డి, దొడ్డి సుధాకర్ చౌదరి, నల్లబోతుల రాముడు, లింగాపురం వేణుగోపాల్ రెడ్డి, జంగాల పెద్దన్న, మాజీ సర్పంచ్ సుధాకర్, ప్రభుత్వ అధికారులు తాసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, డిప్యూటీ తాసిల్దార్ ఎన్. నాగన్న, పంచాయతి రాజ్ ఏ ఈ బషీర్, ఏపీవో రేష్మ, ఏపీఎం అంబమ్మ, హౌసింగ్ ఏఈ జ్యోతి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగేంద్రబాబు, వీఆర్వోలు సచివాలయ సిబ్బంది, టిడిపి మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.





# రైతులకి ఎల్ నినో ప్రభావం పై సూచనలు

### - ఎ వో అమిరున్నిసా బేగం



**కొత్తపల్లి – నంది పత్రిక :** ఖరీఫ్ సీజన్లో ఎల్ నినో ప్రభావం పై రైతున్న మీకోసం కార్యక్రమం ద్వారా పంట పరిస్థితి పై శాస్త్రవేతలు డాక్టర్ మంజునాథ్ ,ఫరీదా , ,ప్రొఫెసర్ డాక్టర్ స్వరాజ్య లక్ష్మి రైతులకి సలహాలు సూచనలు, అందిస్తున్నారాని మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం తెలిపారు శుక్రవారం మండలంలోని కొక్కెరంచ, దుద్యాల, నందికుంట, గువ్వలకుంట్ల గ్రామాలలో వర్షభావ పరిస్థితి గురించి శాస్త్రవేతలతో రైతులకి అవగహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పసిఫిక్ మహాసముద్రంలో బలపడుతున్న ఎల్ నినో ప్రభావంతో ఈ ఖరీఫ్ సీజన్‌లో 3వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశం ఉందని మరియు వర్షాలు అసమానంగా కురిసే అవకాశం ఉండటంతో వరి సాగుపై ప్రభావం పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని పంటల ఎంపిక చేయాలని, తక్కువ నీటితో సాగయ్యే మినుము,కొర్ర,కంది, జొన్న, సజ్జ వంటి ప్రత్యామ్నాయ పంటలను పరిగణనలోకి తీసుకోవాలని అలాగే వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం, పొలాల్లో తేమ సంరక్షణ చర్యలు చేపట్టడం వల్ల నష్టాలను తగ్గించుకోవచ్చుని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వినర్ లింగ స్వామి గౌడ్, నరపు రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి, ప్రజ ప్రతినిధులు,ఉషా, రవీంద్ర నాయక్, శేషు, ఉమ మహేశ్వరీ,గోవర్ధన్ ఆచారి,వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ పొన్నమండ లక్ష్మణ స్వామి వర్మ జయంతి వేడుక



**కడప బ్యూరో చీఫ్ ఆగస్టు 7 నంది పత్రిక** : శుక్రవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. జిల్లా బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ పొన్నమండ లక్ష్మణ స్వామి వర్మ జయంతి వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి కె. మల్లికార్జునుడు లక్ష్మణ స్వామి వర్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ అధికారులు, బిసి సంఘ నేతలు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలుఅమృతంతో సమానం



**రుద్రవరం ప్రతినిధి ఆగస్టు 07 (నంది పత్రిక):** తల్లి బిడ్డకు పట్టేపాలు అమృతంతో సమానమని కోటకొండ అంగనవాడి కార్యకర్త రమణమ్మ , ముత్తలూరు అంగనవాడి కార్యకర్తలురాజేశ్వరి, సుగుణ శ్రీ, రాజకుమారి లుతెలిపారు. శుక్రవారం మండలంలోని కోటకొండ, ముత్తలూరుగ్రామం లో ఉన్న అంగనవాడి కేంద్రాలలో తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా వారు మాట్లాడుతూ తల్లులకు పాల ప్రాముఖ్యత గురించి పుట్టిన గంటలో తల్లిపాలు ఇవ్వాలని 6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు .ఉద్యోగం చేసే మహిళలు తల్లిపాలను గాజు గ్లాసులలో పిండి ఫ్రిజ్లో పెట్టుకొని బిడ్డకు పాలు ఇవ్వాలి అంతేకానీ ఉద్యోగం చేస్తున్నామని పాలు ఇవ్వకుండా ఉండకూడదు అన్నారు. తల్లి పాలు ఇవ్వడం ద్వారా బిడ్డకు వ్యాధి నిరోధిక శక్తి పెరుగుతుంది తద్వారా వ్యాధులనుండి ఎదుర్కొనే శక్తి ఉంటుందన్నారు .తల్లికి రొమ్ము క్యాన్సర్ రాకుండా సహాయపడుతుందన్నారు 7 నెలల తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ హారము ద్రవపదార్థాల తో కూడిన అనుబంధ హారం ఇవ్వాలని చక్కర పప్పు ఆయిల్ ఎక్కువ వాడకూడదన్నారు. అతి తక్కువ మోతాదులు ఉపయోగించి బిడ్డకు అనుబంధం ఆహారం ఇవ్వాలి తద్వారా పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో కోటకొండ గ్రామం హెల్త్ అసిస్టెంట్ వసుంధర,మహిళా పోలీస్ త్రివేణి, ఆశా కార్యకర్త సుజాత, ఆయా నాగలక్ష్మి ముత్తలూరు గ్రామం ఎంఎల్ హెచ్ పి సుస్మిత, ఏఎన్ఎం సారమ్మ, తల్లులు చిన్నారులు పాల్గొన్నారు.

## ఐఎంఏ మహిళా వైద్యుల ఆధ్వర్యంలో ఘనంగా ముగిసిన తల్లిపాల వారోత్సవాలు

**నంద్యాల ఐఎంఏ మహిళ వైద్యులు, నంద్యాల గైనకాలజీ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో**

**శుక్రవారం ఒకే రోజు ఐదు అర్బన్ హెల్త్ సెంటర్లలో అవగాహన కార్యక్రమాలు**

**మహిళా వైద్యులు 5 బృందాలుగా పాల్గొని నిర్వహించారు**

**200 మంది చంటి పిల్లల తల్లులకు, గర్భిణీ స్త్రీలకు పండ్లు ,బ్రెడ్లు పంపిణీ.**



**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 7 ( నంది పత్రిక )** తల్లిపాల వారోత్సవాల ముగింపు రోజైన శుక్రవారం నంద్యాల ఐ ఎం ఏ మహిళా వైద్యుల విభాగం, నంద్యాల గైనకాలజీ వైద్యుల సంఘం సంయుక్త నిర్వహణలో పట్టణంలోని ఐదు అర్బన్ హెల్త్ సెంటర్లలో, ఐదు మహిళా వైద్యుల బృందాలుగా పాల్గొని చంటి పిల్లల తల్లులకు, గర్భిణీ స్త్రీలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, ఐదు సెంటర్లలో కలిపి 200 మంది పైగా చంటి పిల్లల తల్లులకు, గర్భిణీ స్త్రీలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. హరిజనవాడ అర్బన్ హెల్త్ సెంటర్లో నంద్యాల ఐఎంఏ మహిళా వైద్యుల విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, నంద్యాల గైనకాలజీ వైద్యుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నాగమణి డాక్టర్ వసుధారాణి, ఐఎంఏ మహిళా వైద్య విభాగం కార్యదర్శి డాక్టర్ సునీత, నంద్యాల మెడికల్ స్పెషాలిటీ అకాడమీ కార్యదర్శి డాక్టర్ లలిత, అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గగన్, జగజ్జనని అర్బన్ హెల్త్ సెంటర్లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దినేష్ రెడ్డి,డాక్టర్ నర్మదా, డాక్టర్ ధనలక్ష్మి, శ్రీనివాస్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీరజ,డాక్టర్ అరుణకుమారి డాక్టర్ నాగరేఖ, ఎమ్మెస్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కావ్య, డాక్టర్ కల్పన, డాక్టర్ సరిత, ఎన్జీవోస్ కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్ లో మెడికల్ ఆఫీసర్ యమునా వాణి ,డాక్టర్ లక్ష్మీ సౌజన్య, వివిధ కేంద్రాలలో డాక్టర్ తనూజ, డాక్టర్ అనూష, డాక్టర్ రజని, డాక్టర్ శిల్పా, డాక్టర్ శశి కిరణ్, డాక్టర్ రాధిక, డాక్టర్ శివ జ్యోతి పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యతపై వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.

## వెలుగోడులో ఘనంగా ముగిసిన ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

**వెలుగోడు ఆగస్టు 07 (నంది పత్రిక):** ఆగస్టు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు నిర్వహించిన ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ముగింపు వేడుకలు వెలుగోడులో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిహెచ్ సి డాక్టర్ దాదావలి మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్ జయలక్ష్మి పాల్గొని మాట్లాడారు.తల్లి డెలివరీ అయిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని, ముర్రుపాలు బిడ్డకు మొదటి వ్యాధి నిరోధక టీకా వంటివని వైద్యులు డాక్టర్ దాదావలి తెలిపారు. బిడ్డకు ముర్రుపాలు అమృతం లాంటివని, శిశువు ఆరోగ్యకర ఎదుగుదలకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ జయలక్ష్మి మాట్లాడుతూ, పుట్టిన బిడ్డకు మొదటి ఆరు నెలల వరకు ఖచ్చితంగా తల్లి పాలు మాత్రమే పట్టించాలని సూచించారు. ఆరవ నెల పూర్తి అయిన తర్వాత 7వ నెల నుంచి తల్లిపాలతో పాటు 2 సంవత్సరాలు పూర్తి అయ్యేంత వరకు అదనపు పౌష్టికాహారాన్ని అందించాలని వివరించారు. ఈ ముగింపు కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పి. అనితబాయి, పెద్ద సంఖ్యలో గర్భవతులు, బాలింతలు మరియు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



# సంక్షేమం, అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం





### హిందూపురంలో ఉత్సాహంగా ‘ఇంటింటికీ తెలుగుదేశం2026’ చిలమతూరు మండల గ్రామాల్లో పర్యటించిన డీసీఎంఎస్ చైర్మన్ వై. నాగేశ్వరావు యాదవ్

**నందిపత్రిక –ప్యాపిలి** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, హిందూపురం నియోజకవర్గ శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం2026 కార్యక్రమం చిలమతూరు మండలంలో శుక్రవారం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. హిందూపురం నియోజకవర్గ పరిశీలకులు, కర్నూలు డీసీఎంఎస్ చైర్మన్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై. నాగేశ్వరావు యాదవ్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. మండలంలోని కొండూరు, సుబ్బారావు పేట, మొరుసలపల్లె, కోడికొండ, దిగువపల్లి తదితర గ్రామాల్లోని కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి

ఈ సందర్భంగా వై. నాగేశ్వరావు యాదవ్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధి, ఉపాధి కల్పన, రైతుల సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తోందన్నారు. తల్లికి వందనం, మెగా డీఎస్సీ, శ్రీశక్తి, ఉచిత గ్యాస్ సిలిండర్ల దీపం పథకం, ఎన్టీఆర్ వైద్యసేవ, రూ.5లకే కడుపునిండా భోజనం అందించే అన్న క్యాంటీన్లు, యువతకు ఉపాధి అవకాశాలు, మౌలిక వసతుల కల్పన వంటి ఎన్నో పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని ప్రజలకు వివరించారు.అలాగే, హిందూపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నాయకత్వంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్తులకు తెలియజేశారు.

**కార్యకర్తలకు సన్మానం**గ్రామాల్లో ‘ఇంటింటికి చంద్రన్న భరోసా’ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పార్టీ నాయకులు గోపి, గుర్రం నంజుండలను ఈ సందర్భంగా వై. నాగేశ్వరావు యాదవ్ ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జులు శ్రీదేవి, గంగాధర్, నరసింహమూర్తి; క్లస్టర్ ఇంచార్జులు రంగారెడ్డి, నందిశప్ప; బూత్ ఇంచార్జులు వెంకటసుబ్బయ్య, ఎహోయితుల, గుర్రం నంజుండ, మధు కృష్ణ, సతీష్, శివనాయక్, గోపి, రహమతుల్ల, సూర్య నారాయణ రెడ్డి, నాగరాజు, గంగాధర్, నరేష్, శ్రీరామ్, మంజునాథ్, సోహెల్, మల్లికార్జున, రఫీక్, ముస్తఫా పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహాయకులు శ్రీనివాసులు, బాలాజీలతో పాటు స్థానిక నాయకులు అంజి, మురళి, వేమనారాయణ, ఎంపీటీసీ కొండప్ప, మహిళా మండలి విజయలక్ష్మి, సర్పంచ్ బాలాజీ పాల్గొన్నారు.

## జాతీయ చేనేత కార్మికుల దినోత్సవం

### బీజేపీ నాయకులు వేల్పుల గోపాల్




**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు జిల్లా పత్తికొండ అసెంబ్లీ నగరంలో వేల్పుల గోపాల్ మాట్లాడుతూ చేనేత కార్మికుల మగ్గాలను పరివేక్షించి భారత జాతీయ చేనేత కార్మికుల దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 7 న జరుపుకుంటున్నాము విదేశీ వస్తువులను బహిష్కరించి, చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలని 2.2015 నుంచి భారత ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోదీ ఈరోజుని అధికారికంగా జాతీయ చేనేత దినోత్సవం గా ప్రకటించింది ఉద్దేశ్యం చేనేత రంగాన్ని కాపాడడం, చేనేత కార్మికులకు గుర్తింపు ఇవ్వడం, స్వదేశీ వస్త్రాల వాడకాన్ని ప్రోత్సహించడం చేనేత కార్మికురాలును మీనాక్షి ని సన్మానించడం ఉత్తమ చేనేత కార్మికులకు అవార్డులు చేనేత వస్త్రాల చేనేత చరిత్ర, కళ గురించి అవగాహన పాఠశాలలు, కాలేజీల్లో కార్యక్రమాలు తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ లో ప్రత్యేకత మన దగ్గర పోచంపల్లి ఇక్కత్, గద్వాల చీరలు, మంగళగిరి, వెంకటగిరి, ధర్మవరం చీరలు, చాల ఫేమస్. ఈదినోత్సవం రోజు చేనేత కార్మికుల కాస్త చేయుత ఉంటుందని సన్మానించిన ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బ్రహ్మం పత్తికొండ అసెంబ్లీ బి యల్ ఏ 1 ఇన్చార్జి గోవర్ధన్ రామాంజనేయులు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు రక్షణ - పంట సంరక్షణ ధ్యేయంగా - రైతన్న మీకోసం కార్యక్రమం

**నంది పత్రిక ఆత్మకూరు..** ఈనెల 7వ తేదీ నుండి ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామాలలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారిని కే హేమలత తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలోని సిద్దాపురం గ్రామాన్ని సందర్శించి ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో బహుళ విభాగాల కార్యాచరణ కమిటీ అనగా రైతు సేవా కేంద్ర సిబ్బంది, పశుసంవర్ధక శాఖ సహాయకుడు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ప్రగతిశీల రైతు, నీటి సంఘం ప్రతినిధి ,సహకార సంఘం ప్రతినిధితో కూడిన బృందం ప్రతి రైతు ఇంటికి వెళ్లి ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వ్యవసాయంలో చెప్పవలసిన యాజమాన్యం పద్ధతుల గురించి వివరించడం జరుగుతుందన్నారు .ఈ ఖరీఫ్ సీజన్లో ఇప్పటికే సాగుచేసిన పంటలను క్షేత్రస్థాయిలో రైతు సేవ కేంద్రం సిబ్బంది వారు ఎల్.పి నెంబర్ వారీగా పరిశీలించి పంట ప్రస్తుత పరిస్థితికి అనుగుణంగా పంట బెట్టకు గురికాకుండా చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించడం జరుగుతుందన్నారు. అలాగే ఈ పంటలో నమోదు కాని పంటలను నమోదు చేయడం, భూమి కాలీగా ఉన్నచోట పీఎండీఎస్ కిట్ లోని విత్తనాలను విత్తన బంతుల్లాగా చేసి భూమిలో చల్లుకోవడం ద్వారా వర్షం పడినప్పుడు మొక్కలు మొలకెత్తి భూమిలోని తేమశాతాన్ని కాపాడటమే కాకుండా నేల సారవంతంగా చేస్తాయని తెలిపారు. అలాగే ఎల్నినో ప్రభావం గురించి రైతులకు తెలియజేసి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకునే విధంగా రైతులను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఎల్నినో ప్రభావ నివారణ కార్యాచరణ లో భాగంగా పంట ప్రస్తుత పరిస్థితి ,నీటి కొరత వలన పంట వాడిపోవడం లేదా ఎండిపోవడం, చీడపీడల ఉధృతి, ఉద్యాన పంటల పరిస్థితి, బీడు లేదా సాగు చేయని భూముల వివరాలు వంటి అంశాలను అంచనా వేయడం జరుగుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన కరువు పరిస్థితులకు తగువిధంగా నివారణ చర్యలు పంటలను కాపాడుకునేందుకు తక్షణమే ఇవ్వవలసిన ప్రాణాధార నీటితడులు, విత్తన గుళికలు, ప్రతికూల వాతావరణ మార్పులకు అనుగుణంగా వేసుకోవాల్సిన ప్రత్యామ్నాయ పంటల గురించి వివరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సతీష్ కుమార్ ,గ్రామ వ్యవసాయ సహాయకులు అఫ్సర్ అలీ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొనడం జరిగింది.



## శ్రీ అమృత లింగేశ్వర స్వామి ఆలయంలో శాకంబరీ అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు..



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 7 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ అమృత లింగేశ్వర స్వామి వారి ఆలయంలో ఆషాడమాసం కడ శుక్రవారం సందర్భంగా వేద పండితులు శ్రీ అమృతలింగేశ్వర స్వామి వారికి, శ్రీ పార్వతీదేవి అమ్మవార్లకు శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారికి శ్రీ పద్మావతి అమ్మవారికి కుంకుమార్చన పూజలను నిర్వహించారు. అనంతరం శ్రీ పార్వతీదేవి, శ్రీ పద్మావతి అమ్మవార్లను పలు రకాల కూరగాయలతో శాకంబరిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ సోముల మల్లేశ్వర్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు సాంబ సుబ్బరాయుడు శర్మ ( చిన్న), శంకర శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం పూజారి సుబ్బరాయుడు శర్మ తేజా న్యూస్ తో మాట్లాడుతూ.. ఆషాడ మాసం చివరి శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని వివరించారు.

## రైతుల పొలాలకు జీవధార రెండు ఎత్తిపోతల పథకాల ద్వారా సాగునీరు, తాగునీటి విడుదల... ఎమ్మెల్యే గిత్త జయసూర్య





**జూపాడు బంగ్లా ఆగస్టు: 7 :(నంది పత్రిక)** మండల పరిధిలోని తాటిపాడు గ్రామ 1-11 ఎత్తిపోతల పథకం ద్వారా రెండు పంపుల ద్వారా 45 క్యూసెక్కులు, సాగునీరు, తాగునీటిని నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయ సూర్య మాట్లాడుతూ, రైతులకు సకాలంలో ప్రతి ఎకరాకు నీరు చేరేలా, ప్రతి గ్రామానికి తాగునీరు అందేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. రైతుల సంక్షేమం,వ్యవసాయాభివృద్ధే ప్రభుత్వ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, జూపాడుబంగ్లా మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, తర్తూరు దేవస్థాన కమిటీ చైర్మన్ మండడి నారాయణరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాదరెడ్డి, పిక్కిలి శ్రీనివాసులు, రవి కుమార్ యాదవ్, కట్ట పరమేశ్వర్ రెడ్డి,సుధాకర్ చౌదరి, నల్లబోతుల రాముడు, వేణుగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ రవికాంత్, జంగాల పెద్దన్న, మండడి దొరబాబు రెడ్డి, తర్తూరు రమణారెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, రైతులు మరియు గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వాల్మీకులకు ఎస్టీ హోదా కల్పించాలి.

### ఆగస్టు 14న ‘చలో ప్యాపిలి.

**రుద్రవరం ప్రతినిధి ఆగస్టు 07 (నంది పత్రిక):** వాల్మీకులకు ఎస్టీ హోదా సాధనే లక్ష్యంగా ఎంవీఆర్పీఎస్ ఆధ్వర్యంలో ఆగస్టు 14వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్యాపిలి జాతీయ రహదారిపై నిర్వహించే ‘చలో ప్యాపిలి‘ (ఎస్టీ స్టేటస్ సాధన నిరసన) కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని స్థానిక వాల్మీకి సంఘంనాయకులు కోరారు. మండల కేంద్రం రుద్రవరంలోశుక్రవారం వారు మాట్లాడుతూ179 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు ముగింపు పలికి, దశాబ్దాలుగా వాల్మీకులకు జరుగుతున్న చారిత్రక అన్యాయాన్ని సరిదిద్దాలని డిమాండ్ చేస్తూ ఈ ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. విద్యా, ఉద్యోగాల్లో సమాన అవకాశాలు కల్పించి రాజ్యాంగపరమైన హక్కులను పక్కాగా అమలు చేయాలని కోరుతూ, వాల్మీకుల భవిష్యత్తు మరియు స్వాభిమానం కోసం చేస్తున్న ఈ పోరాటంలో రుద్రవరం పరిసర ప్రాంతాల వాల్మీకి సోదరీసోదరులంతా ఏకమై పెద్ద ఎత్తున ప్యాపిలికి కదలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోయ సుబ్బయ్య, బాలు, నెంబర్ వన్ హుస్సేన్, బాల రంగయ్య, బోయ రమేష్, మధు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## డిఎస్సి వైఫల్యాలకు బాధ్యత వహిస్తూ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి.

### మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి



**సిరివెళ్ల ఆగస్టు 7 నంది పత్రిక** డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియలో పెద్ద ఎత్తున అవకతవకలు అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ శుక్రవారం నాడు వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో సిరివెళ్ల మండలకేంద్రం లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద రెండవ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టిన డీఎస్సీ అభ్యర్థులు, వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం నాయకులు, యువజన విభాగం నాయకులు వైఎస్ఆర్సీపీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంగులబిజేంద్రారెడ్డి సంఘీభావం తెలిపి అనంతరం నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ఇస్తామని హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను పూర్తిగా మరిచిపోయారు. ఉద్యోగాలు రాక, నిరుద్యోగ భృతి అందక లక్షలాది మంది యువత తీవ్ర నిరాశలో ఉన్నారు. డీఎస్సీలో జరిగిన అవకతవకలపై వెంటనే విచారణ చేయాలని గంగుల ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి సిరివెళ్ల ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు సలాం మెరువ చిన్న నరసింహారెడ్డి, కూలూరు నరసింహారెడ్డి వైకాపా సీనియర్ నాయకులు గంగుల అభిమానులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవం



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 7:** ఆరోగ్య శ్రీ పథకం రూపకర్త పథకం అమలు కోసం పోరాడిన పద్మశ్రీ మందకృష్ణ పోరాటాన్నిస్మరించుకుంటూ ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం బండి ఆత్మకూరులో ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవాన్ని నిర్వహించారు. పేదలకు ఉచిత వైద్యం అందించే ఆరోగ్య శ్రీ పథకం ఏర్పాటు వెనుక ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ 2004వ సంవత్సరంలో నిర్వహించిన చారిత్రక పోరాటాలను గుర్తు చేశారు. ప్రతి ఏటా ఆగస్టు 7న ఆరోగ్య శ్రీ సాధన దినోత్సవం అని పేర్కొన్నారు. గుండె జబ్బులతో బాధపడుతున్న పేద చిన్నారుల ప్రాణాలను కాపాడాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించిన పోరాటాల ఫలితంగా కారణంగా ఆంధ్రప్రదేశ్లో పేదవాడికి కార్పొరేట్ పథకం రూపొందించుకుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి సంబరం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి పూల వెంకట సుబ్బన్న ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి పాలుట్ల సురేష్ ఉపాధ్యక్షుడు నాగన్న ఉపాధ్యక్షుడు నాగన్న,దశరధుడు, పడవ రామదాసు, పుల్లయ్య,జాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎంఏ మహిళా వైద్యుల ఆధ్వర్యంలో ఘనంగా ముగిసిన తల్లిపాల వారోత్సవాలు

**నంద్యాల ఐఎంఏ మహిళ వైద్యులు, నంద్యాల గైనకాలజీ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో**

**శుక్రవారం ఒకే రోజు ఐదు అర్బన్ హెల్త్ సెంటర్లలో అవగాహన కార్యక్రమాలు**

**మహిళా వైద్యులు 5 బృందాలుగా పాల్గొని నిర్వహించారు**

**200 మంది చంటి పిల్లల తల్లులకు, గర్భిణీ స్త్రీలకు పండ్లు ,బ్రెడ్లు పంపిణీ.**





**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 7 ( నంది పత్రిక )** తల్లిపాల వారోత్సవాల ముగింపు రోజైన శుక్రవారం నంద్యాల ఐ ఎం ఏ మహిళా వైద్యుల విభాగం, నంద్యాల గైనకాలజీ వైద్యుల సంఘం సంయుక్త నిర్వహణలో పట్టణంలోని ఐదు అర్బన్ హెల్త్ సెంటర్లలో, ఐదు మహిళా వైద్యుల బృందాలుగా పాల్గొని చంటి పిల్లల తల్లులకు, గర్భిణీ స్త్రీలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, ఐదు సెంటర్లలో కలిపి 200 మంది పైగా చంటి పిల్లల తల్లులకు, గర్భిణీ స్త్రీలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. హరిజనవాడ అర్బన్ హెల్త్ సెంటర్లో నంద్యాల ఐఎంఏ మహిళా వైద్యుల విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, నంద్యాల గైనకాలజీ వైద్యుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నాగమణి డాక్టర్ వసుధారాణి, ఐఎంఏ మహిళా వైద్య విభాగం కార్యదర్శి డాక్టర్ సునీత, నంద్యాల మెడికల్ స్పెషాలిటీ అకాడమీ కార్యదర్శి డాక్టర్ లలిత, అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గగన్, జగజ్జనని అర్బన్ హెల్త్ సెంటర్లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దినేష్ రెడ్డి,డాక్టర్ నర్మదా, డాక్టర్ ధనలక్ష్మి, శ్రీనివాస్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీరజ,డాక్టర్ అరుణకుమారి డాక్టర్ నాగరేఖ, ఎమ్మెస్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కావ్య, డాక్టర్ కల్పన, డాక్టర్ సరిత, ఎన్జీవోస్ కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్ లో మెడికల్ ఆఫీసర్ యమునా వాణి ,డాక్టర్ లక్ష్మీ సౌజన్య, వివిధ కేంద్రాలలో డాక్టర్ తనూజ, డాక్టర్ అనూష, డాక్టర్ రజని, డాక్టర్ శిల్పా, డాక్టర్ శశి కిరణ్, డాక్టర్ రాధిక, డాక్టర్ శివ జ్యోతి పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యతపై వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.



# బేస్‌బాల్ కు సాప్ గుర్తింపు సంతోషదాయకం







**మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు క్రీడా సంఘాల కృతజ్ఞతలు**

**ప్రభుత్వ ఉద్యోగాల్లో 3% స్పోర్ట్స్ కోటా అమలుపై హర్షం**

**విద్యా ప్రవేశాల్లోనూ బేస్‌బాల్‌కు కోటా కల్పించాలని మంత్రి ఫరూక్ కి వినతిపత్రం సమర్పణ**

**అంతర్జాతీయ పతక విజేతలు కడిమి హర్షిత, పల్లికొండ హేమలతలకు మంత్రి ఫరూక్ ఘన సన్మానం**

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 07 ( నంది పత్రిక )** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఇటీవల బేస్‌బాల్ క్రీడకు అధికారిక గుర్తింపు ఇవ్వడంపై రాష్ట్ర బేస్‌బాల్ అసోసియేషన్ మరియు వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనారిటీ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను మర్యాదపూర్వకంగా కలసి, రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ సాప్ గుర్తింపు వల్ల ప్రభుత్వ ఉద్యోగాల్లో బేస్‌బాల్ క్రీడాకారులకు 3% స్పోర్ట్స్ కోటా అమలు కానుందని, ఇది రాష్ట్రంలోని వేలాది మంది యువతీయువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యోగ అవకాశాలతో పాటు విద్యా ప్రవేశాల్లోనూ బేస్‌బాల్ క్రీడాకారులకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతూ మంత్రి ఫరూక్ కు ప్రతినిధులు ఒక వినతిపత్రాన్ని అందజేశారు. పాలిటెక్నిక్, ఐఐటి , డిఐఈటి, బీఈడీ , ఈఏపీ సెట్, నీట్ వంటి కీలక కోర్సుల అడ్మిషన్లలో బేస్‌బాల్ కు స్పోర్ట్స్ కోటా వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాన్ని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , సాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు, విద్యా మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, దృష్టికి తీసుకెళ్లి, తగిన సిఫార్సులు చేయాలని మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారిని కోరారు. విద్య, ఉపాధి రెండు రంగాల్లోనూ ప్రోత్సాహం లభిస్తే రాష్ట్రంలో బేస్‌బాల్ క్రీడ మరింత ప్రాచుర్యం పొందుతుందని పేర్కొన్నారు.

**అంతర్జాతీయ క్రీడాకారులకు సన్మానం** చైనాలో జరిగిన ఆసియా కప్, బ్యాంకాక్‌లో జరిగిన ఆసియా కప్ క్వాలిఫయర్స్‌లో భారత మహిళా జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించి సిల్వర్ మెడల్ సాధించిన నెల్లూరు జిల్లాకు చెందిన అంతర్జాతీయ క్రీడాకారులు కడిమి హర్షిత , పల్లికొండ హేమలత లను మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రత్యేకంగా అభినందించి, శాలువాతో సన్మానించారు. వీరు సాధించిన విజయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎంతో గర్వకారణమని మంత్రి ఫరూక్ కొనియాడారు.

ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, రాష్ట్ర బేస్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున రెడ్డి, నంద్యాల జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు నిమ్మకాయల సుధాకర్, నంద్యాల జిల్లా ఎస్.జి.ఎఫ్ కార్యదర్శి బి. విశ్వనాథ్, నంద్యాల జిల్లా ఎస్ఏ పిఈ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దండే నాగరాజు, నంద్యాల జిల్లా బేస్‌బాల్ ప్రధాన కార్యదర్శి సీవీ సుబ్బయ్య, కర్నూలు జిల్లా అధ్యక్షులు రమణయ్య మరియు అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగాశ్రీ పొన్నమండ లక్ష్మణ స్వామి వర్మ 157వ జయంతి వేడుకలు

### జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ



**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు 7 నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని వశిష్ఠ సమావేశ మందిరంలో శ్రీ పొన్నమండ లక్ష్మణ స్వామి వర్మ 157వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఆర్ కల్పశ్రీ తోపాటు డిఆర్ ఒ పి. ప్రభాకర్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఎ. వి. సూరిబాబు, డ్వామా పిడి డా. కె సి హెచ్ అప్పారావు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి ఎన్. అరుణ కుమారి, వై. దోసిరెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించ్చారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సమాజానికి ఆయన చేసిన సేవలను, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అందించిన కృషిని కొనియాడారు.సామాజిక సమానత్వం, సమాజ శ్రేయస్సు, వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం శ్రీ పొన్నమండ లక్ష్మణ స్వామి వర్మ చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ ఒ పి. ప్రభాకర్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఎ. వి. సూరిబాబు, డ్వామా పిడి డా. కె సి హెచ్ అప్పారావు, వై. దోసిరెడ్డి, జిల్లా ఎస్.టి వెల్ఫేర్ అధికారి పుష్పలత, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీలో వర్ష బీభత్సం.. స్తంభించిన జనజీవనం

దేశ రాజధాని ఢిల్లీతో పాటు దాని పరిసర ప్రాంతాలను (ఎన్‌సీఆర్) శుక్రవారం కుండపోత వర్షం ముంచెత్తింది. ఈ భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రధాన రహదారులపై ట్రాఫిక్ భారీగా స్తంభించడంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. దక్షిణ ఢిల్లీలోని మెహ్రౌలీ-బదర్‌పూర్ రోడ్డులో పరిస్థితి పూర్తి జలమయంగా మారింది. ఇక్కడి ఎయిర్ ఫోర్స్ స్టేషన్ సమీపంలో సుమారు నాలుగు అడుగుల మేర నీరు నిలిచిపోవడంతో వాహనాలు నీటిలో చిక్కుకుపోయి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ఓఖ్లా మోర్, ఖాన్‌పూర్, సంగమ్ విహార్ వంటి ప్రాంతాలు కూడా నీట మునిగాయి. నీటిలో చిక్కుకున్న వాహనాలను బయటకు తీసేందుకు ఎయిర్ ఫోర్స్ ట్రక్కులు సహాయక చర్యలు చేపట్టాయి. ఐటీఓ, పటేల్ రోడ్, రోహతక్ రోడ్, ఢిల్లీ-జైపూర్ హైవే వంటి మార్గాల్లో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.ఈ వర్షాల ధాటికి తొమ్మిది ఇళ్లు కూలిపోయాయని, 16 ప్రాంతాల్లో చెట్లు విరిగిపడ్డాయని ఢిల్లీ ఫైర్ సర్వీస్ విభాగం వెల్లడించింది. ఒక ఇంటిపై చెట్టు కూలడంతో లోపల చిక్కుకున్న ముగ్గురు మహిళలను అగ్నిమాపక సిబ్బంది రక్షించారు. శుక్రవారం ఉదయం నాటికి సఫ్దర్‌జంగ్‌లో 59.2 మి.మీ, లోధి రోడ్డులో 60.4 మి.మీ వర్షపాతం నమోదైంది. ఫరీదాబాద్‌లో రికార్డు స్థాయిలో 119.4 మి.మీ వర్షపాతం కురిసింది. ఎన్‌సీఆర్ పరిధిలోని నోయిడాలో నీటితో నిండిన అండర్‌పాస్‌లో ఒక అంబులెన్స్ అరగంటకు పైగా చిక్కుకుపోయింది. గురుగ్రామ్‌లోని సివిల్ హాస్పిటల్ బేస్‌మెంట్‌లోకి వర్షపు నీరు చేరడంతో వైద్య సేవలను తాత్కాలికంగా నిలిపివేశారు.

## కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఆర్ కల్పశ్రీ



**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు 7 నంది పత్రిక**జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న వివిధ ప్రభుత్వం కార్యాలయాలను శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఆర్ కల్పశ్రీ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ప్రతి కార్యాలయంలోనూ సిబ్బంది విధులు నిర్వహణ మరియు వారు ప్రజలకు అందిస్తున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు కావలసిన పనులపై ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చినప్పుడు వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సత్వర సేవలు అందించాలని అన్నారు. ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది ప్రజల పట్ల. బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అలాగే కార్యాలయాలు పరిశుభ్రత రికార్డుల నిర్వహణ కార్యాలయాల ఆవరణలో వాతావరణం పరిశుభ్రంగా ఉండాలన్నారు. ప్రతి ఉద్యోగి తమ విధులను సమర్థవంతంగా సమయాపాలన పాటిస్తూ నిర్వహించాలన్నారు. ప్రజలకు వేగవంతంగా సేవలందించాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ సందర్భంలో ఆమె వెంట జిల్లా పి జి ఆర్ ఎస్ ప్రత్యేక అధికారి వై దోసిరెడ్డి తదితరులు ఉన్నారు.



## రజనీకాంత్ అర్ధాంగి కొత్త ఉద్యమం.. 'మక్కల్ మేడై' వెబ్‌సైట్ ప్రారంభం

ప్రముఖ సినీ నిర్మాత, విద్యావేత్త, సూపర్ స్టార్ రజినీకాంత్ సతీమణి లతా రజినీకాంత్ శుక్రవారం ఒక కొత్త సామాజిక ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. 'భారత్ సేవ', శ్రీ దయా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'మక్కల్ మేడై' పేరుతో రూపొందించిన వెబ్‌సైట్‌ను ఆమె అధికారికంగా ప్రారంభించారు. భారతదేశ ఘనమైన గతాన్ని, సంస్కృతిని పరిరక్షించడమే లక్ష్యంగా ఈ పౌర భాగస్వామ్య ఉద్యమాన్ని ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా లతా రజినీకాంత్ మాట్లాడుతూ, "ఏళ్ల తరబడి సామాజిక రంగంలో అనేక అంశాలపై పనిచేసిన అనుభవంతో, ఇప్పుడు 'భారత్ సేవ మక్కల్ మేడై' వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్నాం. మా లోగో, బ్యానర్లు, సభ్యత్వ కార్డులను కూడా ఆవిష్కరించడం సంతోషంగా ఉంది" అని అన్నారు. ఇది ప్రజల ఉద్యమమని, దేశ సంక్షేమం కోసం ప్రజలందరూ 'భారత్ సేవ'లో చేరాలని ఆమె విజ్ఞప్తి చేశారు. "ప్రజలందరూ తమ ఆలోచనలను, చేతలను ఏకం చేసి దేశభక్తిని పెంపొందించాలి. మన దేశ చరిత్రను, దాని కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల ఆశయాలను నిలబెట్టాలి" అని ఆమె పిలుపునిచ్చారు. ఈ వెబ్‌సైట్ ప్రధాన ఉద్దేశం దేశ ప్రజల ఆలోచనలను, సంస్కృతిని పరిరక్షించడం, దేశ ఉమ్మడి ప్రయోజనాల కోసం అందరినీ ఒకేతాటిపైకి తీసుకురావడమని లతా రజినీకాంత్ వివరించారు. "భారత్ సేవ అనేది ఒక జాతీయ ఉద్యమం. ఇందులో భాగంగా తమిళనాడులో 'మక్కల్ మేడై' నమూనాను అమలు చేస్తున్నాం. ప్రతి జిల్లా, గ్రామంలో సభలు ఏర్పాటు చేసి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు గ్రామాల్లోని చివరి పౌరుడికి కూడా చేరేలా చూస్తాం" అని ఆమె స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యమ ప్రభావంపై మాట్లాడుతూ.. రైతులు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, వ్యాపారుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. అంతేకాకుండా, భారతదేశ ప్రాచీన చరిత్ర, సంస్కృతి, వారసత్వం గురించి యువత తప్పనిసరిగా తెలుసుకోవాలని ఆమె సూచించారు.

# ఘనంగా 12వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు





## రాబోయే తరాలకు చేనేత కళను అందించాలి చేనేత వస్త్రాలకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలి జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ

**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు 7 నంది పత్రిక** చేనేత ఉత్పత్తులను వినియోగించడం ద్వారా నేత కార్మికుల కుటుంబాలకు ఉపాధి భద్రత కల్పించడంతో పాటు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్కే.ఆర్.కల్పశ్రీ అన్నారు. 12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణలో ఉన్న పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ చేనేత రంగాన్ని మరింత అభివృద్ధి చేసి, రాబోయే తరాలకు చేనేత కళను అందించేందుకు యువత చేనేత వస్త్రాల తయారీలో శిక్షణ పొందాలని అన్నారు. చేనేత కార్మికుల నైపుణ్యాన్ని ప్రోత్సహిస్తూ, సాంప్రదాయ చేనేత కళను పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. యువత చేనేత వస్త్రాల తయారీ ప్రక్రియను నేర్చుకోవడం ద్వారా ఈ కళ తరతరాలకు కొనసాగుతుందని తెలిపారు. చేనేత కార్మికులు తయారు చేసే వస్త్రాలకు విస్తృత మార్కెట్ కల్పించేందుకు ప్రత్యేక మార్కెటింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆధునిక మార్కెటింగ్ విధానాలు, ఆన్లైన్ విక్రయాలు, ప్రదర్శనలు, చేనేత మేళాలు తదితర మార్గాల ద్వారా చేనేత ఉత్పత్తులకు మరింత ప్రాచుర్యం కలిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. చేనేత రంగం అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, శిక్షణ, మార్కెటింగ్ సదుపాయాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చేనేత కళాకారుల సంక్షేమం, వారి ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్, యువతకు శిక్షణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి చేనేత రంగాన్ని మరింత బలోపేతానికి కృషి చేస్తుందన్నారు. భారతదేశానికి చేనేత రంగం ఒక గొప్ప సాంస్కృతిక వారసత్వమని పేర్కొన్నారు. శతాబ్దాలుగా కొనసాగుతున్న చేనేత కళను కాపాడుకోవడం, అభివృద్ధి చేయడం మనందరి బాధ్యత అని అన్నారు. నేత కార్మికులు తమ నైపుణ్యం, కృషి, అంకితభావంతో నాణ్యమైన వస్త్రాలను తయారు చేస్తూ దేశ ఆర్థిక వ్యవస్థకు విశేషంగా తోడ్పడుతున్నారని అన్నారు. చేనేత ఉత్పత్తులను వినియోగించడం ద్వారా నేత కార్మికుల కుటుంబాలకు ఉపాధి భద్రత కల్పించడంతో పాటు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడుతుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, సాధారణ ప్రజలు వారానికి కనీసం ఒకరోజైనా చేనేత వస్త్రాలను ధరించే అలవాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్థానికంగా తయారయ్యే చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా స్వదేశీ పరిశ్రమలు మరింత అభివృద్ధి చెందుతాయని అన్నారు. చేనేత రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, నేత కార్మికుల జీవనోపాధి మెరుగుపడేలా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నదని అన్నారు. నేతన్నలకు అవసరమైన నూలు కొనుగోలు, మగ్గాల మార్పిడి, మగ్గాల మరమ్మత్తులు, రంగులు కొనుగోలుకు ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తూ "నేతన్నల సేవలో" పథకాన్ని అమలు చేస్తున్నదని అన్నారు. అర్హత కలిగిన ప్రతి చేనేత కుటుంబానికి సంవత్సరానికి 25,000 /- లు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. యువత కూడా చేనేత ఉత్పత్తుల వినియోగంపై ఆసక్తి పెంపొందించుకోవాలని, సంప్రదాయ చేనేతకు ఆధునిక మార్కెటింగ్ అవకాశాలను కల్పించేందుకు అందరూ కృషి చేయాలని తెలిపారు. జిల్లా చేనేత, జౌళి శాఖాధికారి ఎ. అప్పారావు మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. చేనేత రంగాన్ని పరిరక్షించడం, నేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. 82 చేనేత స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకు లింకేజీ జీవనోపాధి రుణాలు కింద మంజూరు చేసిన ఒక కోటి 30 లక్షల రూపాయల మెగా చెక్కును జిల్లా జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. చేనేత వస్త్రాల తయారీ చేస్తున్న రాయకుదురు గ్రామానికి చెందిన ఏ నాగేశ్వరరావు, దగ్గులూరు గ్రామానికి చెందిన వి కోటయ్య, చింతపర్రు గ్రామానికి చెందిన మేక పూర్ణారావు నేత కార్మికులను దుశ్యాలువ, మెమొంటో, 1000/- రూపాయల పారితోషకం తో సత్కరించారు. తోలుత జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేత కార్మికుల అభివృద్ధి, సంక్షేమానికి మద్దతుగా వివిధ శాఖల జిల్లా అధికారులు చేనేత వస్త్రాల స్లోగన్ ప్లే కార్ట్ లతో జిల్లా కలెక్టరేట్ ఆవరణలోకి ర్యాలీగా విచ్చేశారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన చేనేత ఉత్పత్తుల ప్రదర్శనను జిల్లా జాయింట్ కలెక్టర్ సందర్శించి, వివిధ రకాల చేనేత వస్త్రాలను పరిశీలించారు. నేత కార్మికులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత, జౌళి శాఖాధికారి ఎ. అప్పారావు, డి ఆర్ ఒ పి. ప్రభాకర్, జిల్లా కలెక్టరేట్ ఏవో ఎన్. వెంకటేశ్వర్లు, డ్వామా పిడి డాక్టర్ కే సిహెచ్ అప్పారావు, డిఆర్డిఏ పిడి వేణుగోపాల్, వ్యవసాయ శాఖ జెడి జెడ్ వెంకటేశ్వర్లు, వై దోసిరెడ్డి, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, చేనేత సహకార సంఘాల ప్రతినిధులు,దగ్గులూరు, చింతపర్రు, రాయకుదురు, నరసాపురం, వడలి, చిన్నమిరం, వేంపాడు గ్రామానికి చెందిన నేత కార్మికులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన అధికార్లు సమన్వయంతో పనిచేసి విజయవంతం చెయ్యాలి.

**ఎక్కడ ఏఒక్క చిన్న పొరపాటుకు తావులేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తిచెయ్యాలి.**

**గత అనుభవాలను బేరీజు వేసుకుని పనులు వేగవంతం చెయ్యాలి.**

**అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...**

**జిల్లా కలెక్టరుతో పాటు ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్, జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ, ముఖ్యమంత్రి భద్రతా అధికారులు పాల్గొన్నారు.**





**ఏలూరు బ్యూరో చీఫ్, ఆగస్టు 7 నంది పత్రిక:** రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచెయ్యాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం కలిదిండి గ్రామంలో శుక్రవారం ఈ నెల 10వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ముందస్తు ఏర్పాట్లను ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండు హెలిప్యాడ్ కొరకు, అగ్రికల్చర్ మార్కెటు కమిటీ కార్యాలయం ప్రక్కన ఖాళీస్థలంలో ప్రజావేదిక, అగ్రికల్చర్ మార్కెటు కమిటీ కార్యాలయం క్యాడరు మీటింగు, తహశీల్దారు కార్యాలయం, తదితర ప్రాంతాలను జిల్లా కలెక్టరు పరిశీలించారు. తనంతరం యంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లుపై అధికారులతో సమీక్షా సమావేశాన్ని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు ముఖ్యమంత్రి భద్రతా అధికారులు, జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 10వ తేదీ కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా రాజముద్రతో రూపొంచిన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి రాక సందర్భంగా, శాఖలు వారీగా కేటాయించిన పనులు వేగవంతం చెయ్యాలని ఆదేశించారు. ఎక్కడ ఏ ఒక్కచిన్నపొరపాటుకు తావులేకుండా పగడ్బందీగా ఏర్పాట్లు పూర్తిచెయ్యాలని అన్నారు. గత అనుభవాలను బేరీజు వేసుకుని ఏర్పాట్లును పూర్తి చేస్తూ, సాయంత్రానికి పూర్తిస్థాయిలో ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని అన్నారు. పర్యటన అత్యంత పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తిచేసి, పర్యటన పూర్తయ్యేవరకు అధికారులకు కేటాయించిన విధులు అప్రమత్తంగా నిర్వహించాలని ఆదేశించారు. హెలిప్యాడ్, ప్రజావేదిక, క్యాడరు సమావేశం, పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీపై ప్రత్యేక దృష్టిసారించాలని అన్నారు. బాగా మాట్లాడే రైతులను ఎంపిక చేసి, వారికి కూడా ఐడిపాసులు జారీ చెయ్యాలని ఆదేశించారు. వివిధ శాఖలు అధికారులు తమకు కేటాయించిన పనులు పూర్తిచేసి, ఫిట్ నెస్ సర్టిఫికెటు ఇవ్వాలని అన్నారు. ఎక్కడ ఎటువంటి లోటు లేకుండా చల్లటి రక్షిత మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు, అందరికి అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. అన్ని మందులతో వైద్యులు, సిబ్బందితో వైద్యశిబిరాలు ఏర్పాటుచెయ్యాలని సూచించారు. వ్యవసాయ అనుబంధ శాఖలు ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చెయ్యాలని అన్నారు.ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కలిదిండి మండలం పర్యటన విజయవంతం చెయ్యుటకు జిల్లా యంత్రాంగానికి మా తరపున సహకారం అందిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన విజయవంతం చెయ్యుటకు నియోజకవర్గం ప్రజలు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రజాదర్బార్లో 22ఏ నిషేధిత జాబితా నుంచి విముక్తి కలిగించిన భూములకు, రాజముద్రతో కూడిన కొత్తపట్టాదారు పాసుపుస్తకాలు రైతులకు పంపిణీ చేస్తారన్నారు. రైతులతో ముఖ్యమంత్రి మమేకం అవుతారని, రైతులు ఎదురు చూస్తున్నారని తెలిపారు. పర్యటనలో ఏ విధమైన అవాంతరాలు, సమస్యలు రాకుండా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లును పూర్తిచేస్తున్నామని అన్నారు. కైకలూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చెయ్యుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామన్నారు. హెలిప్యాడ్, ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించే ప్రదేశాలను, కాన్వాయ్ మార్గాలను క్షుణ్ణంగా తనిఖీ చేసామని అన్నారు. పర్యటనలో ఏటువంటి అంతరాయం లేకుండా సాఫీగా సాగేందుకు భద్రతా ప్రణాళికలు పటిష్టంగా అమలుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రోడ్డుకు ఇరువైపులా బాంబు డిస్పోజల్ టీమ్, డాగ్ స్క్వాడ్, స్పెషల్ పార్టీ పోలీసులతో మొత్తం జల్లెడ పడుతున్నామని అన్నారు. బ్యారీకేడింగు, రోప్ పార్టీ, పార్కింగు ప్లేసులు సిద్ధం చేశామని తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తయ్యేంత వరకు నిరంతరం గట్టినిఘా కొనసాగుతుందని తెలిపారు. విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరూ ఫోటోతో కూడిన పాసును ధరించాలని అన్నారు. అనధికార డ్రోన్లు తిరగకుండా గట్టినిఘా పెట్టామని, సీసీ కెమెరాలు పర్యవేక్షణతో పోలీసులు కంట్రోలు రూమ్ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి యం.శ్రీదేవి, సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, జెడ్పీ సిఈవో పి.జగదాంబ, విజిలెన్సు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఎల్.దేవకీదేవి, ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, జిల్లా, డివిజన్, మండల వివిధ శాఖలు అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# రెండేళ్ల కూటమి పాలనలో పల్లెల్లో అభివృద్ధి వేగవంతం...





## అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో ప్రజలకు అందుతుంది.. కలవచర్ల లో జరిగిన రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి,సంక్షేమం కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...

**కొత్తపేట బ్యూరో చీఫ్ ఆగస్టు 7 నంది పత్రిక** కూటమి రెండేళ్ల పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి వేగవంతం అయిందని, గ్రామాల్లో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. శుక్రవారం కలవచర్లలో రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి,సంక్షేమం కార్యక్రమంలో పాల్గొన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.15 లక్షలతో నిర్మించిన సిమెంటు రహదారులను ముందుగా ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం బీసీ కమ్యూనిటీ హాల్ ని పరిశీలించి, రూ.5 లక్షల మండల నిధులతో అసంపూర్తిగా మిగిలిన పనులను పూర్తి చేయడం ద్వారా అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకొని కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్ల క్రితం ప్రజలు తమపై నమ్మకం పెట్టుకుని ఇచ్చిన భారీ విజయాన్ని బాధ్యతగా తీసుకొని పాలన సాగిస్తున్నామన్నారు. రాష్ట్రంలో రాజధాని నిర్మాణం, పోలవరం నిర్మాణం మొదలైన అభివృద్ధి పనులు చేస్తూనే సంక్షేమ పథకాలను సైతం అమలు చేస్తున్నామన్నారు. పెంచిన పింఛన్లు, తల్లికి వందనం, స్త్రీశక్తి, దీపం 2.0, అన్నదాత సుఖీభవ తదితర పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులనూ ప్రజలకు వివరించారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను సైతం తెలియజేశారు. రూ.36 లక్షలతో చేపట్టిన హెల్త్ క్లినిక్ నిర్మాణం త్వరలో పూర్తవుతుందన్నారు.

గత ప్రభుత్వ హయాంలో రోడ్లు గుంతల మయంగా ఉండేవని, జగన్మోహన్ రెడ్డి హయాంలో ఎన్ని సార్లు ప్రభుత్వానికి రోడ్లపై గుంతల గురించి వివరించినా, నిరసనలు తెలిపినా, పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కూటమి అధికారంలోకి రాగానే రహదారులన్నింటినీ అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి అందరూ కృషి చేయాలన్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఆలోచన ఒక్కటేనని అది అభివృద్ధి అని తెలియజేశారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళు తుందన్నారు. వైసీపీ పాలనలో గ్రామాల్లో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదని గుర్తు చేశారు.





# జనతా వారధిలో ప్రజలతో ముఖాముఖి... సమస్యల పరిష్కారానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ

**అనంతపురం( ధర్మవరం) బ్యూరో చీఫ్, ఆగస్టు 7 నంది పత్రిక:** ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన జనతా వారధి కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ పాల్గొని నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, మండలాలు, పట్టణ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వయంగా స్వీకరించి వారి సమస్యలను ఓర్పుగా విన్నారు. ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువ కావాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న జనతా వారధి కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. తమ సమస్యలను నేరుగా మంత్రికి వివరించే అవకాశం లభించడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించిన మంత్రి సత్యకుమార్ యాదవ్, సమస్యల స్వరూపాన్ని తెలుసుకొని సంబంధిత శాఖల అధికారులతో వెంటనే సమన్వయం చేసి పరిష్కార దిశగా చర్యలు ప్రారంభించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా భూ సంబంధిత అంశాలు, రెవెన్యూ సమస్యలు, తాగునీటి సౌకర్యం, రహదారుల అభివృద్ధి, విద్యుత్ సమస్యలు, పింఛన్లు, రేషన్ కార్డులు, ఆరోగ్య సేవలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలకు సంబంధించిన వినతులు పెద్ద సంఖ్యలో అందాయి. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా సమస్యలను నేరుగా స్వీకరించి, వాటి పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టేలా అధికారులను మంత్రి ఆదేశించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... ప్రజల సమస్యలను వినడం మాత్రమే కాదు... వాటికి శాశ్వత పరిష్కారం చూపించడమే ప్రజాప్రతినిధిగా నా బాధ్యత. ప్రతి అర్జీని బాధ్యతగా తీసుకొని, ప్రతి సమస్యకు పరిష్కారం చూపే వరకు నిరంతరం పర్యవేక్షిస్తాం. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా పారదర్శకంగా, జవాబుదారీతనంతో పనిచేయడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు కూడా సమానంగా ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి తెలిపారు. ధర్మవరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపేందుకు ప్రజల సహకారంతో మరింత కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, వివిధ గ్రామాలు మరియు వార్డుల నుంచి వచ్చిన అర్జీదారులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com